www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 309 ఆదివారం, జూలై 20, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## హైకోర్టు సిజెగా జస్టిస్ అపరేశ్ కుమార్ ప్రమాణం

**రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ - సిఎం రేవంత్ హాజరు**



హైదరాబాద్,జూలై 19 : తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ మిగతా2లో...



## కులగణనతో బిసిల అభ్యున్నతి..

# సామాజిక న్యాయం

**- తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా సిఎం అభివర్ణన**

**- ప్రభుత్వానికి నివేదిక అందచేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి**

హైదరాబాద్,జూలై 19 : రాష్ట్రం లో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగపడుతుంద న్నారు. కులగణనపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వం లోని నిపుణుల కమిటీ- ఎంసీహెచ్ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కులాల వారీగా వెనుకబాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ-.. కొత్త పాలసీలతో పాటు- ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందుపర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది. మిగతాది 2లో...

## నగరంలోని కాలుష్యకారక పరిశ్రమల తరలింపు

**ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే**

**ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి**



2లో

## జూబ్లీహిల్స్ గెలుపు మాదే: పిసిసి చీఫ్



2లో

## 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

**750 కోట్లతో రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్**

**శరవేగంగా సాగుతున్న కోచ్ ఫ్యాక్టరీ పనులు**

**వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారీ**

**పనులను పరిశీలించిన అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి**





హనుమకొండ, జూలై 19 : ఖాజీపేట రైల్వే మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. దేశంలోనే ఇది.. పెద్ద రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ అని.. వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారవుతాయని మంత్రి వెల్లడించారు. 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని.. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయని కేంద్రమంత్రి చెప్పారు. త్వరలోనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని రైల్వే మంత్రి చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు పురోగమిస్తున్నాయని మంత్రి వెల్లడించారు.

మిగతా2లో...



## ఫోన్ ట్యాపింగ్ కేసు

**- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు**

హైదరాబాద్,జూలై 19 : ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో విచారణలో భాగంగా మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ మిగతా2లో...

## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

**హైదరాబాద్ వాసులకు మంత్రి పొన్నం సూచన**



2లో

# హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా ...

**బిఆర్ఎస్ నుంచి రావడానికి అనేక కారణాలు**

**పదవుల కోసం ఏనాడూ పార్టీ మారలేదు**

**అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అనేకులు కుట్ర**

**కొందరు కడుపులో కత్తులు పెట్టుకుని మాట్లాడుతారు**


**ఇక నుంచి స్ట్రైట్ ఫైట్..నో స్ట్రీట్ ఫైట్**

**హుజూరాబాద్ కార్యకర్తలతో ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు**



హైదరాబాద్,జూలై 19 : హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా అని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు చేశామన్నారు. కొందరు సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో హుజూరాబాద్ భాజపా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌కు నా నిర్ణయాలు మొహమాటం లేకుండా చెప్పాను. గతంలో హుజూరాబాద్ ఉపఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవం గెలిచింది. నేను అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. గతంలో హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో నా ఓటమికి చాలా మంది కుట్రలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని గ్రామాలు లేవు. నేను పోరాటాలు చేస్తే కరీంనగర్ ప్రజలు అండగా ఉండేవారు. హుజూరాబాద్ గడ్డలో ప్రతి గ్రామంలోని వార్డు సభ్యుడిని గెలిపిస్తామని ఈటల తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటానని, వారిని కడుపులో పెట్టుకుని కాపాడు కుంటానని అన్నారు. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. హుజూరాబాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామీర్‌పేట్‌లోని ఈటెల రాజేందర్ ఇంటికి శనివారం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. వారిని ఉద్దేశించి రాజేందర్ మాట్లాడారు. హుజూరాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని మిగతా2లో...

## ఏపీ మద్యం స్కామ్.. వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్..!



2లో



## జూరాల ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద.. 23 గేట్లు ఎత్తివేత

మహబూబ్‌నగర్,జూలై 19 : జూరాల ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో అధికారులు ప్రాజెక్టు 23 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జూరాలకు 1.15 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, 1.22 లక్షల క్యూసెక్కుల వరద దిగువకు వెళ్తున్నది. ఇందులో స్పిల్‌వే ద్వారా మిగతా2లో...

ఆదివారం, జూలై 20, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# కులగణనతో బిసిల అభ్యున్నతి..సామాజిక న్యాయం

(మొదటి పేజీ తరువాయి)

వెనుకబాటుతనంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలు, వాటికి కారణాలను కూడా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమైందని.. దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయ పడింది.రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ- ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించింది. ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు సమావేశమయ్యారు. సీఎంతో పాటు- డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సిఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాంఘీక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. శరత్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా తమ నివేదికను అందించారు. ఈ సర్వే సైంటిఫిక్ అని నిరూపిత మైందని, తెలంగాణ నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమని, దేశానికి రోల్ మోడల్ గా మారుతుందని నిపుణుల కమిటీ- అభిప్రాయపడింది. నిపుణుల కమిటీ- సమర్పించిన నివేదికలోని అంశాలను, సూచనలను కేబినెట్ లో చర్చించి ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటు-ంది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు- రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ను నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో రాష్ట్రంలో 96.9 శాతం కుటు-ంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ- చేయించింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటు-ంబాలు కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, జీహెచ్ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, వెబ్సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేయించింది. ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్య్ర నిపుణుల వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ- డేటాను సేకరించిన పద్దతి నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు- ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత మరియు వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగు పరిచేందుకు సహాయపడుతుందని సూచించింది.

# నగరంలోని కాలుష్యకారక పరిశ్రమల తరలింపు

- ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి




హైదరాబాద్,జూలై 19 :ఓఆర్ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే పక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో మంత్రులు, కమిటీ- సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధి విధానాలు, తరలింపు కేలండర్ ను రూపొందించాలని, తరలింపు పక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ- సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రాజీవ్ స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉన్న ఇల్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం పక్రియ పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సబ్ కమిటీ- సభ్యులు సూచించారు.సామాన్యులు, మధ్య తరగతి వర్గాలకు ఇల్లు అందుబాటులో ఉండేలా హౌసింగ్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నెల రోజుల వ్యవధిలో వివిధ శాఖల ఆదాయాల పెరుగుదలపై ఆయా శాఖలో ఉన్న అధికారులు సమావేశంలో నివేదిక సమర్పించారు. కమర్షియల్ టాక్స్ శాఖలో 1.8 శాతం, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో 3.6 శాతం, గనుల శాఖలో 7శాతం ఆదాయం పెరుగుదల ఉన్నట్టు- అధికారులు మంత్రులకు నివేదించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మెట్రోపాలిటన్ ఏరియా నగర అభివృద్ధి శాఖ సెక్రటరీ,ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, గనుల శాఖ కమిషనర్ శశాంక, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, టిజిటిడిసి మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, డిప్యూటీ- సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

(మొదటి పేజీ తరువాయి)

కాజీపేటలో 750 కోట్ల రూపాయలతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పనుల పరిశీలన నిమిత్తం శనివారం కేంద్రమంత్రులు యూనిట్‌ను సందర్శించారు. తెలంగాణలో ఇదో పెద్ద ప్రాజెక్టు అని చెప్పిన కేంద్రమంత్రి.. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ..కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని..పనులు వేగంగా సాగుతున్నాయని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. భవిష్యత్తులో కాజీపేట ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వరంగల్ ప్రజల కోరికను ప్రధాని నరేంద్ర మోడీ నెరవేర్చారని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాజీపేట రైల్వేకోచ్ పరిశ్రమ అనేది వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ అనేది 40 ఏళ్ల పోరాటమని, పివి నరసింహారావు కూడా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నించారని కిషన్ రెడ్డి అన్నారు. రైల్వే వ్యాగన్లు, కోచ్ లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను కాజీపేటకు ప్రధాని మంజూరు చేశారని, మోడీ ఏదైనా మాట ఇస్తే.. తప్పకుండా నెరవేరుస్తారని పేర్కొన్నారు.మోడీ గ్యారెంటీకి ప్రతిరూపమే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అని కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని స్వయంగా భూమిపూజ చేశారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీతో 3 వేల మందికి నేరుగా ఉపాధి కల్పిస్తామని, తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం అని తెలియజేశారు. వరంగల్ కు ఎయిర్ పోర్టు కూడా ఇప్పటికే రావాల్సి ఉందని, ఎయిర్ పోర్టుకు భూములివ్వాలని గతంలో మాజీ సిఎం కెసిఆర్ ను కోరామని చెప్పారు. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని, ఎంత త్వరగా భూములిస్తే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు పూర్తవుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాజీపేట మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తెలంగాణ ప్రజల చాలా ఏళ్ల కల అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

# హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా ...

(మొదటి పేజీ తరువాయి)

ఉద్ఘాటించారు. ఇక నుంచి అక్కడ స్ట్రేట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజురాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారని ఉద్ఘాటించారు. తాను అలాగే వారిని కాపాడుకుంటానని మాటిచ్చారు. దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారని ఎంపీ ఈటెల రాజేందర్ గుర్తుచేశారు. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని.. తనకు తెలియని వారు లేరని... బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు. మనమంతా దేశ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని విమర్శించారు. కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారుని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యా లయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుఫాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటదని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళ్లు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఈటెల స్పష్టం చేశారు.

# జూరాల ప్రాజెక్టుకు కొనసాగుతున్న

(మొదటి పేజీ తరువాయి)

89,976 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 28,749 క్యూసెక్కులు, నెట్టెంపాటు లిఫ్ట్‌కు 750 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్‌కు 1400 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ ఎత్తిపోతలకు 315 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు.ఇక జూరాల ప్రాజెక్టు మొత్తం నీటిమట్టం 318.51 మీటర్లు కాగా ప్రస్తుతం 317.420 మీటర్లు ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలకు గాను ఇప్పుడు 7.498 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

# కార్ల షోరూమ్‌లోకి వరద

/హైదరాబాద్,జూలై19:భారీ వర్షంతో రసూల్‌పురలోని పైగా కాలనీ విమాన నగర్‌లో వరద బీభత్సం సృష్టించింది. ఓ కార్ల షోరూమ్‌లోకి 4 అడుగుల మేర వరద చేరింది. దీంతో అందులో పనిచేస్తున్న సుమారు 30 మంది సిబ్బంది చిక్కుకున్నారు. తమను రక్షించాలని పోలీసు, డీఆర్ఎఫ్, హైడ్రా అధికారులకు షోరూమ్ సిబ్బంది సమాచారం ఇచ్చారు.

# హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేశ్ కుమార్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)



హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ- ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

## జూబ్లీహిల్స్ గెలుపు మాదే: పిసిసి చీఫ్



/హైదరాబాద్,జూలై 19 :జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థిని పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయిస్తుందని అన్నారు. ఎవరు పోటీలో ఉన్నా కాంగ్రెస్ విజయం లక్ష్యంగా కృషి చేస్తామని అన్నారు. బనకచర్ల విషయంలో హరీశ్‌రావు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షల మేరకే తెలంగాణలో పాలన జరుగుతోందని వివరించారు. నిత్యం విమర్శలే లక్ష్యంగా హరీష్ రావు ఎజెండాగా ఉందన్నారు. అంతకుముందు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మురళీగౌడ్, సంజయ్‌గౌడ్ పార్టీలో చేరారు. వారికి మహేశ్‌కుమార్ గౌడ్ కండువా కప్పి ఆహ్వానించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు అందించారు. నోటీసు అందుకున్న రెండు రోజుల్లో ఉదయం 11 నుండి సాయంత్రం 6 గంటల్లోపు వాగ్మూలం ఇచ్చేందుకు తమ కార్యాలయానికి రావాలని పేర్కొన్నారు. కాగా సిట్ నోటీసులపై ప్రవీణ్ కుమార్ స్పందించలేదు. వాగ్మూలం ఇచ్చేందుకు ఆయన నిరాకరించినట్లు- తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాల్సి వస్తుందనే నిరాకరిస్తున్నట్లు- సమాచారం. అయితే ఈనెల 14 న ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు ఇవ్వగా ఆయన ఇంకా స్పందించలేదు. గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో.. బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఫోన్ ను హ్యాక్ చేస్తుందని, ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడుతుందని కేంద్ర ఎన్నికల సంఘంతో డీజీపీకి ఆయన ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. వాటి ఆధారంగానే ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు ఇచ్చారు.

# భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి


- హైదరాబాద్ వాసులకు మంత్రి పొన్నం సూచన



సిద్దిపేట,జూలై19: హైదరా బాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుందని అన్నారు. హైదరాబాద్‌లో వర్షాలపై స్వయంగా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఎక్కడైనా ఇబ్బందుల ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్ వర్క్, ఇతర అధికారులను అప్రమత్తం చేసినట్లు- చెప్పారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 25 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జాప్యం లేకుండా త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# ఏపీ మద్యం స్కామ్..


## - వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్..!



విజయవాడ,జూలై 19 : ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్ అయ్యారు. మిథున్‌రెడ్డికి నోటీసులు ఇచ్చి అరెస్ట్ చేశారు పోలీసులు. అరెస్ట్‌పై ఎంపీ కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చిన సిట్ అధికారులు.. కోర్టుకు హాజరుపరిచే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మిథున్‌రెడ్డి ఏ-4 నిందితుడిగా ఉన్నారు. కాగా, ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు శనివారం మిథున్ రెడ్డిని విచారణకు పిలిచి దాదాపు ఐదు గంటలకు పైగా విచారించారు. డొల్ల కంపెనీల నుంచి అంతిమ లబ్ధిదారునికి ముడుపులు చేర్చడంపై మిథున్ రెడ్డిని ఎక్కువగా ప్రశ్నించినట్లు- తెలుస్తోంది. మిథున్‌రెడ్డి విచారణ ఈ కేసులో కీలకంగా భావిస్తున్న పోలీసులు.. లిక్కర్ కేసు ప్రాథమిక చార్జ్‌షీట్లను కోర్టుకు తీసుకెళ్లారు. 300 పేజీలతో కూడిన ఈ చార్జ్‌షీట్‌లో 100కు పైగా నివేదికలు పొందిపరిచినట్టు- సమాచారం. రూ.62 కోట్లు- సీజ్ చేసినట్టు- సిట్ అధికారులు చార్జ్‌షీట్‌లో పేర్కొన్నట్టు- తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకూ 268 మంది సాక్షులను సిట్ విచారించినట్లు- తెలుస్తోంది. ఇలా ఉండగా, ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసుకు

# ట్రాన్స్ జెండర్లకు ఉపాధి

**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 19( పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లా లోని ట్రాన్స్ జెండర్లకు తెలియజేయునది ఏమనగా ట్రాన్స్ జెండర్ల యొక్క సంక్షేమము కొరకు నిరుద్యోగులైన ట్రాన్స్ జెండర్లకు తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు రంగ సంస్థల్లో ఉపాధి కల్పించడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు ములుగు జిల్లా సంక్షేమ అధికారి టి.రవి ఒక్క ప్రకటనలో తెలిపారు.ఇందులో బాగంగా వివిధ రంగాలలో అనగా డ్రైవింగ్, ఫోటో అండ్ వీడియోగ్రఫీ, బ్యూటీషియన్, జనపనార సంచుల తయారీ, టైలరింగ్, లాజిస్టిక్స్ తదితర రంగాలలో న్యైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి ఉన్న ట్రాన్స్ జెండర్లకు ఈనెల 23 లోగా ఆన్లైన్ లో గల డిపార్టుమెంటు వెబ్ సైట్ http://wdsc.telangana.gov.in ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.


పత్రిక ప్రకటన

తేది : 19 -07 -2025

ములుగు జిల్లా లోని ట్రాన్స్ జెండర్లకు తెలియజేయునది ఏమనగా ట్రాన్స్ జెండర్ల యొక్క సంక్షేమము కొరకు నిరుద్యోగులైన ట్రాన్స్ జెండర్లకు తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు రంగ సంస్థల్లో ఉపాధి కల్పించడంతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు ములుగు జిల్లా సంక్షేమ అధికారి టి.రవి గారు ఒక్క ప్రకటనలో తెలిపారు.

ఇందులో బాగంగా వివిధ రంగాలలో అనగా డ్రైవింగ్, ఫోటో అండ్ వీడియోగ్రఫీ, బ్యూటీషియన్, జనపనార సంచుల తయారీ, టైలరింగ్, లాజిస్టిక్స్ తదితర రంగాలలో న్యైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి ఉన్న ట్రాన్స్ జెండర్లకు ఈనెల 23 లోగా ఆన్లైన్ లో గల డిపార్టుమెంటు వెబ్ సైట్ http://wdsc.telangana.gov.in ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

(టి.రవి)
జిల్లా సంక్షేమ అధికారి
WCD & SC, Mulugu.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి




**సైబరాబాద్ : క్రైమ్ బ్యూరో, జూలై 19, (పీపుల్స్ న్యూస్ )** బైక్ పై వెళ్తున్న ఓ వ్యక్తి వేగంగా దూసుకవచ్చి లారీని వెనుక నుంచి ఢీ కోట్టడంతో లారి వెనుక చక్రాల కింద పడి మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం .... బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం కుత్బుల్లాపూర్ కు చెందిన సురేష్(35), తన బైక్ పై (టీఎస్ 08జేవి 9089) హెచ్ఏఎల్ గేట్ 2 వద్ద యూటర్న్ తీసుకుంటున్న కంటైనర్ లారీ ని వెనుకనుంచి వేగంగా వచ్చి ఢీకొట్టడంతో లారీ (హెచ్ఆర్ 39ఎఫ్ 5924) వెనుక చక్రాల కింద పడ్డాడు. దీంతో సురేష్ తీవ్ర గాయాలకు గురై మృతి చెందాడు. కాగా విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే డయల్100కు కాల్ చేయగా. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న బాలానగర్ పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని లారీ డ్రైవర్ సునీల్ కుమార్ ని దర్యాప్తు చేస్తున్నామని సీఐ నర్సింహా రాజు తెలిపారు.

# 546 అడుగులకు సాగర్ నీటిమట్టం
## 4 క్రస్టుగేట్ల నుంచి లీకవుతున్న నీరు

**నల్గొండ జిల్లా,** ఎగువన కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు పెద్దఎత్తున వరద వచ్చిచేరుతున్నది. శ్రీశైలం నుంచి 67 వేల క్యూసెక్కుల వరద సాగర్‌కు వస్తున్నది. దీంతో నీటిమట్టం 546 అడుగులకు చేరింది. అయితే క్రమంగా పెరుగుతున్న నీటిమట్టంతో సాగర్ డ్యామ్‌కు ముప్పు పొంచిఉన్నది. ప్రాజెక్టులోని నాలుగు క్రస్టు గేట్ల నుంచి నీరు లీకవుతున్నది.నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు మొత్తం 26 క్రస్టుగేట్లు ఉన్నాయి. వాటిలో 8, 23, 24, 25వ నంబర్ క్రస్టుగేట్ల నుంచి వరద బయటకు వస్తున్నది. నాలుగు గేట్లకు రబ్బర్ సీల్ నీరు కిందికి వెళ్తున్నది. ఇలా ప్రతిరోజూ 70 క్యూసెక్కుల నీరు లీకవుతున్నట్లు తెలుస్తున్నది. అయితే మే నెలలోనే ఆ గేట్లకు అధికారులు మరమ్మతులు చేశారు. అయినప్పటికీ నీరు లీకవుతుండటం పట్ల నిపుణులు ఆదోళన వ్యక్తం చేస్తున్నారు.కాగా, నాగార్జునసాగర్‌కు 67,133 క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతున్నది. 1800 క్యూసెక్కుల వరద దిగువకు వెళ్తున్నది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు. ప్రస్తుతం 563.90 అడుగుల వద్ద నీరు ఉన్నది. అదేవిధంగా డ్యామ్‌లో మొత్తం 312 టీఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఇప్పుడు 241.53 టీఎంసీల నీరు ఉన్నది.

# జూరాల ప్రాజెక్టుకు కొనసాగుతున్న
## వరద 23 గేట్లు ఎత్తివేత

**మహబూబ్‌నగర్:** జూరాల ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో అధికారులు ప్రాజెక్టు 23 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జూరాలకు 1.15 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, 1.22 లక్షల క్యూసెక్కుల వరద దిగువకు వెళ్తున్నది. ఇందులో స్పిల్‌వే ద్వారా 89,976 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 28,749 క్యూసెక్కులు, నెట్టెంపాటు లిఫ్ట్‌కు 750 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్‌కు 1400 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ ఎత్తిపోతలకు 315 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు.ఇక జూరాల ప్రాజెక్టు మొత్తం నీటిమట్టం 318.51 మీటర్లు కాగా ప్రస్తుతం 317.420 మీటర్లు ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలకు గాను ఇప్పుడు 7.498 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో
## ఆర్ఎస్ ప్రవీణ్‌కు నోటీసులు

**హైదరాబాద్, జులై 19:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో విచారణలో భాగంగా మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు సిట్ అధికారులు నోటీసులు అందించారు. నోటీసు అందుకున్న రెండు రోజుల్లో ఉదయం 11 నుండి సాయంత్రం 6 గంటల్లోపు వాగ్మూలం ఇచ్చేందుకు తమ కార్యాలయానికి రావాలని పేర్కొన్నారు. కాగా సిట్ నోటీసులపై ప్రవీణ్ కుమార్ స్పందించలేదు.వాగ్మూలం ఇచ్చేందుకు ఆయన నిరాకరించినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాల్సి వస్తుందనే స్టేట్మెంట్ ఇవ్వడానికి నిరాకరిస్తున్నట్లు సమాచారం. అయితే జులై 14 న ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు ఇవ్వగా ఆయన ఇంకా స్పందించలేదు. గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో.. బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఫోన్ ను హ్యాక్ చేస్తుందని, ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడుతుందని కేంద్ర ఎన్నికల సంఘంతో డీజీపీకి ఆయన ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.

# సర్వే కాదు సమస్య తీరదు


**కట్టంగూర్, జూలై 19 :** గ్రామీణ ప్రాంత రైతులకు సర్వే కష్టాలు తప్పడం లేదు. ప్రతి రోజు భూ సర్వే కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు. కట్టంగూర్ మండలానికి రెగ్యులర్ సర్వేయర్ లేకపోవడంతో ఇన్‌చార్జి సర్వేయర్‌ను నియమించడంతో రైతులకు తిప్పలు తప్పడం లేదు. తాము మీ సేవలో దరఖాస్తు చేసుకుని నెలల తరబడి వేచిచూడాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో సర్వేకు పెట్టుకున్న దరఖాస్తులు రోజు రోజుకు పెరిగిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు భూ సర్వే కోసం మీ సేవలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ అవి తాసీల్దార్ కార్యాలయంలో పెరిగిపోతున్నాయి.కట్టంగూర్ మండల వ్యాప్తంగా సుమారు 80 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. సంవత్సరం కాలంగా సర్వేయర్ పోస్టు ఖాళీగా ఉంది. అనంతరం నకిరేకల్ సర్వేయర్‌ను ఇన్‌చార్జిగా నియయమించారు. అయితే ఆయన ఎప్పుడు వస్తున్నాడో.. ఎప్పుడు వెళ్తున్నాడో తెలియని దుస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు.

# అమరావతి విద్యాలయంలో విద్యార్థులచే ఘనంగా బోనాల పండుగ









**ములుగు జిల్లా (వెంకటాపూర్) ప్రతినిధి జూలై 19( పీపుల్స్ న్యూస్):** వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో విద్యార్థులచే శనివారం అమరావతి విద్యాలయంలో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వీరగాని రాజయ్య మాట్లాడుతూ తెలంగాణలోనే ఎంతో అంగరంగ వైభవంగా బోనాల పండుగ నిర్వహిస్తామన్నారు. ఈ బోనాల వేడుకలలో విద్యార్థులు వేషధారణలతో బోనాలను ఎత్తుకొని ఆటపాటలు నృత్యాలతో ఘనంగా నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ డైరెక్టర్లు మూల రాజయ్య వీరగాని ఆనందం అంతటి సుమలత ఉపాధ్యాయులు జెరిపోతుల కిరణ్ పుట్టనవ్య యాదన్న కవిత పొన్నం మౌనిక జేరిపోతులహిందు. పోరిక సోనీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయి






బాలానగర్ సీఐ నర్సింహా రాజు

**సైబరాబాద్ : క్రైమ్ బ్యూరో, జూలై 19, (పీపుల్స్ న్యూస్ )** నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని బాలానగర్ సీఐ నర్సింహా రాజు అన్నారు. శనివారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గిరీనగర్ లోని శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన 27 సీసీ కెమెరాలతోపాటు కమాండ్ కంట్రోల్ రూమ్ ని స్కూల్ ఆవరణలో సిబ్బందితో కలిసి సీఐ నర్సింహా రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రత్యేక పాత్ర పోషిస్తాయని, నేరస్తులను గుర్తించటంలో సిసిటీవీలు కీలకమని వాటిని అందరూ తమ సముదాయాలలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. లా అండ్ ఆర్డర్ నిర్వహణలో సీసీ కెమెరాలు కీలకమని సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు. సీసీ కెమెరాల ద్వారా చాలావరకు నేరాలు తగ్గుతున్నాయన్నారు. దొంగతనాలు పాల్పడేవాళ్లు కూడా భయపడుతారన్నారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు నిందితుల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలకంగా ఉంటున్నాయన్నారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చిన శ్రీ సాయి విద్యానికేతన్ హై స్కూల్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండంట్ శ్రీకాంత్, టీచర్లు, పోలీస్ సిబ్బంది ఇఫ్తాకార్, శ్రీనివాస్ రెడ్డి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి పేదవాడికి కొత్త రేషన్
## కార్డు అందిస్తాం : భద్రాచలం ఎమ్మెల్యే

**ములుగు జిల్లా వాజేడు, జులై 19 :** అర్హులైన ప్రతి పేదవాడికి కొత్త రేషన్ కార్డు అందిస్తామని భద్రాచలం నియోజకవర్గం ఎమెమ్మెల్యే తెల్లం వెంకటరావు అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండలంలో నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా వన మహోత్సవం సందర్భంగా రైతు వేదిక మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి కొత్త రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు వాజేడు మండలంలో నూతనంగా 9 43 కార్డులు అందించక 739 యాడింగ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గత పదేళ్ల ప్రభుత్వంలో ఏనాడు కూడా పేద వాడికి రేషన్ కార్డులు ఇవ్వడం కానీ, యాడ్ చేయడం కానీ జరగలేదని, ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడు రేషన్ కార్డు కలిగి ఉండాలని అదేవిధంగా శ్రీమంతుడిలాగా సన్న బియ్యంతో భోజనం చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం



చేపట్టడం జరిగిందన్నారు.అదేవిధంగా మహిళలకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని డ్వాక్రా సంఘాలుగా ఏర్పడి మహిళలు వడ్డీ లేని రుణాలు పొందాలన్నారు. అంతేకాదు ఈ ఏడాది వ్యవసాయానికి పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పేరుతో ఎకరానికి రెండు దఫాలుగా 6000ల చొప్పున రూ.12 వేలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడికి విద్యుత్ బిల్లు లేకుండా ఉచితంగా కరెంటు అందించడం జరుగుతుందన్నారు. 1300 ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ను రూ.500లకే అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బసౌకర్యం కల్పిస్తూ మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వస్తుందని, అదేవిధంగా అర్హులైన ప్రతి పేదవాడికి ఇంద్రమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నూతనంగా రేషన్ కార్డులు మంజూరైన లబ్దిదారులకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్, జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ సయ్యద్ షఫీద్దీన్ హుస్సేన్, సొసైటీ అధ్యక్షులు ఎగ్గడి అంజయ్య, ఎంపీడీవో శ్రీకాంత్, ఎమ్మార్వో శ్రీనివాస్, ఆర్ ఐ కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ అద్దె బస్సులను ప్రారంభించిన మంత్రి శ్రీహరి

**మక్తల్, జులై 19 :** నారాయణపేట జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆర్టీసీకి మూడు అద్దె బస్సులను అందజేయగా ఇవాళ సాయంత్రం మక్తల్ పట్టణం లో స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి అద్దె బస్సులను ప్రారంబి,ంచారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. వడ్డీ రాయితీ తిరిగి మహిళా సంఘాల ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు. మహిళలను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అందులో భాగంగా జిల్లా కేంద్రం నారాయణపేటలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 5నెలల క్రితం ప్రారంభించడం జరిగింద న్నారు.నేడు ఆర్టీసీకి జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మూడు అద్దె బస్సులను ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా నిలబడుతుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పిడి మొగులప్ప, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి ఆయా మండలాల ఎంపీడీవోలు మహిళా సమైక్య అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం,
జూలై 20, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# టీటీడీలో అన్యమతస్తులు నలుగురు ఉద్యోగులు సస్పెండ్



**హైదరాబాద్:** తిరుమల తిరుపతి దేవస్థానంలో అన్యమత ఉద్యోగులపై టీటీడీ వేటు వేసింది. ఇతర మతాలకు చెందిన నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. నాణ్యతా విభాగంలో డిప్యూటీ ఇంజినీర్‌గా పనిచేస్తున్న బీ.ఎలిజర్, బర్డ్ దవాఖానలో స్టాఫ్ నర్సు ఎస్.రోసి, గ్రేడ్-1 ఫార్మాసిస్ట్ ఎం. ప్రేమావతి, ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీలో విధులు నిర్వహిస్తున్న జీ.అసుంతను సస్పెండ్ చేశారు. క్రైస్తవ మతాన్ని అనుసరిస్తున్నట్లు నిర్ధారణకు వచ్చిన టీటీడీ.. వారిపై ఈ మేరకు నిర్ణయం తీసుకున్నది. హిందూ ధార్మిక సంస్థలో ఉంటూ బాధ్యతారాహిత్యంగా వ్యవహించారని పేర్కొన్నది.కాగా, ఇటీవల (ఈ నెల 11న) తిరుమల శ్రీ వేంకటేశ్వరుడిని దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్.. టీటీడీలో 1000 మందికిపైగా అన్యమతస్తులకు ఉద్యోగాలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. మసీదులు, చర్చిల్లో బొట్టుపెట్టుకునే హిందువులకు కూడా ఉద్యోగాలిస్తారా? చెప్పాల న్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా ఆ అనవాయితీని ఎందుకు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే వారిని టీటీడీలో ఉద్యోగాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో నలుగురు అన్యమతస్తులను టీటీడీ తొలగించడం గమనార్హం.

# జగన్ నీ విధానం మార్చుకో సోము వీర్రాజు స్ట్రాంగ్ వార్నింగ్



**రాజమండ్రి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మాట్లాడే విధానాన్ని మార్చుకోవాలని.. లేకపోతే తాము తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. ఏపీలో తాము మళ్లీ అధికారంలోకి వస్తాం.. అధికారుల అంతం చూస్తామంటూ జగన్ అజ్ఞానరహితంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అధికారులను జగన్ ఏమీ చేయలేరని వార్నింగ్ ఇచ్చారు. జగన్ ప్రభుత్వంలో ఉన్న అధికారులు జైలుకి వెళ్తున్నారని చెప్పుకొచ్చారు.రాజమండ్రిలోని బీజేపీ కార్యాలయంలో సోము వీర్రాజు మీడియాతో మాట్లాడారు. జగన్ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులకు ఆరోగ్యాలు పాడైపోయాయని అన్నారు సోము వీర్రాజు.వైసీపీ ప్రభుత్వంలో రూ.420కి నెయ్యి కొని తిరుపతిలో లడ్డూ తయారు చేశారని సోము వీర్రాజు ఆరోపించారు. అధికారంలోకి జగన్ మళ్లీ వస్తే నెయ్యి రూ.320కి కొంటారా అని ప్రశ్నించారు. జగన్ పరిపాలనలోని వైఫల్యాలనే తాను ప్రశ్నిస్తున్నానని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు ఎందుకు జైలుకి వెళ్తున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. వైసీపీ పరిపాలనలో లోపాలు మీకు అర్థం కావటం లేదా అని ప్రశ్నించారు. మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో వైసీపీ నేతలు ఏం చేయించారో..ఒకసారి రికార్డులు వెనక్కి తీయిస్తే వారు చేసిన అరాచకాలు బయటపడుతాయని చెప్పుకొచ్చారు. జగన్ ప్రతిపక్ష నేతగా కూటమి ప్రభుత్వాన్ని బెదిరిస్తే ప్రజలు మిమ్మల్ని నమ్మరుని.. మళ్లీ మీరు అధికారంలోకి రాలేరని అన్నారు సోము వీర్రాజు. 2029లో కూడా మళ్లీ కూటమి అధికారంలోకి వస్తుందని సోము వీర్రాజు జోస్యం చెప్పారు. వైసీపీ పాలనలో రోడ్డుపై ఒక్క గోయ్యి కూడా ఎందుకు పూడ్చలేదని ప్రశ్నించారు. జగన్ పాలనలో రమ్మీలు ఆడించారని ఆరోపించారు. గతంలో తనను గుడివాడ కూడా వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారని గుర్తుచేశారు. తనకు రామతీర్థం నుంచి కపిలం తీర్థం వెళ్లటానికి కూడా అనుమతి ఇవ్వలేదని చెప్పుకొచ్చారు. అప్పులు చేయటం జగన్‌కే బాగా తెలుసునని ఎద్దేవా చేశారు. వైసీపీ పాలనలో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి రోజూ ఢిల్లీలో ఎందుకు ఉండేవారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీపై ఉన్న గౌరవమే తెలంగాణపైనా ఉందని స్పష్టం చేశారు.ఏపీలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు బనకచర్లకు అనుకూలంగా మాట్లాడాలని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు కోరారు.

# వైసీపీ ఎంపీ మిథున్ అరెస్టుకు రంగం సిద్ధం



**అమరావతి, జులై 19:** లిక్కర్ స్కామ్ కేసులో విచారణను సిట్ వేగవంతం చేసింది. ఈ కేసులో ఏ4గా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని సిట్ అధికారులు విచారణ చేపట్టనున్నారు. విచారణకు తాను హాజరవుతున్నట్లు మిథున్ రెడ్డి అధికారులతో మాట్లాడినట్లు సమాచారం.కాగా మిథున్ రెడ్డి ఈ కేసులో అరెస్ట్ కాకుండా ఉండేందుకు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ ను సుప్రీం కోర్టు డిస్మిస్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో విచారణకు రావాలని సిట్ అధికారులు మిథున్ రెడ్డికి నోటీసులు ఇచ్చారు. అయితే.. విచారణ అనంతరం సిట్ అధికారులు మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై మరికొన్ని గంటల్లో క్లారిటీ రానుంది.సిట్ కార్యాలయం ఎదుట భారీ భద్రత..!సిట్ కార్యాలయం ఎదుట పోలీసులు భారీగా మోహరించారు. లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్ట్ చేస్తారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అక్కడికి భారీ సంఖ్యలో వైసీపీ శ్రేణులు వచ్చే అవకాశం ఉన్నందున శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా ఇప్పటికే ఈ కేసులో 11 మందిని సిట్ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసి ఈ స్కామ్‌లో పూర్తి సమాచారాన్ని రాబట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. కాగా మిథున్ రెడ్డి ఈరోజు అరెస్ట్ అవుతారా? లేదా? అనే ఉత్కంఠ వైసీపీ పార్టీ నేతలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా నెలకొంది.

# ప్రముఖ ఎన్నారై వైద్యుడు డా. పొలిచెర్ల హరనాథ్‌కు పౌర సన్మానం



**చిత్తూరు జిల్లా :** చిత్తూరు జిల్లాకు చెందిన ప్రముఖ ప్రవాసాంధ్ర వైద్యుడు, నిర్మాత, నటుడు, దర్శకుడు డెట్రాయిట్‌కు చెందిన డా. హరనాథ్ పొలిచెర్ల సామాజిక సేవలకు గాను ఆయనను స్థానిక ప్రవాస భారతీయులు బుధవారం ఘనంగా సత్కరించారు. డెట్రాయిట్‌లో ప్రముఖ న్యూరాలజిస్టుగా పేరుగాంచిన హరనాథ్ ఉచిత వైద్య సలహాలతో సేవా కార్యక్రమాలను నిర్వహించడమే గాక సమైక్యతాభావాన్ని పెంపొందించే సామాజిక స్పృహ కలిగిన చిత్రాలను రూపొందించినందుకు ఆయనకు మిషిగన్ రాష్ట్ర ప్రవాస భారతీయుల ఆధ్వర్యంలో ఈ సన్మానం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పెద్దిబోయిన జోగేశ్వరరావు, సునీల్ పంత్ర, సునీల్ మర్రిలు తెలిపారు.కీరవాణి తండ్రి శివ శక్తి దత్తా దర్శకుడిగా పరిచయమైన 'చంద్రహాస్ ' చిత్ర నిర్మాతగా, హీరోగా ఆయన అలరించారు. కామెడీ ఎంటర్‌టైనర్ 'వెన్నెల' చిత్ర నిర్మాతగా కూడా డా.పొలిచెర్ల పేరు గడించారు. ఇప్పటివరకు ఆయన 16 సినిమాలను రూపొందించారు. 2006లో వచ్చిన హోప్ చిత్రానికి అప్పటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.ఇక 200 మందికి పైగా పాల్గొన్న ఈ సన్మాన కార్యక్రమంలో వక్తలు ఆయన కళాభిరుచిని, సేవా దృక్పథాన్ని, జాతీయ భావాన్ని కొనియాడారు. కాట్రగడ్డ కృష్ణప్రసాద్, వెలగా శుభకర్, ఉప్పాల రాంగోపాల్, చుక్కపల్లి ప్రసాద్, గుబ్బల జ్ఞానేశ్వర్, కోగంటి ప్రతాప్, అమరనాథ్ గౌడ, మంతెన వెంకట్, రావి కుటుంబరావు, కోదూరు చలపతి, వినోద్ కుకునూర్, దాసరి శ్రీనివాస్, బచ్చు సుధీర్, దుగ్గిరాల కిరణ్, సేరి విజయ్, గింజుపల్లి మురళి, గోగినేని శ్రీనివాస, మారెంరెడ్డి సాగర్, జలిగామ ప్రసాద్, బొమ్మనవేణి మురళి, శ్రీధర్ పటేల్, జిన్నా కొండల్, చిత్తలూరి శ్రీనివాస్, బడ్డి అశోక్, సన్నీ రెడ్డి, గోపాల్ చామర్తి తదితరులు పాల్గొన్నారు.

# గ్యాంగ్‌స్టర్‌కు గుండు కొట్టించి ఊరేగించిన పోలీసులు..
# కోర్టును ఆశ్రయించిన భార్య, దర్యాప్తునకు ఆదేశం



**భోపాల్:** అరెస్ట్ చేసిన గ్యాంగ్‌స్టర్‌కు పోలీసులు గుండు కొట్టించారు. అతడి మీసాలు తీయించారు. ఆ తర్వాత బహిరంగంగా ఊరేగించారు.దీంతో గ్యాంగ్‌స్టర్ భార్య హైకోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో దర్యాప్తు చేసి బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్‌ను కోర్టు ఆదేశించింది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ సంఘటన జరిగింది. గ్యాంగ్‌స్టర్ జుబైర్ మౌలానాపై హత్యాయత్నం, దాడి, కిడ్నాప్, ఆత్మహత్యకు ప్రేరేపించడం, పోలీస్ బృందంపై దాడి వంటి 50కు పైగా కేసులు పలు పోలీస్ స్టేషన్లలో నమోదయ్యాయి. 30,000 రివార్డుతో వాంటెడ్ నేరస్తుడిగాను అతడ్ని ప్రకటించారు కాగా, ఆరు నెలలుగా పరారీలో ఉన్న గ్యాంగ్‌స్టర్ జుబైర్ మౌలానా, అతడి ముగ్గురు అనుచరులను మే 9న భోపాల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత జుబైర్‌కు గుండు చేయించారు. అతడి గడ్డం, మీసాలు తీయించారు. కాళ్లకు కట్టుతో కుంటుతున్న ఆ గ్యాంగ్‌స్టర్లను బహిరంగంగా ఊరేగించారు.మరోవైపు గ్యాంగ్‌స్టర్ జుబైర్ మౌలానా భార్య షమీమ్ బానో మధ్యప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, 22, 25 కింద హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కులను పోలీసులు ఉల్లంఘించారని ఆరోపించింది. పోలీసుల చర్య అమానవీయం, అవమానకరమని పిటిషన్‌లో పేర్కొన్నది. బాధ్యులైన పోలీస్ అధికారులపై కేసు నమోదు చేయాలని, వారిపై దర్యాప్తు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోర్టును కోరింది.కాగా, మధ్యప్రదేశ్ హైకోర్టుకు చెందిన జబల్‌పూర్ బెంచ్ ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ప్రాథమిక, మానవ హక్కుల ఉల్లంఘనగా అభివర్ణించింది. ఈ సంఘటనపై దర్యాప్తు చేసి బాధ్యులైన పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలని మానవ హక్కుల కమిషన్‌ను కోర్టు ఆదేశించింది.

# స్కూల్ గ్రౌండ్‌లో బాలుడిపై లైంగిక దాడి. ఇద్దరు యువకులు అరెస్ట్




**భోపాల్:** స్కూల్ గ్రాండ్‌లో ఉన్న బాలుడిపై ఇద్దరు యువకులు లైంగిక దాడికి పాల్పడ్డారు. అసహజ పద్ధతుల్లో లైంగిక చర్యల కోసం అతడ్ని బలవంతం చేశారు. ఆ బాలుడి తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇద్దరు యువకులను అరెస్ట్ చేశారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఈ సంఘటన జరిగింది. జూలై 17న ఒక ప్రభుత్వ స్కూల్ క్యాంపస్‌లోని గ్రౌండ్‌లో 13 ఏళ్ల బాలుడు ఆడుకుంటున్నాడు. అయితే ఆ స్కూల్‌కు చెందని ఇద్దరు యువకులు అతడ్ని లైంగికంగా వేధించారు. అసహజ లైంగిక చర్యల కోసం ఆ బాలుడ్ని బలవంతం చేశారు.కాగా, ఈ విషయం తెలుసుకున్న బాలుడి తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో వైద్య పరీక్షల కోసం బాధిత బాలుడ్ని హాస్పిటల్‌కు తరలించారు. పోక్సో చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. 16, 17 ఏళ్ల వయస్సున్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారిద్దరిని జువైనల్ హోమ్‌కు తరలించారు.మరోవైపు నిందితులిద్దరూ స్థానిక యువకులని పోలీస్ అధికారి తెలిపారు. ఒక యవకుడు మెకానిక్‌గా పనిచేస్తున్నాడని చెప్పారు. వారిద్దరూ తరచుగా స్కూల్ గ్రౌండ్‌కు వెళ్తుంటారని వెల్లడించారు. అయితే ఫిర్యాదుపై పోలీసులు ఆలస్యంగా స్పందించారని, వైద్య పరీక్షల్లో జాప్యం జరిగిందని బాధిత బాలుడి తల్లిదండ్రులు ఆరోపించారు.

# ఏపీలో అమానుష ఘటన
# భార్యని హత్య చేసిన భర్త



**తిరుపతి:** ఏపీలో అమానుష ఘటన జరిగింది. కుటుంబ వివాదాలు, భార్యపై అనుమానంతో భర్త హత్య చేశాడు. ఈ ఘటన తిరుపతి రూరల్‌లోని మంగళం రిక్షా కాలనీ పరిధిలో జరిగింది. భార్య, భర్తల మధ్య కొంతకాలంగా విభేదాలు తలెత్తాయి. ఈ క్రమంలోనే భార్య ఉషా(34)పై కోపంతో భర్త లోకేశ్వర్ హత్య చేశాడు. మృతురాలు అమర్ రాజా ఫ్యాక్టరీలో ఉద్యోగిని. ఉదయం 5 గంటలకు ఆమె డ్యూటీకి వెళ్తుండగా దారికాచి భర్త లోకేశ్వర్ హత్య చేశాడు.ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. గత కొంతకాలంగా ఉష తల్లిదండ్రులతో కలిసి ఉంటోంది. లోకేశ్వర్ జులాయిగా తిరుగుతూ ఉండటంతో దంపతుల మధ్య విభేదాలు వచ్చాయి. మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఉషా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రుయా మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని ఏఎస్పీ రవి మనోహరాచారి, తిరుచానూరు పోలీస్ స్టేషన్ సీఐ సునీల్ కుమార్, మంగళం క్లస్టర్ ఎస్ఐ జగన్నాథ్ రెడ్డి పరిశీలించారు. భార్య హత్య అనంతరం తిరుమల నగర్‌లో భర్త లోకేశ్వర్ ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు తెలిపారు. భార్త, భర్తలు మృతిచెందడంతో వీరి ఇద్దరు పిల్లలు అనాథలు అయ్యారని కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
# తప్పవు : ఎమ్మెల్యే రామారావు పటేల్




**తానూర్, జూలై, 19:** పేద ప్రజల కోసం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన ప్రభుత్వ దవాఖానల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. దవాఖానలో నెలకొన్న పరిస్థితుల పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తుండడంతో మండల ప్రజల ఫిర్యాదులతోనే ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.హాస్పిటల్‌లో సిబ్బంది నిర్లక్ష్యం పట్ల వారిని హెచ్చరించారు. మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా సిబ్బంది లేకపోవడం పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జిల్లా వైద్యాధికారితో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్లక్ష్యాన్ని తెలియజేశారు. వీరి వెంట బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, నాయకులు శివాజీ పటేల్, చిన్నారెడ్డి, మారుతి, దేవి దాస్ పటేల్, బండారి సోమనాథ్, తదితరులు ఉన్నారు.

# అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య



**కుంటాల :** అప్పుల బాధతో మనస్థాపం చెంది రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిర్మల్ జిల్లా కుంటాల మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన రాజారాం గజేందర్ (49) కూలీ పనులు చేస్తూ జీవనం గడిపేవాడు. కాగా, గత మూడు సంవత్సరాల నుండి ఒకరి దగ్గర తొమ్మిది ఎకరాలు, ఇంకొకరి దగ్గర రెండు ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. రెండేళ్లుగా సరైన దిగుబడి రాక, పంట పెట్టుబడికి ఖర్చులు పెరిగి 4 లక్షల వరకు అప్పు అయింది. ఆ బాధతో మనస్థాపం చెంది శనివారం ఉదయం 5 గంటల ప్రాంతంలో చేనులోకి వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి .. గ్రామ శివారులోని ఓ చెట్టు ఎక్కి తాడుతో ఉరి వేసుకున్నాడు.కొద్దిసేపటి తర్వాత పలువురు గ్రామస్తులు చెట్టుపై వేలాడుతున్న మనిషిని గుర్తుపట్టి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం శవాన్ని పోస్టుమార్టం కోసం భైంసా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతునికి తల్లిదండ్రులు, భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఏఎస్ఐ జీవన్ రావు తెలిపారు.

# విద్యార్థులలో భాషా పరిజ్ఞానాన్ని
## పెంపొందించాలి.. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, జూలై19:** ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులలో భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాల పెంపుకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ శనివారం సమావేశమై మాట్లాడారు. ప్రభుత్వం ఇటీవలే నిర్వహించిన సర్వేలో ప్రభుత్వ పాఠశాలలో చదివే 9, 10వ విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం చదివి అర్థం చేసుకోవడం కేవలం 53 శాతం మాత్రమే చేయగలుగుతున్నారని వెల్లడైందన్నారు.భాష అర్థం చేసుకోలేక పోతే మ్యాథ్స్??, సైన్స్?? వంటి పాఠ్యాంశాలు అర్థం చేసుకోలేరని, భాషపై కనీస పరిజ్ఞానం పెరిగే విధంగా హెచ్ఎంలు చర్యలు తీసుకోవాలన్నారు. మాథ్స్??, సైన్, సోషల్ సబ్జెక్ట్?లలో కూడా జిల్లా విద్యార్థులు చాలా వెనబడి ఉన్నట్లు తెలుస్తుందని, ఉపాధ్యాయులు వినూత్న పద్ధతులలో విద్యాభోదన చేయాలని సూచించారు. ఇప్పటికైన విద్యార్థులలో విద్యాప్రమాణాలు పెంపొందించకుంటే చర్యలుంటాయని హెచ్చారించారు. సమావేశం డీఈవో మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షం నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన వ్యక్తి.



**జైపూర్:** భారీగా కురిసిన వర్షం నీటిలో ఒక వ్యక్తి కొట్టుకుపోయాడు. అతడ్ని కాపాడేందుకు పలువురు ప్రయత్నించారు. చివరకు ఒక హొటల్ సిబ్బంది ఆ వ్యక్తిని రక్షించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో ఈ సంఘటన జరిగింది. జూలై 18న ఆ నగరంలో భారీగా వర్షం కురిసింది. దీంతో ఖ్వాజా గరీబ్ నవాజ్ దర్గాతో సహా పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షం నీరు వీధుల్లో వరదగా ప్రవహించింది. దర్గా నిజాం గేట్ బయట చేతిలో వాటర్ బాటిల్ పట్టుకున్న పర్యాటకుడు అదుపుతప్పి నీటిలో పడ్డాడు. వర్షం నీటి ప్రవాహానికి అతడు కొట్టుకుపోయాడు కాగా, గమనించిన స్థానికులు ఆ వ్యక్తిని కాపాడేందుకు ప్రయత్నించారు. అయితే వర్షం నీటి ప్రవాహం ఉధృతంగా ఉండటంతో ప్రయత్నాలు విఫలమయ్యాయి. చివరకు ఒక హొటల్ సిబ్బంది ఆ వ్యక్తి చేతిని గట్టిగా పట్టుకున్నాడు. మరికొందరు కలిసి అతడ్ని కాపాడారు.

## ఒడిశాలో మరో దారుణం
## అమ్మాయికి నిప్పంటించిన ముగ్గురు



**లభువనేశ్వర్:** బీజేపీ పాలిత ఒడిశాలో నేరాలు పెరుగుతున్నాయి. స్నేహితురాలి ఇంటికి వెళు తున్న అమ్మాయిని ముగ్గురు వ్యక్తులు అడ్డుకున్నారు. ఆమెకు నిప్పంటించి పారిపోయారు. తీవ్ర కాలిన గాయాలైన బాలిక ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నది. ఒడిశాలోని పూరీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బయాబర్ గ్రామానికి చెందిన 12వ తరగతి చదువుతున్న బాలిక బుక్స్ తిరిగి ఇచ్చేందుకు శనివారం ఉదయం 8.30 గంటలకు స్నేహితురాలి ఇంటికి వెళ్తున్నది. భార్గవి నది సమీపంలోని నిర్జన ప్రదేశంలో ముగ్గురు వ్యక్తులు ఆమెను అడ్డుకున్నారు. ఆ అమ్మాయికి నిప్పంటించి పారిపోయారు.కాగా, మంటల్లో కాలుతూ అరుస్తున్న బాలికను స్థానికులు చూశారు. వెంటనే స్పందించి మంటలు ఆర్పివేశారు. తొలుత పిపిలీలోని ప్రభుత్వ ఆసుపత్రికి ఆ అమ్మాయిని తరలించారు. తీవ్ర కాలిన గాయాలైన ఆమెను మెరుగైన చికిత్స కోసం భువనేశ్వర్‌లోని ఎయిమ్స్‌కు తరలించారు మరోవైపు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. వ్యక్తిగత శత్రుత్వం లేదా ప్రేమ వ్యవహారానికి సంబంధించినవంటి కారణాలను బాధిత బాలిక కుటుంబం తోసిపుచ్చిందని చెప్పారు.

## అధికార పార్టీ ఎమ్మెల్యే రాజీనామా.
## రాజకీయాలకూ గుడ్‌బై



**ఛండీగఢ్:** ఆమ్ ఆద్మీ పార్టీఖరార్ నియోజకవర్గం ఎమ్మెల్యే అన్మోల్ గగన్ మాన్ అదివారంనాడు తన పదవికి రాజీనామా చేశారు. రాజకీయాల్లోంచి కూడా తప్పుకుంటున్నట్టు ప్రకటించారు. అసెంబ్లీ స్పీకర్ కుల్తార్ సింగ్ సాంధ్వాన్‌ను తన రాజీనామా లేఖను సమర్పించినట్టు చెప్పారు.బరువెక్కిన హృదయంతో రాజకీయాలను విడిచిపెట్టాలని నిర్ణయించు కున్నట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మాన్ తెలిపారు. తన రాజీనామాను స్పీకర్ ఆమోదించాలని కోరారు. పార్టీకి బెస్ట్ విషెస్ తెలిపారు. పంజాబ్ ప్రజల అంచనాలకు తగినట్టుగా పాలన అందిస్తుందని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు.మాన్ 2022లో పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఖరార్ నియోజకవర్గం నుంచి గెలిచారు. భగవంత్ మాన్ మంత్రివర్గంలో కీలక శాఖలు నిర్వహించారు. పర్యాటకం, సాంస్కృతిక శాఖ, పెట్టుబడుల ప్రోత్సాహకం, లేబర్ అండ్ హాస్పిటాలిటీ శాఖలు గత ఏడాది మంత్రివర్గ విస్తరణలో ఆమెకు మంత్రి వర్గం లో చోటు దక్కలేదు. రాజకీయాల్లోకి రాకముందు పంజాబీ సింగర్‌గా ఆమె మంచి పేరు తెచ్చుకున్నారు.

## వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌కు లీగల్
## నోటీసులు పంపిన పైలట్ల సంఘం




**అహ్మదాబాద్:** జూన్ 12 అహ్మదాబాద్ విమానం ప్రమాదంపై విదేశీ మీడియా తప్పుడు వార్తలపై ఇండియన్ పైలట్ల సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌కు లీగల్ నోటీసులు పంపింది. తప్పుడు కథనాలు ప్రచారం చేసినందుకు రెండు సంస్థలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఇండియన్ పైలట్ల సంఘం అధ్యక్షుడు ఎసీ రంధవా మాట్లాడుతూ తాము చట్టపరమైన చర్యలు ప్రారంభించామన్నారు. ఆయా వార్తా కథనాలపై ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌కు నోటీసులు పంపినట్లు చెప్పారు. క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశామన్నారు. సంస్థలకు పంపిన మెయిల్‌లో ధ్రువీకరించని సమాచారంతో ప్రమాదంపై పదే పదే తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారంటూ తమకు తెలిసిందని పెలట్ల సంఘం పేర్కొంది. ఈ ప్రమాదం ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలిపింది. అధికారికంగా నిర్ధారణ లేకుండా ప్రమాదానికి గల కారణాలపై ఊహాగానాలు చేస్తూ మరణించిన పైలట్లదే తప్పు అని ఏ వార్తనైనా మీడియా సంస్థలు ప్రచారం చేయకూడదని పైలట్ల సంఘం పేర్కొంది.ఊహాజనిత సమాచారంతో వార్తలు ప్రచురించడం బాధ్యతారహితమైన చర్య అని, మరణించిన పైలట్ల ప్రతిష్టకు తీవ్రమైన, కోలుకోలేని నష్టాన్ని కలిగించిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. మృతి చెందిన పైలట్లతో పాటు ప్రయాణికుల కుటుంబాలు తీవ్రంగా ఆవేదన గురువుతున్నాయని పేర్కొన్నారు. ఈ నెల 17న ప్రచురించిన వార్తపై వెంటనే సమీక్షించి సవరించాలని రాయిటర్స్‌కు సూచించింది. 'పైలట్లదే కారణం' అన్న ఏ విషయాన్ని అయినా తొలగిస్తూ వివరణ ఇవ్వాలని పైలట్ల సంఘం రాయిటర్స్‌ను సూచించింది. ఈ విషయంలో స్పందించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని నోటీసుల్లో హెచ్చరించింది. ఎన్‌టీఎస్‌బీ బోర్డు ప్రకటనపై పైలట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంధవా హర్షం వ్యక్తం చేశారు. యూఎస్ ఫెడరల్ ఏజెన్సీ అయిన నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ ఇటీవలి విమా ప్రమాదం మీడియా కవరేజీని తీవ్రంగా తప్పుపట్టింది. ఎయిర్ ఇండియా 171 కూలడంపై వచ్చిన వార్తలన్నీ ఊహాజనితమైనవని ఎన్‌ఎస్‌బీటీ చైర్ జెన్నిఫర్ హొమెండి పేర్కొన్నారు. భారతదేశ ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను విడుదల చేసింది.

# ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ మౌనం వీడాలి



**ఢిల్లీ:** కేంద్రప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం, జులై20) ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నది. ఎల్లుండి నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో కేంద్రప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తోంది. కేంద్ర అఖిలపక్ష సమావేశం, పార్లమెంట్ సమావేశాలపై కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేష్ స్పందించారు. పహల్‌గామ్ ఉగ్రదాడి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటనలు, ఆపరేషన్ సిందూర్, చైనా పాత్రతో సహా వివిధ అంశాలపై పార్లమెంట్‌లో 2 నుంచి 3 రోజుల పాటు చర్చ జరగాలని సూచించారు ఎంపీ జైరాం రమేష్.బిహార్‌లో ఓట్ల రద్దు, పహల్‌గామ్ ఉగ్రదాడి, జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హొదా అంశాలను పార్లమెంట్‌లో తాము లేవనెత్తుతామని ఎంపీ జైరాం రమేష్ చెప్పుకొచ్చారు. మే 10వ తేదీ నుంచి నేటి వరకు డొనాల్డ్ ట్రంప్ 24 సార్లు పహల్‌గామ్ ఉగ్రదాడి గురించి మాట్లాడారని గుర్తుచేశారు. భారత్ – పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని ఆపానని, భారత్ – పాకిస్థాన్ అమెరి కాతో వాణిజ్యం కోరుకుంటే యుద్ధం ఆగిపోవాలని ట్రంప్ అన్నారని చెప్పారు. ఇప్పుడు ఐదు యుద్ధ విమానాలు కూలిపోయాయని ట్రంప్ కొత్తగా చెబుతున్నారని అన్నారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయని.. ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ మౌనం వీడాలని కోరారు ఎంపీ జైరాం రమేష్

# ఎంపీలకు స్టాలిన్ దిశానిర్దేశం
# కేంద్రం వివక్షపై గళమెత్తండి



**చెన్నై:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యేళ్లతరబడి భాష, విద్య, నిధుల విషయంలో అనుసరిస్తున్న నిర్లక్ష వైఖరిని ఖండిస్తూ ఉభయ సభల్లో గళమెత్తాలని డీఎంకే ఎంపీలకు ఆ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిశానిర్దేశం చేశారు. ఈ నెల 21 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానుండటంతో తేనాంపేటలోని అన్నా అరివాలయంలో శుక్రవారం ఉదయం లోక్‌సభ, రాజ్యసభ ఎంపీల సమావేశం జరిగింది. పార్లమెంట్ సమావేశాల్లో పార్టీ ఎంపీలు ఎలా ప్రవర్తించాలనే విషయమై సీఎం దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో స్టాలిన్ మాట్లాడుతూ.. గత 11 యేళ్లుగా రాష్ట్రాన్ని మోసగిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని కూడా పార్లమెంట్‌లో ప్రస్తావించాలన్నారు. విద్య, వైద్య, ఆర్థిక సంబంధిత కీలకమైన అంశాలపై ఉభయ సభల్లోనూ ఎంపీలు చర్చ లేవదీయాలన్నారు. మే 24న ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో తాను ప్రస్తావించిన కావేరి, వైగై, తామ్రభరణి నదులను శుభ్రపరిచే పథకం గురించి, కేంద్రప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టే, అమలు చేసే పథకాలకు ఆంగ్లంలోనే పేర్లుపెట్టాలని తాను చేసిన ప్రతిపాదన గురించి కూడా డీఎంకే సభ్యులు మాట్లాడాలన్నారు.మహారాష్ట్రలో త్రిభాషా విద్యావిధానాన్ని అమలు చేయడానికి ప్రయత్నించి అభాసుపాలైన కేంద్రప్రభుత్వం బీజేపీ అధికారంలో ఉందన్న కారణంగా ఆ రాష్ట్రానికి ఎస్ఎసఏ నిధులను పూర్తిగా విడుదల చేసి, రాష్ట్రానికి మాత్రం మొండి చేయిని చూపిందని స్టాలిన్ విమర్శించారు. ఈ విషయంలో కేంద్రం అనుసరిస్తు న్న సవతితల్లి ప్రేమ ను గురించి కూడా ఉభయ సభల్లో పాలకపక్షాన్ని నిలదీయాలన్నారు.ఆదాయానికి గండి...పన్నుల ద్వారా వచ్చే ఆదాయంలో 50 శాతం ఆదాయాన్ని రాష్ట్రానికి సక్రమంగా విడుదల చేయకపోవడాన్ని కూడా పాలకపక్షం దృష్టికి తీసుకెళ్ళాలని స్టాలిన్ పేర్కొన్నారు. రాష్ట్రానికి చెల్లించాల్సిన ఉమ్మడి ఆదాయ వాటాను సక్రమంగా కేటాయించకుండా కేంద్రం గండి కొడుతోందన్నారు. 15వ ఆర్థిక సంఘం ప్రతిపాదన మేరకు 41 శాతం నిధులు విడుదల చేయడానికి బదులుగా 33.16 శాతం నిధులు మాత్రమే కేటాయించిన విషయాన్ని కూడా కేంద్ర దృష్టికి తీసుకెళ్ళా లన్నారు. కీళడి పురావస్తు తవ్వకాల ద్వారా తమిళుల ప్రాచీన నాగరికత మూడువేల సంవత్సరాలనాటిదని నిర్ధారణ అవుతున్నా కేంద్ర ప్రభుత్వం తవ్వకాలపై రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన నివేదికలో మార్పులు చేయాలని నివేదికను తిప్పిపంపటం గర్హనీయమన్నారు. ఈ సమావేశంలోడీఎంకే ప్రధాన కార్యదర్శి దురైమురుగన్, కోశాధికారి టీఆర్ బాలు, డిప్యూటీ కార్యదర్శులు, ఎంపీలు కనిమొళి, తిరుచ్చి శివ, ఎ.రాజా,, అందియూరు సెల్వరాజ్, ఆర్ఎస్ భారతి పాల్గొన్నారు.

## మత్తుమాత్రలు ఇచ్చి కరెంట్ షాక్‌తో భర్తను చంపిన భార్య, ఆమె లవర్




**న్యూఢిల్లీ:** పశ్చిమ ఢిల్లీలోని ఉత్తమ్ నగర్‌లో మర్డర్‌జరిగింది. 36 ఏళ్ల బాధితుడు కరణ్ దేవ్‌ను దారుణంగా హత్య చేశారు. అతని భార్య, ఆమె లవర్ కలిసి ఆ మర్డర్ ప్లాన్ చేశారు. ఈ ఘటనకు చెందిన వివరాలను పోలీసులు వెల్లడించారు. కరణ్‌దేవ్‌ను జూలై 13వ తేదీన మతా రూప్‌రాని మాగో ఆస్పత్రికి తీసుకెళ్లారు. తన భర్తకు కరెంట్ షాక్ తగిలినట్లు భార్య సుష్మిత డాక్టర్లకు చెప్పింది. అయితే దేవ్ చనిపోయినట్లు డాక్టర్లు ధ్రుకవీరించారు. కుటుంబసభ్యులు అంగీకరించడంతో దేవ్‌కు పోస్టు మార్టమ్ నిర్వహించలేదు.కానీ అదే సమయంలో బాధితుడు కరణ్ దేవ్ సోదరుడు కునాల్ దేవ్ పోలీసులకు సుష్మితపై ఫిర్యాదు చేశాడు. తన బిల్డింగ్‌లోనే ఉంటున్న రాహుల్ దేవ్ అనే వ్యక్తితో జరిగిన వాట్సాప్ సంభాషణ వివరాలను పోలీసులకు సమర్పించాడు. దీంతో కరణ్‌దేవ్‌కు పోస్టు మార్టమ్ నిర్వహించారు. ఆ రిపోర్టులో షాకింగ్ విషయం తెలిసింది. కరెంట్ షాక్‌తోనే కరణ్‌దేవ్ చనిపోయినా.. అతని కడుపులో నిద్రమాత్రలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో అనుమానం బలపడింది. భార్య సుష్మితను అదుపులోకి తీసుకుని విచారించారు.బాధితుడి భార్య, అతని సవతి సోదరుడికి .. సుష్మితతో రిలేషన్ ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. ప్లాన్ ప్రకారమే వాళ్లు కరణ్‌దేవ్‌ను హత్య చేసినట్లు పేర్కొన్నారు. డిన్నర్‌లో కరణ్‌కు 15 స్లీపింగ్ పిల్స్ ఇచ్చినట్లు తేలింది. నిద్రమత్తులోకి వెళ్లిన తర్వాత కరణ్‌కు కరెంట్ షాక్ ఇచ్చారు. అయితే కరణ్ మర్డర్ మొత్తం ప్రమాదవశాత్తు జరిగినట్లుగా చిత్రీకరించారు. కర్వాచౌత్ పండుగకు ముందు భర్త తనను కొట్టినట్లు సుష్మిత చెప్పింది. తన భర్త ఎప్పుడూ డబ్బులు డిమాండ్ చేసేవాడని పేర్కొన్నది. దర్యాప్తు ఆధారంగా సుష్మితపై కేసు బుక్ చేశారు.

## ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఉరి వేసుకుని బీటెక్ విద్యార్థి మృతి




కోల్‌కతా: ఐఐటీ ఖరగ్‌పూంలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఏడాది జనవరి నుంచి ఆ ఇన్స్‌టిట్యూట్‌లో ఆత్మహత్య ఘటన జరగడం ఇది నాలుగోది. మెకానికల్ ఇంజినీరింగ్ చదువుతున్న రిథమ్ మొండల్ అనే విద్యార్థి తన రూమ్‌లో ఉరి వేసుకున్నాడు. క్యాంపస్‌లోని రాజేంద్ర ప్రసాద్ హాల్ అతను ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ విద్యార్థి కోల్‌కతాకు చెందినవాడు. గురువారం రాత్రి డిన్నర్ ముగిసిన తర్వాత అతను రూమ్‌కు వెళ్లాడు. అతని ప్రవర్తనలో ఎటువంటి తేడా కనిపించలేదని హాస్టల్‌లోని విద్యార్థులు పేర్కొన్నారు.ఎన్ని సార్లు తలుపు కొట్టినా అతను తీయలేదని ఐఐటీ కేజీపీ అధికారి ఒకరు తెలిపారు. హాస్టల్ సెక్యూర్టీ గార్డులు మధ్యాహ్నం 12 గంటల సమయంలో డోర్లను పగులగొట్టారు. ఆత్మహత్య చేసుకున్న స్టూడెంట్ పేరెంట్స్ కు సమాచారాన్ని చేరవేసినట్లు చెప్పారు. విద్యార్థి మృతితో క్యాంపస్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. జనవరి 12వ తేదీన ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చదువుతున్న షాన్ మాలిక్ అనే విద్యార్థి కూడా ఉరివేసుకున్నాడు. ఏప్రిల్ 20వ తేదీన ఓషియన్ ఇంజినీరింగ్ చదువుతున్న అనికేత్ వాకర్ కూడా ఉరి వేసుకున్నాడు. మే 4వత ఏదీన బీటెక్ చదువుతున్న మహమ్మద్ ఆసిఫ్ ఖామర్ అనే విద్యార్థి కూడా హాస్టల్ రూమ్‌లో మృతిచెందాడు.

# 5 యుద్ధ విమానాలను కూల్చేశారు
# రిపబ్లికన్ నేతలతో ట్రంప్ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్, భారత్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. అయితే ఆ సమయంలో అయిదు యుద్ధ విమానాలు కూలినట్లు ట్రంప్ వెల్లడించారు. రిపబ్లికన్ ప్రతినిధులతో జరిగిన డిన్నర్ భేటీలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. కానీ ఏ దేశ యుద్ధ విమానాలు కూలిపోయానన్న విషయాన్ని మాత్రం ఆయన స్పష్టం చేయలేదు. ఇది నమ్మలేరు, గాలిలోనే విమానాలను పేల్చేశారు. అయిదో నాలుగో.. నాకు తెలిసి అయిదు యుద్ధ విమానాలను కూల్చేశారని ట్రంప్ ఆ మీటింగ్‌లో అన్నారు.ట్రంప్ ఎవర్ని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేశారో స్పష్టంగా తెలియదు. కానీ ఆపరేషన్ సింధూర్ సమయంలో ఈ ఘటన జరిగి ఉంటుందన్న ఉద్దేశం పరోక్షంగా వ్యక్తం అవుతున్నది. ఏప్రిల్ 22వ తేదీన పెహల్గామ్‌లో ఉగ్రదాడి తర్వాత.. మే 7వ తేదీన ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. ఆ తర్వాత రెండు దేశాల మధ్య అతి తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.భారత్‌కు చెందిన అయిదు యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు పాకిస్థాన్ చెబుతోంది. దాంట్లో మూడు ఫ్రెంచ్ నిర్మిత రఫేల్ ఫైటర్లతో పాటు రెండు సుఖోయ్‌లు ఉన్నట్లు పేర్కొంటున్నది. భారతీయ పైలెట్లను కూడా పట్టుకున్నట్లు పాకిస్థాన్ చెబుతున్నా.. దానికి సంబంధించిన ఆధారాలను మాత్రం ఆ దేశం బహిర్గంతం చేయలేదుయుద్ధ విమానాల కూల్చివేత అంశంలో భారత్ తొలుత ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. కానీ ఇటీవల త్రివిధ దళాల అధిపతి అనిల్ చౌహాన్ మాత్రం కొన్ని వ్యాఖ్యలు చేశారు. భారతీయ వైమానికి దళానికి చెందిన యుద్ధ విమానాలను కోల్పోయినట్లు ఆయన పేర్కొన్నారు. కానీ పాకిస్థాన్ చెబుతున్నట్లు ఆరు విమానాలను కోల్పోలేదన్నారు. అయితే సంఖ్యను మాత్రం ఆయన కూడా వెల్లడించలేదు. సంఖ్య ముఖ్యం కాదు అని, ఎందుకు.. ఎలా వాటిని కూల్చేశారు, ఆ తర్వాత ఎలా తిప్పికొట్టామన్న అంశాన్ని ఆలోచించాలన్నారు.రఫేల్ యుద్ధ విమానాలను కోల్పోలేదని భారత్ మాత్రం పదేపదే స్పష్టం చేస్తున్నది. భారతీయ పైలెట్లను కూడా ఎవరూ బంధించలేదన్నది. పాకిస్థాన్ చేస్తున్న వాదనల్లో వాస్తవం లేదని రఫేల్ కంపెనీ చైర్మెన్ ఎరిక్ ట్రాపియర్ తెలిపారు. మూడు రఫేల్స్ కూల్చివేశామని పాకిస్థాన్ చెబుతున్న విషయంలో నిజం లేదని ఆయన అన్నారు. వాస్తవం బయటకు వచ్చినప్పుడు ఆ నిజం మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తుందన్నారు.భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ జరగడానికి తానే కారణమని ట్రంప్ మళ్లీ చెప్పారు. ఎన్నో యుద్ధాలను ఆపామని, అవి చాలా సీరియస్ యుద్ధాలు అని, భారత్..పాకిస్థాన్ మధ్య కూడా యుద్ధం జరిగిందని, అవి రెండూ న్యూక్లియర్ దేశాలని, కొత్త తరహా యుద్ధం జరిగిందని, ఇటీవల ఇరాన్‌లో యుద్ధాన్ని ఆపిన విషయం తెలిసిందే, అయితే అదే రీతిలో భారత్, పాక్ కూడా సమరానికి వెళ్లాయని, కానీ గొడవ పెద్దగా కాకుండా వాణిజ్యం ద్వారా యుద్ధానికి బ్రేక్ వేశామన్నారు. ట్రంప్ వ్యాఖ్యలను ఇండియా కొట్టిపారేసింది. ద్వైపాక్షికంగా ఆ సమస్యను చర్చించుకున్నట్లు భారత్ చెప్పింది.

ఆదివారం, జూలై 20, 2025

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# మాయమవుతున్న మానవ విలువలు !

మాయమవుతున్నడమ్మా..మనిషన్న వాడు అన్న చందంగా మన సమాజాం తయారయ్యింది. హత్యలు, హత్యాచారాలు,అకృత్యాలు నిత్యకృత్యం అయ్యాయి. అమ్మాయిలు కనిపిస్తే అయాచారం చేసి చంపేస్తున్నారు. కాలేజీలకు వెళ్లాలంటేనే భయంకర పరిస్థితులు ఉన్నాయి. తోటి విద్యార్థి లేదా పాఠాలు చెప్పే టీచర్లు ఎవరు కాటేస్తారో తెలియని పరిస్థితి ఉంది. అత్యాచారంతో పాటు ఏకంగా హత్యలు చేసేస్తు న్నారు. ప్రతిఘటించినా కిరాతకంగా చంపేస్తున్నారు. మృగాళ్ల రాక్షసప్రవృత్తి మితిమీరి పోతోంది. భర్తలను చంపే భార్య..భార్యలను చంపే భర్తలు..ప్రేమ పేరుతో చంపే కుర్రాళ్లు..ఒంటరిగా వెళ్ళిన అమ్మాయిని కాపుకాసి ఎత్తుకెళ్లి హత్యాచారం చేయడం వంటివన్నీ నిత్యం చూస్తున్నాం. ఉపాధ్యాయ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడే వేధింపులకు పాల్పడితే..; కళాశాలకు వెళ్లిన విద్యార్థిని విగతజీవిగా తుప్పల్లో పడి ఉంటే ... మహిళలకు ఇంకేం భద్రత ఉన్నట్లు... భర్తలను వదించుకునే భార్యల క్రమసంఖ్య పెరుగు తోంది. ప్రియుడి మోజుల చంపేవారు కొందరు....ప్రియురాలి కోసం భార్యలను వదిలించుకునే వారు మరికొందరు... ఆస్తుల పంచాయితీల్లో అన్నాతమ్ములమనే భావన పోతోంది. అన్నను తమ్ముడు చంపడమో..తమ్ముడిని అన్నను చంపడమో మామూలు విషయం అయ్యింది. మద్యానికి బానిసలై తల్లిదండ్రులను కడతేరుస్తున్నారు. తల్లులను, తండ్రులను  కడతేర్చడానికి వెనకాడడం లేదు. ఇలా దేశంలో ఎక్కడ చూసినా రోజుకు డజన్ల కొద్దీ సంఘటనలు వినాల్సి వస్తోంది. పోలీసులు అన్నా..జైలు అన్నా భయం లేకుండా పోతోంది. కొన్ని రోజులు జైలుకు వెళ్లి వద్దాంలే అన్న ధోరణి కనిపిస్తోంది. జైలుకు వెళతామన్న జ్ఞానం లేకుండా కడతేరు స్తున్నారు. ఇక అత్యార ఘటనలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ కూతరు ప్రియుడితో కలసి తల్లిని హత్య చేయించింది. వరంగల్‌లో ప్రియురాలు మోజులో పడి భార్యను నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల ఓ డెంటిస్ట్ ఆత్మహ్తాయ చేసుకుంది. ఇలా ఒకటనికాదు..వందలకొద్దీ అనేక ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో పడిపోతున్న విలువలు, పెరుగుతున్న విష సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. కోల్‌కతాలో వరుస హత్యాచార ఘటనలు..ఆందోళన కలిగించాయి. కోల్‌కత్తా లాకాలేజీ విద్యార్థినిపై సహ విద్యార్థుల



అత్యాచారం,ఐఐఎం విద్యార్థినిపై కళాశాల హాస్టల్లోనే అఘాయిత్యం జరిగాయి. బెంగాల్‌లో అధికార పార్టీకి చెందిన విద్యార్థి సంఘం నాయకులు ఈ దుర్మార్గం వెనుక ఉన్నారని వార్తలు వచ్చాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పటల్లో జూనియర్ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు గురి కావడం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. జాతీయ నేర నివారణ విభాగం గణాంకాల ప్రకారం.. దేశంలో రోజుకు 86 అత్యాచారాలు నమోదవుతున్నాయి. ఇందులో 90 శాతం దారుణాలు తెలిసిన వ్యక్తుల ద్వారానే జరుగు తుండడం గమనార్హం. బాధితుల్లో 10 శాతం మంది 18ఏళ్ల లోపు వారు కాగా, 66శాతం మంది 18-30 ఏళ్ల లోపువారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న హత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నారు. దేశంలో,రాష్ట్రంలో విద్యార్థినులపై జరుగుతున్న దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజికంగా, శాంతిభద్రతల పరంగా మన వెనుక బాటుతనాన్ని, పాలకుల నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణులను ఎత్తి చూపుతు న్నాయి. చదువుకునే చోట విద్యార్థినులకు తగిన భద్రత కరువైన సంఘటనలు ఇటీవల అనేకం వెలుగు చూశాయి. విద్యా నైపుణ్యాలను అందించి, వికాసానికి తోడ్పాడాల్సిన విద్యాలయ ప్రాంగణాలు కూడా అమ్మాయిల పట్ల అభద్రతా వలయాలుగా మారటం విచారకరం. ఒడిషాలో బిఇడి విద్యార్థిని ... తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న అధ్యాపకుడి మీద ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణం. బాధితురాలి ఆవేదనపై సంబంధిత అధికారులు, పోలీసులు తగు విధంగా స్పందించనప్పుడు - అది వేధించేవాడికి మరింత బలమవుతుంది. ధైర్యాన్ని కూడగట్టుకొని ఫిర్యాదు చేసిన బాధితురాలి ఆత్మస్థయి రాన్ని దెబ్బ తీస్తుంది.ఈ దుస్థితే భవిష్యత్తు లో ఉపాధ్యాయినిగా ఎదగాల్సిన విద్యార్థిని బలన్మరణానికి దారి తీసింది. ఫిర్యాదు చేసినప్పుడు స్పందించని కళాశాల యాజమా న్యంపైనా, అధికారుల పైనా ఒడిశాలో పెద్దఎత్తున నిరసన వ్యక్తమవు తోంది.

విద్యార్థి సంఘాలు గురువారం రాష్ట్ర బంద్ పాటించాయి. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని కళాశాలకు వెళ్లి, గండికోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించింది. ఏం జరిగిందో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులు... తమను ల్యాబ్ అసిస్టెంటు, మరో ముగ్గురు సిబ్బంది లైంగిక వేధింపులకు గురి చేస్తున్నట్టు- ఫిర్యాదు చేశారు. ఏలూరులోని స్పోర్ట్స్ అధారిటీ- ఆఫ్ ఇండియా కేంద్రంలో క్రీడాకారిణుల పట్ల కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు- గత నెలలో వచ్చిన వార్తలు సంచలనం కలిగించాయి. చదువుకున్న చోట, శిక్షణ పొందుతున్న చోట విద్యార్థినులకు రక్షణ లేకపోవటం అత్యంత విచారకరం. తమ మాట వినకుంటే భవిష్యత్తుకు నష్టం కలిగి స్తామన్న బెదిరింపులతో కొంతమంది శిక్షకులు, అధ్యాపకులు, సిబ్బంది వికృత చేష్టలకు పాల్పడడం నిత్య కృత్యంగా మారుతోంది. ఇలాంటి వాటిపై కొద్దిపాటి సమాచారం తమ దృష్టికి వచ్చినా యాజమాన్యాలూ, అధికారులూ తక్షణ చర్యలు తీసుకోవాలి. ఏ పేరుతో ఆలస్యం చేసినా అది దుర్మార్గుల దుశ్చేష్టలకు ఊతమిచ్చినట్టే అవుతుంది. అలాగే, నేర నిరూపణ చేయటంలోనూ పోలీసు యంత్రాంగం తరచూ విఫలమ వుతోంది. సంచలనం కలిగించిన ఆయేషా, రిషితేశ్వరి ఉదంతాలు రెంటిలోనూ నిందితులకు శిక్ష పడలేదు. దర్యాప్తులో చోటు- చేసుకునే వైఫల్యాలు కూడా నేర ప్రవర్తకులకు పరోక్ష ధైర్యాన్నిస్తాయి. ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే కఠిన శిక్షలు విధాల్సిందే. మరణశిక్షలకు సైతం వెనకాడరాదు. అలాగే చిన్నిప్పటి నుంచే విలువలతో కూడా పాఠ్యాం శాలు బోధించాలి. మన కుటంబ వ్యవస్థ గురించి బోధనలు జరగాలి. హితోపదే శాలకు సంబంధించిన పాఠాలు చెప్పాలి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లుగా మన పాఠ్యాంశాలను మార్చుకోవాల్సి ఉంది. ఉరుకులు పరుగుల జీవితంలో పిల్లల నడవడిని తల్లదండ్రులు పట్టించుకోవడం లేదు. మళ్లీ మన విద్యావిధానం, విలువలు, సంస్కృతి తదితర అంశాలనో బోధనగా చేర్చి మార్పునకు కృషిచేయాల్సి ఉంది. సమజాంలో టీచర్లు ముందుగా మారాలి. రాజకీయ నాయకులు, మేధావులు ఉత్తమ విద్యావిధానం కోసం పాటుపడాలి. అప్పుడే కొంతయినా మార్పు రాగలదు.



# మావోల సైద్ధాంతిక మార్పు తప్పనిసరి!

మావోయిస్టులు సాయుధ దళాల పంథామార్చుకున్నాయని వస్తున్న వార్తలలో నిజం ఎంతైనా ఉండవచ్చు! కానీ, చత్తీస్‌గఢ్‌లో సామూహిక మానవ హననం కాస్తా తగ్గుముఖం పట్టిన జాడలను బట్టి మనం నిర్ధారణకు వస్తున్నాము. ఎదురుదెబ్బ తగిలినప్పుడు ఏపార్టీనైనా తన వ్యూహాన్ని మార్చుకుంటుంది అందునా విప్లవం పార్టీ అయిన మావోయిస్టు పార్టీ అందుకు మినహాయింపు కాదు. నష్టాలు తగ్గించుకోవడానికి పిఎల్‌జిఎను నలుగురైదుగురు దళాలస్థాయికి కుదించారని, కార్యకర్తలు, నాయకులు ప్రజల్లో కలిసి జీవిస్తున్నారనేది దాని సారాంశం. ఇది మావోయిస్టు కొత్త సిద్ధాంతం ఏమీకాదు! అర్ధవలస, -అర్ధభూస్వామ్య దేశంలో మావో అనుసరించిన ప్రాథమిక వ్యూహాత్మక విధానమే అది. గెరిల్లా పోరాటం! కాకుంటే, మావోయిస్టులే విప్లవ పరిపక్వ స్టేజీలో చేయాల్సిన పిఎల్‌జిఏ ఏర్పాటు ముందే చేయడం, మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎదుర్కొనే వ్యూహం లేకపోవడం మావోయిస్టు పార్టీ నష్టాలకు ప్రధానకారణం.ఎందుకంటే ఈ పాఠం నక్సల్బరీ కాలంనుండి ఎదురవుతున్నదే కాకుంటే, గుణపాఠాలలోనే ఏదో సైద్ధాంతిక సెక్టెరియన్ ఇగో ధోరణి అడ్డువస్తున్నట్లు ఉంది. చత్తీష్‌గఢ్ పరిణామాలు చారిత్రకంగా ఒక్క మావోయిస్టు పార్టీకే కాదు విప్లవ పార్టీలకన్నింటికీ గుణపాఠమే కాల, మాన పరిస్థితులు మార్చ్బిజానికి ప్రధానాంశమే! ఒక అర్ధశతాబ్ద కాలం కఠోర విప్లవదీక్షకు అంకితమై, వ్యవస్థ మార్పునకు సంకేతం అవుతారనుకున్న సిపిఐ (మావోయిస్టు) పార్టీ కేంద్ర కార్యదర్శి నంబాల కేశవరావు తదితరుల మరణం విప్లవోద్యమం కార్యకర్తలకు, అభిమానులకు షాకింగ్ అంశమే ఇప్పుడున్న వ్యవస్థలో సామాజికంగా, రాజకీయంగా మౌలిక మార్పు కోరుకునే ప్రజలకు ఇది అశ నిపాతం లాంటి సంకేతమే! 1970 దశకంలో 200 మందికిపైగా కార్యకర్తలను కోల్పోయిన శ్రీకాకుళం ఉద్యమం తర్వాత ఆ స్థాయిలో పెద్ద సంఖ్యలో విప్లవోద్యమం కార్యకర్తలను నష్టపోయిన సంఘటన తిరిగి దండకారణ్యం లోనే జరిగింది.ఇప్పటి వరకు చత్తీస్‌గఢ్ కేంద్రంగా కొనసాగుతున్న ఆపరేషన్ 'కగార్'లో దండకారణ్యంలో ఇప్పటివరకు 500పైగానే మావోయిస్టు పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులైన గిరిజనులను ఎన్‌కౌంటర్ పేరుతో చంపివేయబడ్డారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పైకి ప్రకటించకుండానే శ్రీకాకుళం అడవులను రక్తసిక్తం చేస్తే! ఇప్పటి కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలు హొంమంత్రి అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోడీ మావోయిస్టులను మట్టుపెడతామనే బహిరంగ ప్రకటన తో మార్చి 2026 తేదీని కూడా డెడ్‌లైన్ కూడా ప్రకటించి దండకారణ్యంలో ఒక రకంగా మావోయిస్టుల ఏరివేత వేటను కొనసాగిస్తున్నారని చెప్పక తప్పదు రాజ్యాంగం ప్రతిపాదించిన జీవించే హక్కును కూడా కాలరాస్తున్నారని హక్కుల సంఘాలు మొత్తుకుంటున్నా, కమ్యూనిస్టు పార్టీ లు ఉమ్మడిగా తెలుగు రాష్ట్రాలలో ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకున్నట్లు లేదు.తాజా పరిస్థితిలోఅనేక మంది గిరిజనులు చనిపోతున్నారు! కనుక కేంద్రం తో చర్చలు జరుపుతామని ఒక అడుగు వెనక్కు వేసి నక్సలైట్లు ప్రకటించినా కేంద్రం తన పట్టు సడలించకుండా మావోయిస్టు పార్టీని వెంటాడి, వేటాడి చంపుతున్నది .

# జిలేబీ, సమోసాలపై హెచ్చరికలా!

ఆరోగ్యకరమైన ఆహారం అలవాట్ల వల్లెనే జీవనశైలి చక్కగా సాగుతుంది. తీసుకున్న ఆహారంలో అత్యధిక మోతాదులో నూనెలు, చక్కెర, వినియోగిస్తుండటంతో అనేక రకాల వ్యాధులు దాపురిస్తున్నాయి. ముఖ్యంగా స్థూలకాయం, మధుమేహం, అధిక రక్తపోటు, హృద్రోగాలు సంక్రమించడానికి అతిగా వేపుళ్ళ, చక్కెర, నూనెవంటకాలు, ఉప్పు కారంతో నిండిన స్నాక్స్ వంటివి కారణమవుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఇలాంటి ఆహార, పానీయాలు తీసుకోవడం మానకుంటే దేశంలో 44 కోట్ల మంది స్థూలకాయులుగా మారిపోతారని లాన్సెట్ జర్నల్ నివేదిక ఇటీవలనే హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అనారోగ్యకర ఆహారపు అలవాట్లపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం కూడా కొన్ని లక్షాలని అమలు చేయడానికి సిద్ధమవుతోంది.ఇదే లక్షంతో నాగపూర్ ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) క్యాంపస్‌లో ఏయే ఆహార పదార్థాలను తీసుకుంటే ఎలాంటి వ్యాధులు వస్తాయో హెచ్చరిస్తూ భారీ పోస్టర్లు, బోర్డులు ప్రదర్శించడానికి సన్నాహాలు మొదలయ్యాయి. సమోసా, జెలేబీ, వడాపావ్, లడ్డూలు తదితర సంప్రదాయ వంటకాలతోపాటు చిరుతిళ్లవల్ల తలెత్తే అనారోగ్య సమస్యల గురించి వివిధ మార్గాల ద్వారా హెచ్చరికలు ముమ్మరంగా ప్రచారం చేయాలని కేంద్ర ఆరోగ్యశాఖ అన్ని ప్రభుత్వశాఖలు, విభాగాలకు ఆదేశాలిచ్చింది. ఈ శాఖ కార్యదర్శి శ్రీవాత్సవ జూన్ 21న వివిధ శాఖలకు లేఖలు రాశారు. మొదట ప్రయోగాత్మకంగా నాగపూర్ ఎయిమ్స్ నుంచి ఈ కేంపైన్ ప్రారంభమవుతుంది. ఈ విధమైన చొరవ రెండు నెలల క్రితం సిబిఎస్ఇ చేపట్టింది. సిబిఎస్ఇ తన అనుబంధ స్కూళ్లు అన్నిటికీ చక్కెర తక్కువగా ఉండే ఆహార పదార్థాలు పిల్లలు తీసుకునే విధంగా సూచనలతో సుగర్‌బోర్డులు ప్రదర్శించాలని ఆదేశించింది. చక్కెర అధిక శాతం వినియోగించడం వల్ల 2005 2021 మధ్యకాలంలో పురుషుల్లో 15% నుంచి 24% అలాగే మహిళల్లో 12% నుంచి 23% ఊబకాయం పెరిగిందని ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్ డేటా వెల్లడించింది. దేశంలోని స్నాక్స్‌లో చక్కెర, నూనె ఏమోతాదులో వాడుతుంటారో స్పష్టం కానప్పటికీ, వీటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో హెచ్చరికల అవసరం ఎంతైనా ఉంది. పొగాకు ఉత్పత్తులపై ఏ విధంగా హెచ్చరికలు ప్రదర్శిస్తున్నారో అదే విధంగా స్నాక్స్‌పై కూడా హెచ్చరికలు అమలు చేయడం తప్పనిసరి.అయితే



జిలేబీ, సమోసా తదితర వంటకాల్లో నూనె, చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటున్నాయని, సిగరెట్ ప్యాకెట్లపై పెట్టిన హెచ్చరిక బోర్డుల్లాగే ప్రజలకు అవగాహన కల్పించేందుకు బోర్డులు ఏర్పాటు చేయాలని కేంద్రం ఆదేశించినట్టు వచ్చిన వార్తలను కేంద్రం కొట్టిపారేసింది. సాధారణ ఆరోగ్య సలహా మాత్రమే జారీచేశామని సంబంధిత వంటకాల పేర్లను ప్రస్తావించలేదని స్పష్టం చేసింది. అయితే ఆరోగ్య నిపుణులు చెబుతున్న ప్రకారం జిలేబీ, సమోసా, లడ్డూల్లో అధిక మొత్తంలో నూనె, చక్కెర స్థాయిలు ఉండటం వాస్తవమే. వీటిని మోతాదుకు మించి తీసుకుంటే అనారోగ్యానికి దారితీసే అవకాశాలు ఉన్నాయి. ఉదాహరణకు ఒక గులాబ్ జామ్‌లో దాదాపు నాలుగైదు టీస్పూన్‌ల చక్కెర ఉంటుంది. అదే ఒక సమోసాలో 11 నుంచి 12 గ్రాముల ఆయిల్ ఉంటుందని అంచనా.ఇలాంటి ఆహార పదార్థాలు రోజూ తింటే ఊబకాయం, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ వీటిపై నిషేధం విధించాలన్న ఆలోచన ప్రభుత్వాలకు లేదు. కానీ వీటి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. స్నాక్స్‌పై ఆరోగ్యమంత్రిత్వశాఖ ఇప్పుడు కళ్లుతెరిచి హెచ్చరికలు జారీ చేయడం విస్మయం కలిగిస్తోంది. ఎందుకంటే అనారోగ్యకర ఆహార ప్యాకేజీలపై ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలన్న సంగతే గత కొన్నేళ్లుగా పట్టించుకోవడం లేదు. ఈ ప్యాకేజీల మార్కెట్‌ను క్రమబద్ధీకరించడం కానీ, ప్రకటనలను నివారించడం కానీ ఏవీ జరగడం లేదు. కొవ్వు, చక్కెర, ఉప్పు అత్యధిక స్థాయిలో ఉండే ఆహార పదార్థాల ప్యాకేజీలపై విదేశాల్లో అదనపు పన్నులు విధిస్తూ వినియోగాన్ని తగ్గించ గలుగుతున్నారు.డయాబెటిస్, గుండె జబ్బులు, క్యాన్సర్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు, రక్తపోటు వంటి కామన్ నాన్‌కమ్యూనికబుల్ వ్యాధుల నివారణకు, నియంత్రణకు జాతీయ కార్యాచరణ ప్రణాళిక అమలు చేసినట్టుగానే ఫుడ్‌సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) నిబంధనలు కూడా సవరించవలసి ఉంది. ఈమేరకు ఫుడ్ ప్యాకెట్ల కవర్‌పై లేబుళ్లపై ఆయా పదార్థాల పోషక విలువల శాతం వివరిస్తూ హెచ్చరికలు ముద్రించవలసి ఉంది. ఎఫ్ఎస్ఎస్ఎఐ (ప్యాకేజింగ్ అండ్ లేబెల్లింగ్) రెగ్యులేషన్ 2020 లో సవరణలు జరిగాయి. సుప్రీం కోర్టు కూడా ఈఫుడ్ ప్యాకెట్లపై లేబిళ్లు ప్రచురించాలని కూడా ఆదేశించింది. హెచ్ఎఫ్ఎస్-ఎస్ (హైలెవెల్స్ ఆఫ్ ఫ్యాట్, సుగర్, అండ్ సాల్ట్) ఫుడ్ అండ్ బెవరేజి ఉత్పత్తులపై లేబిళ్లు ముద్రించాలని, అందులో హెచ్చరికలు సూచించాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.హెచ్ఎఫ్ఎస్ఎస్ అంటే అత్యధిక స్థాయిల్లో కొవ్వు, చక్కెర, ఉప్పు ఉన్నాయని నిర్వచించాల్సి ఉంది.

# పెద్ద షాపూర్ లో ఘనంగా మహిళా వారోత్సవాలు: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా వడ్డీ లేని రుణాలు అందజేత

**శంషాబాద్, జూలై 19):** శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామంలోని ఎస్వీఆర్ గార్డెన్స్‌లో మహిళా వారోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సమాఖ్య సంఘాలకు వడ్డీ లేని రుణాలు, పావలా వడ్డీ కింద మొత్తం రూ. 340 కోట్ల రూపాయలు మంజూరు చేయగా, అందులో శంషాబాద్ మండలానికి కేటాయించిన రూ. 90 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మండల అభివృద్ధి అధికారులతో కలిసి మహిళా సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో భాగంగానే వడ్డీ లేని రుణాలను అందించి వారి వ్యాపారాలు, స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. ఈ నిధులను సద్వినియోగం చేసుకొని మహిళలు మరింతగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో



అడిషనల్ డి.ఆర్.డి.ఓ. జోజప్ప, డి.పి.ఎం. జయశ్రీ, మండల స్పెషల్ ఆఫీసర్ ఉల్లాస్, ఎం.పి.డి.ఓ. మున్ని, స్థానిక ప్రజాప్రతినిధులు మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్, మండల పార్టీ సీనియర్ నాయకులు చంద్రా రెడ్డి, కో-ఆపరేటివ్ చైర్మన్ లు శ్రావణ్ కుమార్ గౌడ్, దవణాకర్ గౌడ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనె గౌని శ్రీకాంత్ గౌడ్, మహేందర్ ముదిరాజ్,



కోటేశ్వర్ గౌడ్, గుడాల కృష్ణయ్య గౌడ్ , కొడావత్ రవీందర్ నాయక్, సతీష్ యాదవ్, రమేష్ యాదవ్, ఉదయ్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో మహిళా సమైక్య సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే అభివృద్ధి సాధ్యం

**రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి.**

**నారాయణపేట జిల్లా /:** మహిళలు ఆర్థికంగా ఎదిగితే జిల్లా, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మన దేశానికి భారత మాత అని పేరుందని, రాష్ట్రానికి తెలుగు తల్లి ఉందని, అన్ని నదులు కూడా మహిళల పేర్లతోనే ఉన్నాయని మహిళకు అంత శక్తి ఉందని ఆయన చెప్పారు. శనివారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో మక్తల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించిన మహిళా సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక డైరీ డెవలప్మెంట్ క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డా వాకిటి శ్రీహరి, నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మంత్రికి మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ మక్తల్ నియోజకవర్గంలోని అమరచింత, నర్వ, ఉట్కూర్ మండలాల్లోని మహిళా సమాఖ్య సంఘాలకు 1,08,00,000/-(ఒక్కకోటి ఎనిమిది లక్షల రూపాయలు)లతో ప్రభుత్వం అందించిన 3 ఇందిరా మహిళా శక్తి ఆర్టీసీ బస్సులను, 10 లక్షల వ్యయం గల సంచార చేపల విక్రయ కేంద్ర వ్యాన్ ను ప్రారంభించారు.. అనంతరం ఇందిరా మహిళా శక్తి సంబరాలలో మంత్రి, కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ముందుగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళల ప్రగతికి పెద్దపీట వేసిందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రారంభమైన పావలా వడ్డీ పథకాలు నేడు మళ్ళీ ఇందిరమ్మ రాజ్యంలోని రేవంత్ ప్రభుత్వంలో మళ్ళీ అమలు అవుతున్నాయని చెప్పారు. మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణంతో పాటు బస్సులకు వారినే యజమానులను చేస్తున్నామన్నారు. ఒకప్పుడు ఒక మహిళ హైదరాబాద్ వెళ్ళి రావాలంటే 700 బస్సు ఛార్జీలు అయ్యేవని, కానీ ఇప్పుడు 7 పైసల ఖర్చు లేకుండా వెళ్లి రావచ్చున్నారు. మహిళల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తున్నామన్నారు. ఉచిత కరెంటు పథకం కింద మక్తల్ నియోజకవర్గంలో నెలకు రూ.72 లక్షలు చెల్లించడం జరుగుతుందని చెప్పారు. కళ్యాణ



అందుకే 200 కోట్లతో 24 ఎకరాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మక్తల్ లో నిర్మిస్తామన్నారు. ఇందిరా మహిళా క్యాంటీన్ ల పేరుతో మహిళా సంఘాల ద్వారా క్యాంటీన్ లను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ప్రభుత్వం 2845 మహిళా సంఘాలకు 2023-24మరియు2024-25 సంవత్సరంలో వడ్డీలేని 8,28,31,000/- రుణాలను అందించిందని మంత్రి వెల్లడిం చారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇంద్ర మహిళా శక్తి పేరిట 119 నియోజకవర్గాలలో సంబరాలు చేస్తున్నారని, ఇప్పుడు మక్తల్ లో ఇంత ఘనంగా సంబరాలు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. మహిళా శక్తి లో భాగంగా జిల్లా





లక్ష్మి షాదీముబాకర్ ఆర్థిక సహాయాన్ని కూడా మహిళల పేరిటనే ఇస్తున్నామన్నారు. గతంలో ఏడాదికి ఒకసారి కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇస్తే ఇప్పుడు మూడు నెలలకు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ అంటూ ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, తాము నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను 175 కోట్లతో పార్టీలకు అతీతంగా, ఎక్కడా అవినీతికి తావు లేకుండా నిర్మించి ఇస్తున్నామన్నారు. మక్తల్ఓ నియోజకవర్గంలో 12 వేల ఇందిరమ్మ ఇండ్లు అవసరమని, కానీ మొదటి విడతగా 3500 ఇస్తూ, 8 ట్రిప్పుల ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తున్నామ న్నారు. గత ప్రభుత్వం మహిళలను వంటింటి కుందేళ్లుగా చేయాలనుకున్నదని,కానీ తమ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరు లను చేయాలని సంకల్పం తీసుకున్నదని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బాగుంటే ఊరు, కుటుంబాలు, గ్రామాలు బాగుంటా యన్నారు. తమ పిల్లల కు మంచి చదువులు చెప్పించేందుకు తల్లులు తాపత్రయ పడతారని,

కేంద్రంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశామని, త్వరలో జిల్లాలోని అన్ని మండలాలలో పెట్రోల్ బంక్ ల ఏర్పాటుకు చేసేందుకు మంత్రి సూచించినట్లు ఆమె తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే జిల్లా కూడా అభివృద్ధి చెందు తుందని చెప్పారు. అనంతరం ఆత్మకూర్, మక్తల్ మండలాల మహిళా సమాఖ్య సంఘాలకు ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ ల కోసం 6,00,00,000/-(ఆరుకోట్ల రూపాయ లు) చెక్కును కలెక్టర్ తో కలిసి అందజేశారు. ప్రమాద భీమా చెక్కులను, మినీ గోదాముల చెక్కులను, లోన్ భీమా చెక్కులను మహిళా సమాఖ్య సంఘాలకు అందించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ మొగులప్ప, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, కార్యదర్శి, కోశాధికారి, జిల్లాలోనీ అన్ని మండల సమాఖ్యల అధ్యక్ష కార్యదర్శులు,డిపిఎం,సిసిలు,మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు, అధికారులు, అనదికారులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్దే కూటమి ప్రభుత్వం ధ్యేయం : మట్టపర్రు సర్పంచి డి. శ్రీను

**పోడూరు మండలం మట్టపర్రులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం**
**టిడిపి గ్రామ అధ్యక్షుడు హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వెంకట్రావుతో కలిసి ఇంటింటా ప్రచారం**
**కూటమి ప్రభుత్వం భేష్ అంటున్న గ్రామస్తులు**

**పోడూరు, జూలై -19 :** పేదల అభివృద్ధి కూటమి ప్రభుత్వ చేయమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రచారంజికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని మట్టపరు గ్రామ సర్పంచి దొమ్మేటి శ్రీను అన్నారు. కోడూరు మండలం మట్టపరులు శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏడాది కాలం పాటు ప్రజలకు



అందించిన సంక్షేమ పథకాలు సంబంధించి కరపత్రాలను టిడిపి గ్రామ అధ్యక్షుడు కేత హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎల్లవెల్లి వెంకట్రావు, అతని నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందించి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచి దొమ్మేటి శ్రీను మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులను చేపట్టి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కృషి చేయడం శుభ పరిణామం అన్నారు. పేద ప్రజలను సంపన్నులుగా చేసేందుకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంతో పాటు పి. ఫోర్ కార్యచరణ చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పొట్టలో అసౌకర్యంగా ఉండి విరేచనాలు అవుతున్నాయా..?

వర్షాకాలంలో సహజంగానే మనకు జీర్ణ సమస్యలు అధికంగా వస్తుంటాయి. ఇందుకు అనేకే కారణాలు ఉంటాయి. ఎక్కువగా కలుషిత ఆహారం తినడం లేదా నీళ్లను తాగడం వల్ల మనకు పొట్టలో అసౌకర్యం ఏర్పడుతుంది. కొందరికి విరేచనాలు ఎడతెరిపి లేకుండా అవుతూనే ఉంటాయి. అయితే ఇందుకు ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. మన వంట ఇంట్లో ఉండే పదార్థాలతోనే అత్యంత సహజసిద్ధంగా ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. ఈ పదార్థాలను ఉపయోగిస్తే పొట్టలో ఏర్పడే అసౌకర్యం తొలగిపోవడమే కాదు విరేచనాలు కూడా ఆగిపోతాయి. అలాగే ఇతర జీర్ణ సమస్యల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఇక ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.అల్లం..అల్లంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి జీర్ణాశయ గోడలను ప్రశాంతంగా ఉండేలా చేస్తాయి.దీంతో పొట్టలో ఏర్పడే అసౌకర్యం తగ్గిపోతుంది. అలాగే వికారం, వాంతికి వచ్చినట్లు ఉండడం వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. అల్లాన్ని తీసుకుంటే జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. చిన్న అల్లం ముక్కను 2 కప్పుల నీటిలో వేసి ఒక కప్పు నీరు అయ్యే వరకు మరిగించాలి. అనంతరం ఆ నీళ్లను వడకట్టి గోరు వెచ్చగా ఉండగానే అందులో కాస్త తేనె కలిపి తాగేయాలి. ఇలా రోజుకు 2 సార్లు తాగితే మంచి ఫలితం ఉంటుంది. అలాగే చిన్న అల్లం ముక్కను నోట్లో వేసుకుని నేరుగా అలాగే నమిలి తినవచ్చు. భోజనానికి ముందు 1 టీస్పూన్ అల్లం రసం సేవిస్తున్నా కూడా ఫలితం ఉంటుంది. జీర్ణ సమస్యలను తగ్గించడంలో అల్లం అద్భుతంగా పనిచేస్తుంది.పుదీనా ఆకులు..పుదీనా ఆకుల్లో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి.ఇవి జీర్ణాశయ గోడలను ప్రశాంతంగా ఉండేలా చేస్తాయి.దీంతో పొట్టలో ఏర్పడే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. గ్యాస్ బయటకు వెళ్లిపో తుంది. వికారం తగ్గుతుంది. కొన్ని పుదీనా ఆకులను నోట్లో వేసుకుని నమిలి మింగవచ్చు. లేదా పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఇలా రోజుకు 2 నుంచి 3 సార్లు చేస్తుంటే ఫలితం ఉంటుంది.అన్ని రకాల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అలాగే జీలకర్ర కూడా ఈ సమస్యలకు అద్భుతం గానే పనిచేస్తుంది.ఇందులో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అందు వల్ల జీలకర్రను తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్ తగ్గిపోతా యి. జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. జీలకర్రను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో రోజుకు 2 సార్లు తాగుతుండాలి.లేదా ఒక గ్లాస్ మజ్జిగలో కొద్దిగా జీలకర్ర పొడి వేసి కలిపి తాగుతున్నా కూడా ప్రయోజనం ఉంటుంది.

# అంగరంగ వైభావంగా ఘనంగా శ్రీ మైసమ్మ శ్రీ పోచమ్మ అమ్మవార్ల బోనాల పండుగ

**షాద్ నగర్ జులై 19:** రంగా రెడ్డి జిల్లా కొందుర్గు మండలం చెక్కలోని గూడ గ్రామంలో మైసమ్మ పోచమ్మ బోనాల పండుగను పురస్కరించుకొని, ఎంతో భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. గ్రమంలో మహిళలు సంప్రదాయ దుస్తుల్లో తలపై బోనాలను ఎత్తుకొని, వాటిని వేపకొమ్మలతో అలంకరించి, ఊరేగింపుగా బయలు దేరారు. ఊరేగింపులో ముందుగా మహిళలు నడుచుకుంటూ ముందుకు



సాగగా, వెనుక వున్న మహిళలు డప్పుల చప్పుళ్ల మధ్య బోనాలతో నడుస్తూ భక్తిస్థాయిలో అమ్మవారిని ఆరాధించారు. ఇంటింటి మహిళలు బయటకు వచ్చి, బోనం తీసుకెళ్తున్న మహిళల కాళ్లకు నీళ్లు పారబోసి, దండం పెట్టుకుంటూ, తమ భక్తిభిమానాన్ని చాటుకున్నారు. ఈ గొప్ప ఉత్సవం చివరగా మైసమ్మ పోచమ్మ ఆలయం వద్ద ముగిసింది. అక్కడ భక్తులు తమ తమ బోనాలను సమర్పిస్తూ మమ్ము చల్లగా చూడమ్మా%॰% మా ఇంట్లో సంతోషం కురిపించమ్మా" అంటూ అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం సజావుగా, శాంతియుతంగా ముగియడంతో, గ్రామ వాసులంతా ఆనందంతో పాటు ఆధ్యాత్మిక తృప్తిని పొందారు. గ్రామీణ సాంప్రదాయం, మహిళల భక్తి, ఆచార సంప్రదాయాల సమ్మేళనంగా సాగిన ఈ బోనాల పండుగ, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జంట జలాశయాలకు భారీగా వరద: హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌లకు పెరుగుతున్న నీటిమట్టాలు





**రాజేంద్రనగర్ జులై 19):** రంగారెడ్డి జిల్లాలోని జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, గాండిపేట (ఉస్మాన్‌సాగర్) క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ రెండు జలాశయాలకు గణనీయమైన వరద వచ్చి చేరుతోంది. దీంతో నీటిమట్టాలు క్రమంగా పెరుగుతున్నాయి. ఉస్మాన్‌సాగర్ (గాండిపేట) ప్రస్తుత పరిస్థితి: ఉస్మాన్‌సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) 1790 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 1782.60 అడుగులకు చేరింది. జలాశయానికి 1250 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది.

హిమాయత్‌సాగర్ ప్రస్తుత పరిస్థితి:హిమాయత్‌సాగర్ నీటిమట్టం నిన్నటి 1757.90 అడుగుల నుండి నేడు 1758.80 అడుగులకు పెరిగింది. ఈ జలాశయానికి కూడా భారీగా 1600 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతున్నందున, జలాశయాల్లోకి వచ్చే వరద మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# మన వపద్బాంధవులు ఫౌండేషన్



**నల్గొండ :** వెంకటాద్రి పాలెం గ్రామపంచాయతీ పరిధిలో దుర్గా నగర్ అంగన్వాడి కేంద్రంలో ఆయాగా పనిచేస్తున్న జ్ఞాన సుందరి ప్రమాదవశాత్తు జారిపోవడంతో కాలు విరిగి మంచానికే పరిమితమై విధులకు హాజరు కాక జీతం డబ్బులు రాక ఇబ్బంది పడుతున్నారని ఆ కుటుంబానికి సహాయం కావాలని స్థానిక టీచర్లు గడ్డం కవిత నసీమా సుల్తానా ద్వారా ఆపద్బాంధవులు ఫౌండేషన్ సభ్యులకు తెలియజేయడం జరిగింది విషయం తెలుసుకున్న ఫౌండేషన్ సభ్యులు సబ్ ఇన్స్పెక్టర్ సైదులు గౌడ్ జర్నలిస్ట్ ఆరిఫ్ డాక్టర్ కుమార్ మరియు ఆపద్బాంధవుడు ఫౌండేషన్ సభ్యులందరి తరపున ఆ కుటుంబానికి సహాయం అందించడం జరిగింది. బియ్యం నిత్యవసర సరుకులు నడవడానికి వాకర్ ఇప్పించడం జరిగింది అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ సైదులు గౌడ్ బృందం స్థానిక అంగన్వాడి సెంటర్లను సందర్శించి టీచర్ల ద్వారా కొన్ని అవసరాలు ఉన్నట్లు గుర్తించారు అనంతరం పిల్లలకు కావాల్సిన కొన్ని ఆట వస్తువులు కుర్చీలు తెలుసుకొని వాటిని త్వరలో దాతల ద్వారా అందిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సైదులు గౌడ్ జర్నలిస్ట్ ఆరిఫ్ డాక్టర్ వెంకట్ కుమార్ అఫ్రోజ్ భాస్కర్ అంగన్వాడి టీచర్లు నసీమా కవిత షబానా తదితరులు పాల్గొన్నారు.

# రోజూ గుప్పెడు నలుపు రంగు కిస్మిస్‌లను నీటిలో నానబెట్టి తినాలి.. ఎందుకంటే..?

కిస్మిస్‌లు.. వీటినే ఎండు ద్రాక్ష అని కూడా అంటారు. ద్రాక్షలను ఎండబెట్టి వీటిని తయారు చేస్తారు. కిస్మిస్‌లను ఎక్కువగా తీపి వంటకాల్లో వేస్తుంటారు. అయితే కిస్మిస్‌లలో అనేక రకాలు ఉంటాయి. వాటిల్లో నలుపు రంగు కిస్మిస్‌లు కూడా ఒకటి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో పోషకాలు అధికంగా ఉంటాయి. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు పొందవచ్చు. ఈ కిస్మిస్‌లను 100 గ్రాముల మోతాదులో తింటే సుమారుగా 300 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 80 గ్రాములు, ఫైబర్ 7 గ్రాములు, ప్రోటీన్లు 3 గ్రాములు లభిస్తాయి. కొవ్వులు అసలే ఉండవు. విటమిన్లు బి1, బి2, బి3, బి6, బి9లతోపాటు విటమిన్ సి అధికంగా లభిస్తుంది. అలాగే ఈ కిస్మిస్‌లలో ఐరన్, పొటాషియం, క్యాల్షియం, మెగ్నిషియం, మాంగనీస్, కాపర్, బోరాన్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే పోషకాలు లభిస్తాయి. పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు.రక్తహీనత సమస్యకు..నలుపు రంగు కిస్మిస్‌లలో ఐరన్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరుగు తుంది. హిమోగ్లోబిన్ తయారవుతుంది. ఈ కిస్మిస్‌లలో ఉండే విటమిన్ సి వల్ల శరీరం ఐరన్‌ను మరింత మెరుగ్గా శోషించుకుంటుంది. అలాగే కాపర్ కూడా లభిస్తుంది. దీంతో ఎర్ర రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. రక్తం తయారవుతుంది. రక్తహీనత సమస్య నుంచి బయట పడవచ్చు. నీరసం, అలసట తగ్గుతాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ముఖ్యంగా సార్బిటాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. అందువల్ల ఈ కిస్మిస్‌లను తింటే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీని వల్ల జీర్ణ శక్తి పెరుగుతుంది .ఎముకల ఆరోగ్యానికి..నలుపు రంగు కిస్మిస్‌లలో క్యాల్షియం, బోరాన్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచుతాయి. ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉండే లా చేస్తా యి.మనం తిన్న ఆహారంలో ఉండే క్యాల్షియంను శరీరం మరింత మెరుగ్గా శోషించు కుంటుంది దీంతో ఎముకలు బలంగా తయారవుతాయి. వృద్ధాప్యంలో వచ్చే ఆస్టియో పోరోసిస్ సమస్య రాకుండా అడ్డుకోవచ్చు.మెనోపాజ్ దాటిన మహిళల్లో ఎముకలు బలహీనంగా మారకుండా ఉంటాయి. నలుపు రంగు కిస్మిస్‌లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో సోడియం స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి.

## ప్లాస్టిక్ రహిత బ్యాగుల తయారీలో వరల్డ్ రికార్డ్ సాధిస్తాం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రకటన





**అనంతపురం** :నగరంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి మున్సిపల్, మెప్మా సిబ్బందితో కలసి నగరంలో ర్యాలీనిర్వహించారు సే నో టూ ప్లాస్టిక్ బ్యాగ్ అనే నినాదంతో ర్యాలీ.పాతూరు గాంధీ విగ్రహం వద్ద స్వచ్ఛ నగరం కోసం పని చేస్తామంటూ ప్రతిజ్ఞచేశారు ప్లాస్టిక్ రహిత బ్యాగ్ ల కేంద్రం ప్రారంబించారు మున్సిపల్ మెప్మా ఆధ్వర్యంలో కేంద్రం ఏర్పాటునగర వాసులకు ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో ఏవి ఉపయోగించాలన్న దానిపై అవగాహన ఉండాలని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఉచితంగా ప్లాస్టిక్ రహిత బ్యాగ్ ల పంపిణీచేశారు నగరంలో 95శాతం ప్లాస్టిక్ ను నిర్మూలించాం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చడమే తమ లక్ష్యమన్న ఎమ్మెల్యేఅన్నారు మెప్మా ఆధ్వర్యంలో పాత చీరలతో బ్యాగులు తయారీ చేస్తున్నారుప్లాస్టిక్ బ్యాగుల స్థానంలో ఇవి రీ యూజబుల్ గా ఉంటాయని ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కేసులు నమోదు చేయడానికి కూడా వెనుకాడమని వారం రోజుల్లో భారీ స్థాయిలో ప్లాస్టిక్ రహిత బ్యాగుల తయారీ చేస్తున్నమని ఇది వరల్డ్ రికార్డ్ గా నమోదవుతుందని ఆశిస్తున్నామన్నారు ఎమ్మెల్యే దగ్గుపాటి

## ఆంధ్ర రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన చింతలపూడి నియోజకవర్గం నాయకులు నందిగం సీతారామ తిలక్( బాబి)

**ఏలూరు జిల్లా**

: ఆంధ్ర రాష్ట్ర వ్యవసాయం, సహకారం మార్కెటింగ్ మంత్రిని వర్యులు కింజరపు అచ్చన్నాయుడు గారిని మర్యాద పూర్వకంగా కలిసిన చింతలపూడి నియోజకవర్గం నాయకులు నందిగం సీతారామ తిలక్ (బాబీ)



## చింతలపూడిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా ప్లాస్టిక్ నిషేధించడం పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రోషన్ కుమార్






**ఏలూరు జిల్లా** :చింతలపూడి పట్టణంలో శాసనసభ్యుల వారి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు, హాయిగ్రీవా మరియు భాష్యం పాఠశాలల విద్యార్థులు పాల్గొని ప్లాస్టిక్ వినియోగానికి స్వస్థ పలికి పకృతిని కాపాడాలని భవిష్యత్తు,భావితరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలని స్లోగాన్స్ ఇచ్చారు, అందరూ కలిసి ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించాలని ప్రతిజ్ఞ చేశారు, శాసనసభ్యులు మాట్లాడుతూ.. ప్లాస్టిక్ నిషేధించడానికి అందరూ ముందుకు రావాలి అలాగే నారసంచులను ప్లాస్టిక్ బ్యాగ్స్ బదులు వాడాలని చెప్పింరు, షాపుల్లో ఎవరూ కూడా ప్లాస్టిక్ బ్యాగ్స్ ఉపయోగించరాదు అని అందరికీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ అడప. రాంబాబు తో పాటు కూటమి నాయకులు, చిట్లూరి ధర్మరాజు రాజారెడ్డి ఇసుక శ్రీను పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు తాటి అప్పారావు శేషగిరిరావు.బిజెపి మండల బిజెపి పట్టణ అధ్యక్షులు కుమారి కార్యకర్తలు, విద్యార్థులు,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు

## వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కొఠారి రామ్మోహన్రావు అన్నయ మృతికి చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ కంభం విజయరాజు వైసీపీ నాయకులు నివాళులు అర్పించారు







**ఏలూరు జిల్లా** : నియోజకవర్గం,లింగపాలెం మండలం వైస్సార్సీపీ మాజీ మండల పార్టీ ప్రెసిడెంట్ కొఠారి మోహన్ అన్నయ్య కొఠారి రఘు బాబు శనివారం తెల్లవారుజామున మణిపాల్ హాస్పిటల్ లో మృతి చెందగా వారి స్వగ్రహం టి సి హెచ్ ఆర్ పాలెం లో పార్థివ దేహానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగా సందీప్, నియోజ కవర్గ ఇంచార్జ్ కంభం విజయరాజు , వైస్ ఎంపీపీ మట్టా సురేష్ బాబు, సీనియర్ నాయకులు ముసునూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు అనపనేని శాంతా రావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కీసరి తులసీ రెడ్డి కలరాయన గూడెం సర్పంచ్ చల్లగుళ్ళ రవిబాబు పార్టీలకతీతంగా వివిధ పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.

## పనిలో గాయపడిన ఉపాధి శ్రామికుడు



**అల్లూరి జిల్లా** : అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం, నాయుడు పాకల గ్రామంలో, తెడ్లపు మని రాజు అనే ఉపాధి శ్రామికుడు, నూ కన్న, చెరువు వద్ద గట్టుమీద తుప్పలు నరుకుతుండగా కత్తి జారి కాలికి తెగడంతో ఆయన నడవలేని పరిస్థితిలో తోటి ఉపాధి శ్రామికుల సాయంతో బైకు మీద ఆసుపత్రికి తీసుకుని వెళ్లి చికిత్స చేయించినారు. కత్తి దిగిన కాలికి 11 కుట్లు పడటంతో ఆ ఉపాధి స్రామికుడు నడవలేని పరిస్థితి అయ్యింది. దీనిపై ఆ శ్రామికుడికి ఉపాధి హామీ అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరడమైనది.

# చందమామపై నాటి ఓ చిన్న అడుగు, నేటి అంతరిక్ష ఆవిష్కరణలకు ఓ భారీ ముందడుగు

### (20 జూలై "అంతర్జాతీయ చందమామ దినోత్సవం" సందర్భంగా)

అమెరికాకు చెందిన నాసా (నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్) సాధించిన అద్భుత విజయ చరిత్రగా 20 జూలై 1969 నిలుస్తున్నది. ఇదే రోజు నాసా ప్రయోగించిన "అపోలో 11" అంతరిక్ష నౌకలో "నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్" చందమామ ఉపరితలంపై తొలి మానవ కాలు మోపడం జరిగింది. ఈ అపూర్వ ఘటనకు గుర్తుగా ప్రతి ఏట 20 జూలై రోజున "అంతర్జాతీయ చందమామ దినోత్సవం" లేదా "ఇంటర్నేషనల్ మూన్ డే" నిర్వహించాలని నాటి అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ చేసిన ప్రతిపాదనతో 1975 నుంచి పాటించడం కొనసాగుతున్నది. అపోలో 11 చంద్రుడి ఉపరితలంపై దిగిన ఆరు గంటల తర్వాత బయటకు వచ్చి చంద్రుడి ఉపరితలంపై కాలు మోపి రెండున్నర గంటల పాటు తిరుగుతూ అధ్యయనం చేయడం విశేషం. అదే అంతరిక్ష నౌకలో ఉన్న బజ్ ఆల్డ్రిన్ అనే వ్యోమగామి చందమామపై కాలు మోపిన రెండవ వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారు. వీరిరువురు కలిసి చంద్ర మండలంపై కలియ తిరుగుతూ, 47.5 పౌండ్ల పదార్థాలను పరిశోధనల నిమిత్తం సేకరించడం జరిగింది. అపోలో 11లో ప్రయాణించిన మూడో వ్యక్తి పైలెట్ మైఖేల్ కోలిన్స్ చంద్రమండలంపైకి దిగకుండా ఆ ఇరువురు వచ్చేంతవరకు నౌకలోనే వేచి ఉన్నారు. ఈ అంతరిక్ష అద్భుత ఘటనను అమెరికన్లు, ప్రపంచ మానవాళి తమ తమ టీవీల్లో చూసి ఆశ్చర్యచకితులు కావడం జరిగింది.

**నాటి ఓ చిన్న అడుగు, నేటి ఓ భారీ ముందడుగు:**

చందమామ ఉపరితలంపై ప్రథమ అడుగు వేసిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ వెంటనే మాట్లాడుతూ "నేడు మనిషి వేసిన ఓ చిన్న అడుగు, రేపటి తరం మానవాళికి భారీ ముందడుగు" అంటూ అభివర్ణించడం సముచితంగా ఉన్నది. 1969 -72 మధ్య ఆరు అంతరిక్ష వ్యోమనౌకలు అపోలో 11తో పాటు అపోలో 12, 14, 15, 16, 17ల ద్వారా 12 మంది వ్యోమగాములు చంద్రమండల ఉపరితలంపై కాలు మోపడం జరిగింది. అంతర్జాతీయ చందమామ దినం-2025 ఇతివృత్తంగా "వన్ మూన్, వన్ విజన్, వన్ ఫ్యూచర్ (ఒకే చంద్రుడు, ఒకే లక్ష్యం, ఒకే భవిష్యత్తు)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది.

**చందమామ పుట్టుక, మనుగడ:**

స్వయం ప్రకాశిత అతి భారీ అంతరిక్ష గోళాలను నక్షత్రాలు అని, సూర్యుడి లాంటి నక్షత్రం చుట్టు తిరిగే స్వయం ప్రకాశితం కాని అంతరిక్ష గోళాలను గ్రహాలు అని, గ్రహాల చుట్టూ తిరిగే స్వయం ప్రకాశితం కాని అంతరిక్ష గోళాలను ఉప గ్రహాలు అని పిలుస్తున్నాం.శాస్త్రీయ పరికల్పన ప్రకారం, 4.6 బిలియన్ సంవత్సరాల క్రితం భూమి, అంగారక గ్రహం ఢీకోనడం ఫలితంగా చంద్రుడు అనే శాశ్వత ఉపగ్రహం ఏర్పడింది. భూమితో పోల్చితే నాలుగు రెట్లు చిన్నదైన చందమామ వ్యాసార్థం 3,479 కిమీలు, ద్రవ్యరాశి భూమి కన్న 80 రెట్లు తక్కువగా ఉంటూ, సాంద్రత ఘనపు మీటర్‌కు 3,340 కేజీలు ఉంటుంది. భూమి నుండి 2.39 లక్షల కిమీ దూరంలో ఉన్న చంద్రుడి ఉపరితలంపై సగటు ఉష్ణోగ్రత 107 డిగ్రీల సెల్సియస్, రాత్రి పూట -153 డిగ్రీలతో ఉంటూ, 27.3 రోజులకు ఒకసారి భూమి చుట్టు తిరుగుతుంది.చందమామ స్వయం ప్రకాశితం కానప్పటికీ సూర్యుడి కిరణాలు చంద్రుడిపై పడి పరావర్తనం చెందడంలో రాత్రి వేళల్లో చల్లని వెన్నెలల వర్షాలు కురిసినట్లు చక్కటి అనుభూతి పొందుతాం.సౌర మండలంలో 5వ అతి పెద్ద ఉపగ్రహమైన చందమామ,భూమి చుట్టూ తిరిగే అతి పెద్ద సహజ ఉపగ్రహంగా పేరుగాంచింది.భూకంపాలను పోలిన చంద్ర కంపనాల్లో పలు వాయువులు విడుదల అవుతాయని గమనించారు.

**ఇస్రో చంద్రయాన్ ప్రయాణ ప్రయోగాలు:**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అయిన ఇస్రో తలపెట్టిన చంద్రయాన్-1 వ్యోమనౌక చంద్రుడి కక్ష్యలో 22 అక్టోబర్ 2008 నుంచి 28 ఆగష్టు 2009 వరకు పరిశోధించడం జరిగింది. చంద్రయాన్-2 ప్రయోగంలో 20 ఆగస్టు 2019 రోజున చంద్రుడి కక్ష్యలోకి విజయవంతంగా చేరిన తర్వాత హార్డ్ ల్యాండింగ్ కారణంగా ప్రయోగం పూర్తి కానప్పటికీ 98 శాతం వరకు ప్రయోగ లక్ష్యలను చేరుకుందని ఇస్రో తెలపడం గమనార్హం.23 ఆగష్టు 2023న చంద్రయాన్-3 వ్యోమనౌక చంద్రుడి దక్షిణ ధృవంపై విజయవంతంగా చేరడం గమనిం చాం. రానున్న రోజుల్లో చంద్రయాన్-4, చంద్రయాన్-5 అంతరిక్ష ప్రయోగాలను కూడా చేయాలని ఇస్రో ఆసక్తిగా సిద్ధం అవుతున్నది.అంతర్జాతీయ చందమామ దినం వేదికగా ప్లానిటోరియమ్‌ల సందర్శనలు, అంతరిక్ష అద్భుతాల ఆవిష్కరణలు చేయడం, ఖగోళ - అంతరిక్ష శాస్త్రాల వైపు యువతను ఆకర్షించడం, విద్యాలయాల్లో ఖగోళ క్లబ్బులు ఏర్పాటు చేయడం, బైనాక్యులర్స్ లేదా టెలిస్కోప్ వంటి ఉపకరణాల సహాయంతో సూర్య, చంద్రులను గ్రహణాలను చూడడం, మానవాళి శ్రేయస్సుకు ఉపయోగపడే పరిశోధనల మాలాలను అర్థం చేసుకోవడం లాంటి అంశాలను నిర్వహించవచ్చు. ఖగోళ, అంతరిక్ష శాస్త్రాలను వృత్తిగా నేర్చుకొని అంతరిక్ష అద్భుతాలను ఆవిష్కరించే ప్రయత్నాలకు నేటి యువత పూనుకోవాలని ఆశిద్దాం, అంతరిక్ష శాస్త్రవేత్తలను అభినందిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఇస్లామిక్ ఉచ్చులో హిందూ కులవృత్తులు పనిలో పనిగా తీవ్రవాద శక్తుల భాగస్వామ్యం

గతంలో ఒకసారి రిలయన్స్ ఇండస్ట్రీస్ వారు సెలూన్ ( క్షౌర శాలలు )ల వ్యాపారానికి సమాయాత్త మవుతుంటె ఈ దేశంలోని కొందరు మేతావులు ఒక కులం కడుపును కొట్టే ముతాలకు వత్తాసు పలుకుతారా అంటూ తెగ గింజుకున్నట్టున్నారు. కానీ అదే పనిని మరొక వర్గం ( మతం ప్రజలు ) చేస్తుంటే మాత్రం కోర్టు మెట్లెక్కి మరీ తీర్పులిస్తున్నారు . ఆ వర్గాన్ని కాపు కాయడానికి పరుగులు పెట్టి మరీ మీ కాలికి ముళ్ళు గుచ్చుతే మా పంటితో తీస్తాం అంటూ జబ్బలు చరుస్తున్నారు.ఇక ఇంతటి మహత్కార్యాలు ఏ పాకిస్థాన్ లోనో కనీసం కాశ్మీర్ లోనో అనుకుంటే అది అతి పెద్ద పొరపాటు. ఇటీవల మన తెలంగాణా లోని వికారాబాద్ పట్టణంలో ఫిరోజ్ ఖాన్ అనే ముస్లిం మతానికి చెందిన ఒక వ్యక్తి క్షౌరశాల ( మంగలి షాపు ) తెరిచాడు. దాంతో ఆగ్రహించిన రమేష్ అనే క్షరకుడు ( హిందూ మంగలి కులం ) సదరు సెలూన్ పై తనతోటి కులస్తులతో కలిసి అడ్డుకున్నాడు. ఎందుకంటే హిందువుల్లోని కులవృత్తులలో ఒకరకమైన పకడ్బందీ వ్యవస్థ కట్టుబాటు ఉంటుంది. ఆయా వృత్తులలో పని చేసే వ్యక్తులు లేదా కుటుంబాలు గ్రామంలో ని ఇతర కులస్తుల కుటుంబాలను పంచుకొని ఏ కులం వృత్తి కుటుంబానికి ఏకులం కుటుంబం వచ్చిందో వారు మాత్రమే ఆరకమైన సేవలు అందిస్తారు ఇది ఒక రకంగా చూస్తే ఒక కులం ఇంకో కులానికి బానిస లాగా కనిపించినప్పటికీ అంతర్లీనంగా సమాజ ఆర్థిక సమానత్వ సూత్రం ఇందులో దాగి ఉందనే నగ్నసత్యం ఒప్పుకోక తప్పదు.అయితే ఇందులో కొంతమంది ఎర్ర కండ్లు, పచ్చ కామెర్ల కండ్లకు వేరే విధంగా కనపడినా అది వారి దౌర్భాగ్యం అనుకోవాల్సిందే తప్ప వారి దురద అంటించుకోవడమంత అవివేకం మరేది ఉండదు అది వేరే విషయం.అయితే ఇక ఇక్కడ వికారాబాద్ లో ఈ సంఘటన జరగ్గానే సదరు నకిలీ క్షరకుడైన ( నకిలీ మంగలి ) ఫిరోజ్ ఖాన్ కు మనం ఇందాక చెప్పుకున్న కొన్ని వర్గాలు పుష్కలంగా అండా దండా అందించాయి . కోర్టుల్లో ఫిరోజ్ ఖాన్ తరపున కేసులు వేసేసి మరీ ఒక వర్గానికి అన్యాయం జరుగుతుందని అరిచి గోలచేసి కన్నీరు కార్చేసి ముస్లిం వ్యక్తి యొక్క క్షురకశాల ( మంగలి షాపుకు ) కు పోలీసులు బేషరతు భద్రత కల్పించాలని ఆదేశాలు ఇప్పించాయి. అంతే కాకుండా అతని క్షురకశాల ( మంగలి షాపు ) నడిచే విధంగా ప్రభుత్వమే దగ్గరుండి చూసుకోవాలని మరీ తీర్పులిచ్చాయి .అయితే ఇక్కడ ఆలోచించాల్సింది వికారాబాద్ క్షురకశాల ( మంగలి షాపు ) సమస్య ఒక్కటే కాదు. అలా అనుకుంటే మన భాగ్యనగరంలో లెక్కలేనన్ని అన్య మతస్థులు నడుపుతున్న క్షురకశాలలు ఉన్నాయి. సెక్యులర్ ముసుగులో ఉన్న వీరు ఎందుకు అన్య మతస్థులు క్షురకశాలలు,దోబీ,,మగ్గం, కుమ్మరి,కమ్మరి వృత్తులు చేయకూడదు అంటూ వాటికి విపరీత అర్థాలు తీస్తూ అదేదో మేదో పరమైన తీర్పులంటూ తొడలు కొట్టుకుంటున్నారు. కానీ ఎంత తమ తొడలు కొట్టుకుంటూ ఉన్నా అదే తొడలమీద అదే అన్య మతస్థుల కత్తి వేటు పడదనే గ్యారంటీ ఉందా అంటే వీరి దగ్గర సమాధానం ఉండదు. వాస్తవానికి హిందూ సమాజం లో కులం వృత్తి వేరు, వ్యాపారం వేరు ,ఈ రెండు కూడా వేరు వేరు పార్శ్వాలు అన్న సంగతి మరిచి పోతున్నారు. వ్యాపారం లో కేవలం డబ్బుల గబ్బు సమస్య తప్ప మరేది ఉండదు. కాని కులం వృత్తులు అలా కాదు ఒక వడ్రంగి తన పాలుకు వచ్చిన రైతుకు నాగలి చేసివ్వడం నుండి మొదలు హిందూ సంస్కృతి సంప్రదాయాలలో వివాహం వరకు చివరికి పాడే కట్టే వరకు కూడా కుల వృత్తుల ప్రమేయం తప్పనిసరిగా ఉంటుంది. కాపు ఇంట్లో బిడ్డ సమర్తాడినా , శాలీడు ఇంట్లో పురుడు పోసినా, షావుకారు ఇంట్లో పెళ్లి జరిగినా ఒకో సందర్భానికి ఒక్కో కులం, ఒక్కొక్కసారి అన్ని కులాలు( ఉదా : పెళ్లి ) ఆ సందర్భంలోని హక్కు నా కులానిదే అంటూ ఇనాం తీసుకుంటుంది. ఉల్లంఘిస్తే పేచీ పెడుతుంది పంచాయతీ చేస్తుంది.అక్కడ చనిపోయింది గ్రామం దొర అయినా పొలిమేర చండాలుడైనా తాము పాడె కడితె తప్ప శవం లేవదు అంటుంది ఒక కులం. తను మైలపోలు తీయనిదే పెళ్లి మొదలవదు అంటుంది ఇంకో కులం . ఇక్కడ ఇదంతా మనకు పైకి కనిపించని కులం మాటున దాగిన హిందూ జీవన సౌభాగ్యం. అయితే ఈ రకమైన సంస్కృతి ని విమర్శించే వాళ్ళు లేకపోలేదు. కానీ అంతర్లీనంగా గమనిస్తే వారి భాగస్వామ్యం వెనుక పెనవేసుకున్న బందం మనకు అత్యద్భుతంగా కనిపిస్తుంది. అదే హిందూ సంస్కృతి సంప్రదాయాల గొప్పదనం.ఇక ఇప్పటికే అనేక వ్యాపారాలలో కేవలం పులమ్ముకోవడమో పండ్లు అమ్మడానికో పరిమితమైన వ్యవస్థ మన దేశంలో వేళ్ళూనుకు పోతున్న ఇస్లామిక్ దండయాత్ర, కులాల వ్యవస్థ లో హిందూ జీవన విధానాన్ని కూడా విచ్చిన్నం చేయడానికే సంకల్పించినటు ్లగా కనపడుతోంది. బ్రతకడానికి ఎన్నో రకాల మార్గాలుండగా మరో వర్గంలోని ఒక కులవ్యవస్థ ను దాని విడదీయరాని



బంధాలను తెంచడానికి ఒక హిందూ సామాజిక సమూహం వ్యతిరేకిస్తున్నా కూడా వెనక్కి తగ్గకుండా చట్టాలలోని లోపాలను రాజ్యాంగం ఇచ్చిన అతి స్వేచ్ఛ ను ఇష్టానుసారంగా ఇలా వాడుకుంటూ హిందూ సమాజానికి నష్టం చేస్తున్నారు. అంతే కాకుండా సెలూన్ ల మాటున కుల వృత్తులు నిర్వహించడమే కాక ఆయుధ వ్యాపారం కూడా చేస్తున్నట్లుగా సంబందిత సాక్షాలు కనిపిస్తున్నాయి. ఇటీవల ఎల్బీనగర్ ప్రాంతం లోని ఉత్తరప్రదేశ్ నుండి వచ్చి స్థిరపడినట్లుగా చెప్పుకుంటున్న మహమ్మద్ జీషాన్ అలియాస్ జీఖాన్ క్షురకశాల ( మంగలి షాపు ) మాటున ఒక తుపాకీ మాఫియా నే నడుపుతున్న సంగతి బయటపడింది. తుపాకీని అంటే బొమ్మల మాదిరి 5 వేల నుండి 50 వేల మధ్యలో కావాల్సిన వారికి చట్ట వ్యతిరేకంగా అంధ చేస్తున్నట్లుగా పోలీసు విచారణలో బయటపడింది. అయితే ఈ ముఠా వెనుక ఉన్న శక్తులెవరు భక్తులెవరు అనే కోణంలో పోలీసులు నిఘా వ్యవస్థలు దర్యాప్తు ప్రారంభించాయి. ఇది ఒక రకంగా అంతర్గతంగా చాపకింద నీరులా ఈ వర్గం కదులుతున్న తీరును సూక్ష్మంగా గమనిస్తే ఒక మతం ఈ దేశంలోని లక్షలాది సంవత్సరాల చరిత్ర కలిగిన హిందూ మతంపై ప్రణాళికాబద్ధంగా చేస్తున్న సామాజిక దాడి మాత్రమే. ఇందులో ఎంత మాత్రం బ్రతుకు తెరువు అనే మాట లేశమాత్రమైనా లేదనే సంగతి మన కంటికి కనిపించక మానదు.

న్యాలకొండ అనిల్ రావు సామాజిక విశ్లేషకులు 9542226669

# బంగారు పతకాన్ని సాధించిన గీతం విద్యార్థిని సాహితి

**- పథకాన్ని అందజేసిన గీతం ఛైర్మన్ శ్రీభరత్, వైస్ చాన్సలర్ డీఎస్ రావు**

**- సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం ప్రేరణతో ఐఏఎస్ దిశగా ముందుకు...**


**- తల్లిదండ్రుల కల నెరవేర్చాలనే దిశగా సాహితి ప్రయత్నం**




**పటాన్ చెరు** :మధ్యతరగతి తల్లిదండ్రులు తమ పిల్లల కోసం కన్న కలలు నెరవేర్చాలని సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం ప్రేరణతో ఐఏఎస్ దిశగా ముందుకు సాగుతుంది ఓ యువతి. దీనిలో భాగంగానే సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు సమీపంలోని గీతం విశ్వవిద్యాలయంలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ పొలిటికల్ సైన్స్ విభాగంలో సాహితీ బంగారు పతకాన్ని సాధించింది. దీన్ని గీతం ఛైర్మన్ శ్రీభరత్, వైస్ చాన్సలర్ డీఎస్ రావుల చేతుల మీదుగా ఈ పతకాన్ని అందుకుంది. జనగాం జిల్లా ఓబుల్ కేశ్వాపూర్ కు చెందిన రాఘవరెడ్డి టీవీ9 ఛానల్ లో పటాన్ చెరు నియోజకవర్గం స్టింగర్ గా పని చేస్తున్నారు. భార్య లక్ష్మి అంగన్వాడీ టీచర్ గా సేవలందిస్తుంది. వీరికి ఉన్న ఇద్దరు పిల్లల్లో సాహితీ తల్లిదండ్రుల కష్టాన్ని చూసి ఉన్నతంగా ఎదగాలని కృషి చేస్తుంది. దీనిలో భాగంగానే తాను చదివిన బ్యాచిలర్ ఆర్ట్స్ లో గోల్డ్ మెడల్ సాధించింది. సీనియర్ ఐఏఎస్ బుర్రా వెంకటేశం ప్రేరణతో ప్రజలకు సేవలు అందించేందుకు సివిల్ సర్వీస్ ను ఎంపిక చేసుకుని దానికి తర్ఫీదు పొందుతుంది. సివిల్స్ కోసం మరింత కష్టపడి తల్లిదండ్రుల ఆశను నెరవేర్చి పేద ప్రజలందరికీ సేవలందిస్తానని సాహితి చెబుతోంది.

# బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం

**ఆదోని :** ఆదోని పట్టణం నుండి ఎర్రకోట ఇంజనీరింగ్ కళాశాల వరకు ప్రత్యేక విద్యార్థి బస్సు సౌకర్యం కల్పించాలని ఈరోజు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ రఫీ కు పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూలి ఆదోని పట్టణం నుండి దాదాపుగా 150 నుంచి 200 విద్యార్థులు కళాశాలకి వెళ్తున్నారు కానీ ఆ విద్యార్థులకు సరైన రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల ఆ విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు ఇప్పటికైనా స్పందించి విద్యార్థులకు విద్యార్థి బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు



ఎర్రకోట ఇంజనీరింగ్ కళాశాల వరకు ప్రత్యేక విద్యార్థి బస్సు సౌకర్యం కల్పించాలని ఈరోజు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్టీసీ డిపో మేనేజర్ రఫీ కు వినతి పత్రం అందజేశారు!

# అడ్డతీగల: బాధిత టీచర్ కుటుంబాలకు యూటీఎఫ్ అండ



**అల్లూరి జిల్లా :** బాధిత టీచర్ కుటుంబాలకు అండగా నిలుస్తామని యుటి ఎఫ్ కే,కృష్ణ అన్నారు. అడ్డతీగల మండలం నాయుడు పాకలు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల టీచర్ డి. కాసులమ్మ కుటుంబాని కి రూ. మూడు లక్షల సహాయాన్ని శు క్రవారం అయిన అందజేశారు. ఆమె కొంతకాలం క్రితం అనారోగ్యంతో మృతి చెందారని తెలిపారు. కుటుంబ సహాయ ని ధి, నుంచి ఈ సొమ్ము అందజేశామన్నారు. పలువురు టీచర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అల్లూరి: గవర్నర్కు నివేదిక సమర్పించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్



**అల్లూరు జిల్లా :** గిరిజనులకు మెరుగైన విద్యా, వైద్య, జీవన స్థితిగతులు కల్పించేందుకు ఎస్టీ కమిషన్ చిత్తశు ద్ధితో కృషిచేసిం దని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డి.వి జి శంకరరావు తెలిపారు. కమిషన్ వార్షిక ప్రగతి నివేదికను శుక్రవారం విజయవాడలో గవర్నర్ అబ్దుల్ సజీర్ కు సమర్పించినట్లు తెలిపారు. కమిషన్ చేపట్టిన కార్యక్రమాలు ప్రభుత్వానికి చేసిన సూచనలతో పాటు గిరిజనులు స్థితిగతులను గురించి గవర్నర్కు వివరించారు.

# పాలేటి గంగమ్మకు ఆషాడ మాసం ఘన పూజలు








**మదనపల్లి :** అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం అంగళ్లు గ్రామం పెద్ద హరిజనవాడలో శ్రీ పాలేటి గంగమ్మ అమ్మ వారికి ఆషాడ మాసం సందర్భంగా పెద్ద హరిజనవాడలో ఘనంగా పూజలు జరిపారు అమ్మవారికి నైవేద్యం సమర్పించి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు ఈసందర్భంగా చిరే సారెలు సమరత సేవ ఫౌండేషన్ మాతాజీ శోభారాణి ఆధ్వర్యంలో పల్లె ప్రజలకు చీరెలు సమర్పించారు ఇదే సందర్భంలో చిన్నపిల్లలతో పెద్దవారితో సాంస్కృతిక కార్యక్రమాలు(కోలాటం) ఏర్పాటు చేశారు

# ఉద్యానవనాల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించండి



**కర్నూలు** కర్నూలు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశం నగర పరిధిలో ఉన్న ఉద్యానవనాల అభివృద్ధికి ప్రతిపాదనలను రూపొందిం చాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఎల్ఐసి ఎంప్లాయిస్ కాలనీ, మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీ, వీనస్ కాలనీ, ప్రేమ్ నగర్ ప్రాంతాల పార్కులను కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రాధాన్యత క్రమంలో పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ప్రతి పార్కులో కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశిం చారు. ప్రతి పార్కులో పచ్చదనం పెంపొందించాలని సూచించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, డిఈఈ గంగాధర్, ట్రైనీ ఏఈ మనోజ్, తదితరులు పాల్గొన్నారు

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**కోడుమూరు :** స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కోడుమూరు మండల కేంద్రంలో అంపయ్య సర్కిల్ నుండి ఎంపిడిఓ కార్యాలయం వరకు నిర్వహించిన "ప్లాస్టిక్ కాలుష్యమునకు అంతం" ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నజిల్లా ఇన్చార్జి ఆఫీసర్ మరియు రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అనంతరం ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటి, అక్కడే ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న ప్రిన్సిపల్ సెక్రెటరీ జిల్లా కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు

# తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి అన్న మున్సిపల్ చైర్ పర్సన్ జెసి



**తాడపత్రి :** ప్రభాకర్ రెడ్డి అన్న ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని 245&246బూతులో గడపగడపకు తిరిగి ప్రజలకు వివరించిన 25 వార్డ్ కౌన్సిలర్ రసూల్ బి క్లస్టర్ ఇంచార్జ్ జూటూరు హాజీవలి వార్డు బూతు ఇంచార్జ్ యూనిస్ యూనిట్ కో కన్వీనర్ బుజ్జి బూత్ ఇంచార్జు రామకృష్ణ రాము 25వార్డు టిడిపి నాయకులు లక్ష్మీనారాయణ అబ్దుల్లా బాల చిన్నస్వామి రమణ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

# కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజిలు నిర్మిస్తాం.. తాగునీరు అందిస్తాం.. ఎమ్మెల్యే అమిలినేని





**అనంతపురం :** ఎస్సీ కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 2.30 కోట్లతో సీసీ రోడ్లు డ్రైనేజిలు వేయిస్తాం.ఎమ్మెల్యే అమిలినేనితాగునీటి కోసం బోరు మోటారు వేయించామని ప్రజల సమస్యలు సంక్షేమ పథకాలు అందుతున్న తీరు తెలుసు కునేందుకే ఇంటింటికి పర్యటన.ఎమ్మెల్యే అమిలినేని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరు గ్రామాలు వార్డుల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది, ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం చేపట్టామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.నేడు మున్సిపాలిటీలోని 22 వార్డు గరీబ్ నగర్, 23 వ వార్డు ఎస్సీ కాలనీలో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలు, వారికి ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మున్సిపాలిటీ పార్టీ నాయకులు వార్డు నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొనగా గ్రామస్థులు నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా వార్డుల్లో పరిస్థితులు చాలా దారుణంగా ఉందని, సీసీ రోడ్లు, డ్రైనేజిలు, కనీసం తాగునీరు కూడా అందించకుండా పాలన సాగించారని, ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా ఎస్సీ కాలనీలో డ్రైనేజిలు, సీసీ రోడ్లు వేయించేందుకు 2.30 కోట్లు మంజూ రయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభించి కాలనీలో ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు..కాలనీలో పేరాలసిస్ వ్యాధితో బాధపడుతున్న భవాని అనే మహిళకు 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.నర్సింగ్ చదువుకోవాల ని ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయని కొందరు విద్యార్థులు చెప్పగా నర్సింగ్ కళాశాలలో మాట్లాడి వారికి చదువుకు ఇబ్బంది కలగకుండా ఏర్పాటు చేశారు.సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి వెళుతుంటే ఎమ్మెల్యే, అధికారులతో కలసి తమ ఇంటి దగ్గరికే వచ్చి సమస్యలు తెలుసుకుంటుండడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు ప్రతి వార్డులోనూ పర్యటిస్తామని తెలిపారు..

# ప్రభుత్వ వసతి గృహాల్లో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లు నిర్మాణాలు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ వెంట్రీ సెల్వి



**ఏలూరు జిల్లా :** జిల్లాలో పర్యాటక కేంద్రాలు,ప్రభుత్వ వసతి గృహాల్లో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లు నిర్మాణాలు వేగవంతం చేయాలి కలెక్టరేటు గౌతమి సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాలో పర్యాటక కేంద్రాలు, ప్రభుత్వ వసతి గృహాల్లో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలు ప్రగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మండలాల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక కేంద్రాలు, ప్రభుత్వ వసతి గృహాల్లో 258 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లు మంజూరు అయ్యాయని నిర్మాణాలు వేగవంతం చేసి, విద్యార్థులకు,పర్యాటకులకు వాడుకలోకి తీసుకురావాలని అన్నారు.ఇంకా మొదలుపెట్టని చోట టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులను వెనువెంటనే మొదలు పెట్టాలన్నారు.ఒక్కో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లు రూ 3 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని, పనులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. పనులు నాణ్యత విషయంలో నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే అటువంటి అధికారులను గుర్తించి బాధ్యులను చేస్తామని అన్నారు.గత కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లు క్షేత్రస్థాయిలో పరిశీలించి తలుపులు, విద్యుత్తు, వాటరు కనెక్షన్లు పరిశీలన చేసి,చిన్న చిన్న రిపేర్లు ఉంటే పూర్తి చేయాలన్నారు.అంగన్వాడి సెంటర్లో చిన్నారులను దృష్టిలో పెట్టుకుని టాయిలెట్స్ విషయంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ డబ్ల్యు ఎస్ యస్ఇ జి.త్రినాథబాబు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి విశ్వమోహన్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ అధికారి ఆర్.వి.నాగరాణి, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్ జిల్లా కో-ఆర్డినేటరు ఉమాదేవి, జిల్లా టూరిజం మేనేజరు యస్.పట్టాభిరామన్న, ఇంజనీరింగు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం : ఆదోని మాజీ శాసనసభ్యులు, ఆదోని టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు



**ఆదోని :** ఆదోని పట్టణంలో 21 వార్డ్, శివ శంకర్ నగర్, మాత్మ గాంధీ నగర్ లో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు ఇంటికి టీడీపీ" కార్యక్రమంలో నియోజకవర్గ ఆదోని టిడిపి ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు అన్నగారు, పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల అభిప్రాయం తెలుసుకొని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు అన్న మాట్లాడుతూ ఆదోని నియోజవర్గంలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం 50,000 ఇండ్లు పూర్తి చేసుకున్న, మరియు జిల్లాలో నెంబర్ అనగా నిలిచినందున చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు ప్రతి వార్డులో ప్రతి గ్రామంలో నాయకులు ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే ఆన్లైన్ లో నమోదు చేసి ఆ సమస్యలు పరిస్కారం దిశగా మార్గం చూపుతున్న నాయకులకు కార్యకర్తలు ప్రతి రోజు నాలుగు గంటలకు సమయం ప్రజా సమస్యల కొరకు కేటాయించి ముందుకి తీసుకుపోయిన నాయకులకు కార్యకర్తలకు, ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను. అని తెలియజేశారులిమరియు ఆదోని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అన్న కురువ కోపరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప పాల్గొన్నారుచ ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు శ్రీకాంత్ రెడ్డి, జి శంకర్, గుడిసె శ్రీరాములు, రంగన్న, నీలకంటప్ప, రంగస్వామి నాయుడు, రామస్వామి,తిమ్మప్ప, లక్ష్మీనారాయణ, అంజి, అయ్యన్న, షణ్ముఖ, సుబ్బు, వెంకన్న, శ్రీనివాస్ ఆచారి, మల్లికార్జున, శ్రీనివాస్ చౌదరి, బాబు నాయుడు, చాంద్ భాషా, సీనా, నాగరాజు, పాల్గొనడం జరిగింది

# అమ్మలదిన్నెలో పెద్దపప్పూరు మండల సిపిఎం శాఖ సమావేశం

**తాడిపత్రి నియోజవర్గ :** పెద్దపప్పూరు మండలం లోని అమ్మలదిన్నె గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ సిపిఎం మండల శాఖ సమావేశం సిపిఎం మండల కమిటీ సభ్యులు కామ్రేడ్ జయమ్మ అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పెద్దపప్పూరు మండల కార్యదర్శి కుల్లాయప్ప హాజరై పలు సమస్యలపై చర్చించడం జరిగినది సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపప్పూరు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామాలలో మంచి నీటి సమస్య రోడ్లు ఉపాధి కూలీల సమస్యలు స్మార్ట్ మీటర్ల సమస్యలు విద్యుత్ సమస్యలు అనేకంగా ఉన్నాయని సిపిఎం పార్టీ పిలుపుమేరకు విడతలవారీగా సిపిఎం కమిటీ సభ్యులందరూ సమస్యల పరిష్కారానికి పెద్దపప్పూరు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామాలను తిరగాలని ప్రజల వద్దకు వెళ్లి గ్రామాలలో ఉన్నటువంటి నీటి సమస్య కరెంటు రోడ్ల సమస్య ఉపాధి కూలీల సమస్యలు రైతుల సమస్యలు కౌలు రైతుల సమస్యలపై పెద్దపప్పూరు మండల ఎమ్మార్వో ఎంపీడీవో విద్యుత్ శాఖ ఏఈ దృష్టికి తీసుకుపోవాలని ముఖ్యంగా సత్యసాయి వాటర్ సమస్యలు వారంలో రెండు రోజులు మూడు రోజులు తప్ప ప్రతిరోజు నీళ్లు రావడం లేదని ఈ సమస్యలన్నీ సిపిఎం జిల్లా కమిటీ దృష్టికి తీసుకుపోయి సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని ముఖ్యంగా అమ్మలదిన్నె సోమనపల్లి కొత్తపల్లి ధర్మాపురం చిక్కేపల్లి నామానాంక పల్లె ల లో నీటి సమస్యలు అధికంగా ఉన్నాయని వెంటనే పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేయాలని అలాగే పెద్దపప్పూరు మండల వ్యాప్తంగా ఉపాధి కూలీలకు తీరని అన్యాయం జరుగుతుందని వారానికి 200 చొప్పున టెక్నికల్ అసిస్టెంట్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు డబ్బులు వసూలు చేస్తున్నారని పనులకు పోనీ వారికి డబ్బులు అకౌంట్ లో పడుతున్నాయని ఉపాధి పనికి పోయినవారికి డబ్బులు తక్కువ పడుతున్నాయని చాలామంది ఉపాధి కూలీలు వ్యవసాయ కార్మిక సంఘం దృష్టికి తెచ్చారని వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా కార్యదర్శి దృష్టికి తీసుకుపోయి మండల ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయం ఉపాధి కూలీలతో ముట్టడించాలని పిలుపునివ్వాలనిఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కామ్రేడ్ ఆంజనేయులు కామ్రేడ్ గంగమ్మ వ్యవసాయ కూలీలు





రామలక్ష్మమ్మ వెంకటనారాయణమ్మ పెద్ద నారాయణమ్మ లక్ష్మీదేవి ఐషు జీనాగోల్ల లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు

# అంగళ్లు పంచాయతీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ఉపాధ్యాయ విద్యార్థిని విద్యార్థులతో భారీ ర్యాలీ





**మదన పల్లి :** కురబల కోట మండలం అంగళ్లు గ్రామపంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు చిట్టి సీతారాం బాబు పంచాయతీ సెక్రెటరీ ఉదయ్ కుమార్ సర్పంచ్ విశ్వరెడ్డి పాల్గొని మున్సిపల్, మెప్మా సిబ్బందితో కలసి నగరంలో ర్యాలీనిర్వహించారు సే నో టూ ప్లాస్టిక్ బ్యాగ్ అనే నినాదంతో ర్యాలీ.పాతూరు గాంధీ విగ్రహం వద్ద స్వచ్ఛ నగరం కోసం పని చేస్తామంటూ ప్రతిజ్ఞచేశారు ప్లాస్టిక్ రహిత బ్యాగ్ ల కేంద్రం ప్రారంబించారు మున్సిపల్ మెప్మా ఆధ్వర్యంలో కేంద్రం ఏర్పాటునగర వాసులకు ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో ఏవి ఉపయోగించాలన్న దానిపై అవగాహన ఉండాలని ఎ95శాతం ప్లాస్టిక్ ను నిర్మూలించా మన్నారు ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చడమే తమ లక్ష్యమన్న అన్నారు మెప్మా ఆధ్వర్యంలో పాత చీరలతో బ్యాగులు తయారీ చేస్తున్నారుప్లాస్టిక్ బ్యాగుల స్థానంలో ఇవి రీ యూజబుల్ గా ఉంటాయని ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కేసులు నమోదు చేయడానికి కూడా వెనుకాడమని వారం రోజుల్లో భారీ స్థాయిలో ప్లాస్టిక్ రహిత బ్యాగుల తయారీ చేస్తున్నమని ఇది వరల్డ్ రికార్డ్ గా నమోదవుతుందని ఆశిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ స్కూల్ ఉపాధిని ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

ఆదివారం, జులై 20, 2025

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# అనంతపురం జిల్లా బీసీ హాస్టల్స్ వెల్ఫేర్ డి,డి కుష్బూ కొఠారి కి ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి


**అనంతపురం** అనంతపురం జిల్లా వ్యాప్తంగా బీసీ హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని జిల్లా వ్యాప్తంగా బిసి విద్యార్థులకు స్థానికంగా ప్రభుత్వ బిసి వసతిగృహాలు నిర్మించాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న బిసి విద్యార్థు లకు ట్రంకు పెట్టెలు ప్లేట్లు గ్లాసులు దుప్పట్లు దోమతెరలు ఇవ్వాలని అనంతపురం జిల్లా వ్యాప్తంగా బీసీ హాస్టల్లో నెలకొన్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఈరోజు అనంతపురం జిల్లా బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొటారినీ వారి కార్యాలయం నందు కలిసి వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడు జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బీసీ హాస్టల్లో నెలకొన్న సమస్యలు




పరిష్కరించాలని అదేవిధంగా విద్యార్థులకు ట్రంకు పెట్టెలు, దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు, దోమతెరలు ఇవ్వాలని అదేవిధంగా అనంతపురం నగరంలోని అరవింద్ నగర్ లో శ్రీనగర్ కాలనీలో ఉన్న బీసీ బాలురు ఇంటర్మీడియట్ డిగ్రీ హాస్టల్ విద్యార్థులకు వసతి గృహాల నుండి కళాశాలకు చాలా దూరం ఉన్నందువలన విద్యార్థులు కళాశాల చేరుకోలేక మొదటి తరగతి మిస్ అవుతున్నారు కావున ప్రభుత్వ వసతి గృహాలు దగ్గర్లో ఏర్పాటు చేయాలన్నారు బీసీ హాస్టల్ విద్యార్థులకు కళాశాలలో వసతి గృహాలు స్థానికంగా ఉండేలా నిర్మించాలని డి.డి. కి వినతిపత్రం అందజేశారుఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ నగర ఉపాధ్యక్షులు సమీర్ నగర నాయకులు సాయి తరుణ్ హాస్టల్ విద్యార్థులు మహేష్ ప్రసాద్ అరవింద్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీలో ఎస్సీలకు రాజకీయ ప్రాధాన్యత పెంచాలి  సాకే హరి

**తాడిపత్రి :** మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్ కల్పించాలని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను సాకే హరి కోరారు.శుక్రవారం నగరంలోని ఆర్%ఈ%బి అతిథి గృహంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గారిని కలసి రాజ్యాంగబద్ధంగా ఎస్సీలకు కేటాయించిన 15శాతం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 7సీట్లు కేటాయించాలని కోరుతూ సాకే హరి వినతి పత్రం అందజేశారు.మున్సిపాలిటీగా 36 స్థానాలు ఉన్నప్పుడు ఎస్సీలకు మూడు స్థానాలు కేటాయించగా 2005లో కార్పొరేషన్ గా అభివృద్ధి చెంది 50 డివిజన్లుగా ఏర్పడినప్పటికీ అదే మూడు స్థానాలను కేటాయించడం



అన్యాయమన్నారు.ఎస్సీలకు రిజర్వేషన్ సక్రమంగా అమలు చేయకపోవడంతో రాజకీయంగా ఎంతో వెనకబడిపోయామన్నారు.5 లక్షల జనాభాలో అధిక శాతం ఎస్సీలున్నప్పటికీ మేయర్,డిప్యూటీ మేయర్ పదవులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు.జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్ల భాగంగా 50 స్థానాల్లో గాను ఏడు ఎస్సీలకు కేటాయించి తీరాల్సిందేనని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు.కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఇర్ఫాన్. రామకృష్ణ,రాకెట్ల సూర్య నారాయణ.నాగరాజు.నరసింహులు.గణేష్ పాల్గొన్నారు.

# ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసాపురం మెటల్ క్వారీపై మీ చర్యలు ఎక్కడ మీరు చర్యలు తీసుకునే లోపే కొండకాలి కాళీ

**రంపచోడవరం :** రంపచోడవరం ఐడిఏ తీరుపై ఆదివాసి సంఘాలు పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మండిపడ్డారు రంపచోడవరం మండలం నరసాపురం గ్రామంలో అక్రమ మెటల్ క్వారీపై చర్యలు తీసుకోవాలని నరసాపురం గ్రామస్తులు ఐటీడీఏ పిఓ కి ఫిర్యాదు చేసి రెండు నెలలు గడుస్తుంది. అలాగే ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16) ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసి నెల కావొస్తుంది వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను రంపచోవడం మండిపడ్డారు. ఫిర్యాదు చేసిన తర్వాత పిఓ గారి స్వయంగా అన్ని పత్రికలకు నరసాపురం మెటల్ విచారణ చర్యలకు ఆదేశించి ఉన్నారని. కానీ పి ఓ గారు పేపర్ ప్రకటన చేసిన విధంగా ఎక్కడ కూడా చర్యలు తీసుకున్నట్లు. విచారణ లు జరిగినట్లు దాఖలు లేవని ఇవన్నీ కూడా పీవో గారు ఆదివాసులను మభ్యపెట్టడం కొరకై పేపరు పత్రికలను పరిమితమైపోయారని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నిబంధనకు విరుద్ధంగా మెటల్ కోరి నడుస్తూ ఉంటే దానిపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసి ఉన్న చర్యలు జరగట్లే దు అంటే దీనిపై సంబంధం అధికారులకు ఎంతో వాటా అందిందో తెలియాలని ఆయన ప్రశ్నించారు. క్వారీ నడపడమే ఏజెన్సీ నిబంధనలు ప్రకారం నిరుద్యోమైతేనే ఆ క్వారీ పోలీస్ శాఖ. డిపార్ట్మెంట్ నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా బాంబులు పేల్చి కొండలను పిలుస్తున్నారని దీని మూలాన నరసాపురం గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారని




నరసాపురం పలు ఇల్లు పీటలు వారాయనితెలిపారు కనీసం. బాంబులు పెట్టే ముందు ఎటువంటి సంకేతాలు. ఎటువంటి ముందస్తు హెచ్చరికలు చేయకుండా బాంబులు పేలుస్తున్నారని దీని మూలాన పొలాలు పనులకు వెళ్లేవారు పశువులు కాపర్లు వెళ్లేవారు నిత్యం ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ఉంటున్నారని నరసాపురం గ్రామంలో కూడా రాళ్లు పడుతున్నాయని ఆయన తెలిపారు. ఇంత విధ్వంసం జరుగుతుంటే సంబంధిత మైనింగ్ డిపార్ట్మెంట్ వారు. ఐటీడీఏ అధికారులు. రెవెన్యూ అధికారులు. నిమ్మకు నీరెత్తినట్టు నిర్లక్ష్యం వ్యవహరించడం ఎంతవరకు సబ్ అని ఆయన ప్రశ్నించారు. తప్పుడు పత్రాలతో ప్రభుత్వ భూమిని బినామీ పేరుతో లీజుకు తీసుకున్న గిరిజన యాత్రలు. కోరి విషయంపై అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఎలాగైనా వారు అనుకున్న టార్గెట్ రీచ్ అవ్వడం కోసం ఇంతకుముందు నెమ్మదిగా సాగే పనులు ఇప్పుడు వేగంగా కొనసాగిస్తున్నా దన్నాడు. కొంతమంది స్థానిక రెవెన్యూ అధికారులతో ఆయనకి తొత్తులుగా ఉండే కొంతమంది ఆదివాసి ద్రోహులు తోటి మధ్య వర్తుత్యం చేస్తూ గ్రామస్తులను బొజ్జగించాలని చూస్తున్నారని మొదట్లో కొంతమంది భయపడ్డారని చివరికి గ్రామస్తులు నికార్సి గా ఉండడంతో డబ్బులు ఇస్తామని ప్రలోభాలు పెడుతున్నారని ఆయన తెలియజేశారు. ఇంత జరుగుతున్న విచారణకు ఆదేశించిన పిఓ. దీనిపై పట్టించుకోకుంటే ఇంకెవరు ఆదివాసులకు న్యాయం చేస్తారని ఆయన ప్రశ్నించారు. సబ్ కలెక్టర్ గారి మైనింగ్ ఏడి గారి పంపించి సంయుక్త దర్యాప్తు చేస్తున్నట్లు పిఓ మాటలు గాలికి పోయాయని ఆయన వి ఉత్తుత్తి మాటలు అని విమర్శించారు. రంపచోడవరం నియోజవర్గంలో పదుల నడుస్తున్నాయని లిఖితపూర్వంగా ఫిర్యాదు చేసిన నరసాపురం మైనింగ్ పైనే చర్యలు తీసుకోలేనిది అధికారులు ఇంకా మిగిలిన క్వారీలపై పై ఎటువంటి చర్యలు తీసుకోకుండారని ఆయన ప్రశ్నించారు. ఫిర్యాదులు చేసుకున్న వాటిని ఎటువంటి తమను ఉండటం లేదని ఫిర్యాదు చేయడం వలన అక్రమదారులకి దార్లికే వరంగా మారుతుంది తప్పు బాధితులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఇక ప్రజా పోరాటం ద్వారానే తేల్చుకుంటామని ఆయన హెచ్చించారు ఆదివాసి సంక్షేమ పరిషత్తు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను.

# పెరుగుతున్న దళితులపై వివక్షకు జస్టిస్ పున్నయ్య కమిషన్ జీవోలు అమలుకావాలి ఎస్సీ ఎస్టీ ప్రజా సమైక్య నిరసన

**తాడపత్రి :**తాడిపత్రి మండలం లో మొహరం వేడుకల సందర్భంగా దళితులపై కులవివక్షతో దాడి చేసిన ఘటనలపై తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఈ దాడులను ఖండిస్తూ ఎస్సీ ఎస్టీ ప్రజా సమైక్య ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనాథ్ బాబు మాట్లాడుతూ,దేశానికి స్వాతంత్యం వచ్చి దశాబ్దాలు గడిచినా, దళితులను సమాన హక్కులతో చూడని అగ్రవర్ణ అహంకార ధోరణి ఇప్పటికీ కొనసాగుతోంది. సెట్టూరు, బత్తలపల్లి, శింగనమల మండలాల్లో దళితులను పిర్ల సావిడిలోకి రానివ్వకుండా కొట్టిన ఘటనలు దారుణమైనవే" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జస్టిస్ పున్నయ్య కమిషన్ 2001లో చేసిన సిఫార్సుల ప్రకారం ప్రభుత్వ జీవోలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.జస్టిస్ పున్నయ్య కమిషన్ సూచించిన అనేక




జీవోలు కాలగమనంలో నిర్లక్షించబ డుతున్నాయని, అధికారులు వాటి అమలుపై కనీస అవగాహన కూడా కల్పించకపోవడమే ఇలాంటి వివక్షలకు కారణమవు తోందని విమర్శించారు.శ్రీనాథ్ బాబు వెల్లడించిన వివరాల ప్రకారం ఈ జీవోలు గ్రామ స్థాయిలో వివక్షను తగ్గించేందుకు కీలకమైనవైనా, రాష్ట్రంలో ఏ ఒక్క జిల్లా, మండలంలోనూ పూర్తి స్థాయిలో అమలుకావడం లేదు. ఇది ప్రభుత్వ యంత్రాంగం దళితుల పట్ల ఉండే నిర్లక్ష్యాన్ని సూచిస్తోంది. ఇప్పటికైనా అధికారులు గ్రామాలలో పర్యటించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రభుత్వం కచ్చితంగా జస్టిస్ పున్నయ్య కమిషన్ జీవోల అమలు పట్ల దృష్టి సారించాలి" అని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో ఆర్. పెద్దన్న, వి. నారాయణ స్వామి, గంగరాజు, బుజ్జి, అంజి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమస్యలపై ఉద్యమిద్దాం ఐద్వా మండల నాలుగవ మహాసభలలో జిల్లా నాయకులు చంద్రిక పిలుపు

**అనంతపురం** బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ఆర్డిటి స్కూలు నందు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం మండల 4వ మహాసభలు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐద్వా జిల్లా నాయకురాళ్ళు చంద్రిక నగర కార్యదర్శి అశ్వనీ లు సిఐటియు మండల కార్యదర్శి సి నాగేంద్ర హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు రక్షణ లేని పరిస్థితి పెరుగుతున్నది మహిళల మీద దాడులు అత్యాచారాలు హత్యలు పెరుగుతు న్నాయి. మహిళా సంక్షేమం అనే పేరుతో మాటలు చెప్పడం తప్ప మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాలను సైతం సక్రమంగా అమలు చేయకుండా నిధులు ఇవ్వకుండా రక్షణ కల్పిస్తున్నామని మాటలు సత్య దూరంగా ఉన్నాయి. మద్యం ఏరులై పారుతున్నది వివిధ సామాజిక మాధ్యమాలలో మహిళలను లైంగిక వేధింపులు పెరుగుతున్నాయి. మతోన్మాదం వల్ల మహిళలు మరింత ఇబ్బం దులకు గురిచేస్తున్నాయి.ఈ పరిస్థితులలో మహిళలను చైతన్యం చేస్తూ మహిళా సమస్యలపై ఉద్యమాలు చేయాల్సిన అవసరం పెరుగుతున్నది.ఈ మహాసభలలో నూతన మండల కమిటీని




ఎన్నుకోవడం జరిగింది. మండల గౌరవ అధ్యక్షురాలు గా ఒడ్డుపల్లి నాగమ్మ,గౌరవ ఉపాధ్యక్షురాలుగా ఎస్ మునిజ మండల అధ్యక్షురాలిగా సాకే పవిత్రన, కార్యదర్శిగా నడిపక్కని ,మరో 20 మందితో మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

# జయహో మందకృష్ణ మాదిగ MRPS ఉద్యమ జెండా ప్రతి గ్రామంలో ఎగురాలి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు M పెద్దిరాజు

**తాడపత్రి:** తాడపత్రి మండలంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి MRPS ఆధ్వర్యంలో తాడిపత్రి మండలంలోని ప్రతి గ్రామంలో MRPS జెండా దిమ్మె ఏర్పాటు చేస్తూ, ఉద్యమానికి కొత్త ఊపునిస్తున్నామని MSP, MRPS సీనియర్ నాయకులు M పెద్దిరాజు మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనంతపురం జిల్లా ఇన్చార్జ్ చిన్నసుబ్బారావు మాదిగ సారథ్యంలో తాడిపత్రి మండలంలోని అన్ని గ్రామాలలో MRPS నూతన గ్రామ కమిటీలను ఏర్పాటు చేశామని, అలాగే తాడిపత్రి మండల స్థాయి నూతన కమిటీ నిర్మాణం కూడా



విజయవంతంగా పూర్తయిందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో MRPS జెండా దిమ్మె ఏర్పాటు చేయాలని, దండోరా పైపు పాతి జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఉన్న సీనియర్ నాయకులు యువ నాయకులు అందరూ కలసి ఉద్యమ పటిష్ఠతను నిలబెట్టాలని కోరారు. ప్రస్తుతం తాము తాడిపత్రి మండలంలోని ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ, MRPS జెండా దిమ్మెలు ఏర్పాటు చేస్తూ, ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నాటాలని పేర్కొన్నారు జయహో మందకృష్ణ మాదిగ అన్నా జయహో MRPS ఉద్యమం M పెద్దిరాజు మాదిగ MSP MRPS సీనియర్ నాయకులు, తాడిపత్రి

# ఎల్లవరంలో సిగ్నల్స్ కోసం టీచర్స్ ఎదురుచూపులు



**అడ్డతీగల.** అడ్డతీగల మండలం ఎల్లవరం జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద ఫిషియల్ అటెండెన్స్ పడకపోవడంతో టీచర్స్ సిగ్నల్స్ కోసం ఇబ్బంది పడ్డారు. స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి శనివారం వివిధ పాఠశాలల నుండి 30 మంది వరకు టీచర్స్ వచ్చారు. సాయంత్రం రెండు గంటల పాటు మొబైల్స్ పట్టుకొని సిగ్నల్స్ కోసం ఎదురుచూపులు అయినా ఫలితం ఆవేదన చెందారు. ఏజెన్సీలో తరచుగా సెల్ సిగ్నల్స్ అంతరామామం కలుగుతుందని దీనితో హాజరు నమోదు కావడం టీచర్స్ వాపోతున్నారు.

# రామగిరి ఇప్పుడు ప్రశాంతంగా ఉంది..దాన్ని చెడగొట్ట వద్దు

**మీ నాయకుడి మాటలు విని కేసుల్లోకి ఇరుక్కోవద్దువైసీపీ నాయకులక టీడీపీ నాయకుల సూచన**



**అనంతపురం** ఎమ్మెల్యే పరిటాల సునీతపై నిందలు వేయడమే మీ పనా అని రామగిరి మండలంలో గత ఐదేళ్ల పాటు కక్షలు కార్పన్యాలు రేపారని.. ఇప్పుడు కాస్త ప్రశాంతంగా ఉందని మండల టీడీపీ నాయకులు అన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చెప్పినట్టు విని వైసీపీ నాయకులు కేసుల్లో ఇరుక్కోవద్దని వారికి సూచించారు. మండల టీడీపీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్లలో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై ఎన్నో అక్రమ కేసులు పెట్టారన్నారు. కనీసం సోషల్ మీడియాలో చిన్న పోస్టు పెట్టినా.. కేసులు పెట్టించి అరెస్టులు చేయించారన్నారు. టీడీపీ సానుభూతిపరులకు పథకాలు కూడా దక్కకుండా చేశారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక దాడులు జరుగుతున్నాయంటూ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో మారణాయుధాలు వాహనంలో ఉంచుకొని గొడవలు చేసింది మీరు కాదా అంటూ నిలదీశారు. జగన్ రెడ్డి వచ్చినప్పుడు మీరు ఎలా ప్రవర్తించారో అందరూ చూశారన్నారు. మీకు ధైర్యం లేక ఎంపీపీ ఎన్నికకు రాలేదన్నారు. మేము దాడులు చేయాలనుకుంటే. పరిస్థితి వేరేలా ఉంటుందన్నారు. మా ఎమ్మెల్యే పరిటాల సునీత.గ్రామాల్లో ప్రశాంతంగా ఉండాలని మొదటి నుంచి సూచిస్తున్నారన్నారు. మేము ఎప్పుడైనా ఆవేశానికి లోనైనా ఆమె మందలిస్తుంటారన్నారు. అక్రమ కేసులు పెట్టించి.. దాడులు చేయాలనుకుంటే గ్రామాల్లో మీరు ఇంత ప్రశాంతంగా ఉండలేరని టీడీపీ నాయకులు అన్నారు.

# భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా మైదుకూరు ఆంజనేయులు గారు ఎన్నిక




**తాడపత్రి** 2013లో భారతీయ జనతా పార్టీ లో చేరి మొదటగా తాడిపత్రి మజ్దూర్ మోర్చా పట్టణ అధ్యక్షుడుగాను,2015 లో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు గాను, 2017లో భారతీయ జనతా పార్టీ తాడిపత్రి పట్టణ అధ్యక్షుడిగా దాదాపుగా 7 సంవత్సరాలు సేవలందించడం జరిగినది.. భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నా మీద నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన అనంతపురం జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులందరికీ కృత్తతలు..మరి ముఖ్యంగా నా రాజకీయ గురువులు రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రముఖ అడ్వకేట్ పీవీ ప్రతాఫ్ రెడ్డి గారికి, బీజేపీ కర్నూల్ జిల్లా ఇంచార్జ్ శ్రీ జంగం రెడ్డి అంకాల్ రెడ్డి గారికి పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలుతెలియజేసుకుంటున్నాను.. ఇట్లు...మైదుకూరు ఆంజనేయులు, భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి..సెల్.. 9951426069..

# హెచ్‌సీఏ జనరల్ బాడీ మీటింగ్‌పై ఉత్కంఠ




హెచ్‌సీఏ ఆఫీస్‌లో వార్షిక మీటింగ్ ఏర్పాటు చేశారు. యాక్టింగ్ ప్రెసిడెంట్ దల్జిత్ సింగ్ అధ్యక్షతన సమావేశం జరగనుంది. హెచ్‌సీఏలో అంబుడ్స్ మెన్, ఎథిక్స్ ఆఫీసర్ ఏర్పాటు చేయాలని మీటింగ్ అజెండాగా పెట్టుకున్నారు. సమావేశంలో వివిధ క్లబ్బుల అధ్యక్షులు, సెక్రటరీలు పాల్గొననున్నారు. అయితే మీటింగ్‌కి ఎంతమంది హాజరవుతారనేదిపై ఉత్కంఠ నెలకొంది. ప్రభుత్వ చర్యల నుంచి తప్పించుకునేందుకు హడావుడిగా మీటింగ్ అంటున్నాయి చర్చించే అంశాలు ఏంటి? మినిట్స్‌లో ఏం రాశారు.. ఇవన్నీ బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాయి. మీటింగ్‌ను అడ్డుకుంటామంటూ తెలంగాణ క్రికెట్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రకటించింది. మీటింగ్‌ను మాజీ క్రికెటర్లు అడ్డుకునే అవకాశం ఉంది. దీంతో స్టేడియం దగ్గర ఉప్పల్ పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పీకల్లోతు అవినీతి అక్రమాల్లో కురుకుపోయారు. ఈ క్రమంలో ప్రస్తుతం అధ్యక్షుడిని నేనంటే నేను అంటూ పోటీలు పడుతున్న వాతావరణం నెలకొంది. ఇప్పటిదాకా అవినీతి ఇన్నింగ్స్ ఆడినవాళ్లే మళ్లీ కుర్చీనెక్కడానికి పోటీకొస్తున్నారు. హెచ్‌సీఏ నిధుల దుర్వినియోగం, ఫోర్జరీ, అవకతవకలపై విచారణ స్పీడ్ పెంచడంతో హెచ్‌సీఏ యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వం యాక్షన్‌లోకి దిగితే పరిస్థితి చెయ్యిదాటిపోతుందని బెంబేలెత్తి తదుపరి చర్యలపై దృష్టి పెట్టింది. ఉప్పల్ స్టేడియంలోని హెచ్‌సీఏ కార్యాలయంలో యాన్యువల్ జనరల్ మీటింగ్ ఏర్పాటు చేశారు యాక్టింగ్ ప్రెసిడెంట్ దల్జిత్ సింగ్. హెచ్‌సీఏలో అంబుడ్స్ మెన్, ఎథిక్స్ ఆఫీసర్‌ని నియమించడమే మీటింగ్ ఎజెండా. కానీ ఈ మీటింగే చెల్లదన్న వాదన ఒకటుంది. గత నెల 29న జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో ఏమేం చర్చించారు? మినిట్స్ లో ఏం రాశారు.. అన్నీ బయటపెట్టాలన్న డిమాండ్లొస్తున్నాయి. కోరం లేకుండా నాలుగు రోజులు కిందట మీటింగ్ పెట్టి దల్జిత్ సింగ్ తనను తానే ప్రెసిడెంట్‌గా ప్రకటించుకోవడం ఏంటనే ప్రశ్నలొస్తున్నాయి. అందుకే జరగబోయే మీటింగ్‌ను మాజీ క్రికెటర్లు, క్రికెట్ సంఘాలు అడ్డుకునే అవకాశం ఉందిమ రోవైప ుఅక్రమాల కేసులో సీన్ రీ కన్‌స్ట్రక్షన్ జరుగుతోంది. నిందితుల రెండో రోజు కస్టడీలో భాగంగా సీన్ రీ కన్‌స్ట్రక్షన్ కోసం ఏ1 నిందితుడు జగన్ మోహన్ రావును ఉప్పల్ స్టేడియంకు తీసుకెళ్లారు సీఐడీ అధికారులు. ఈ కేసులో కీలకమైన ఆధారాలను గుర్తించేందుకు ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో సీఐడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆఫీసు, శ్రీచక్ర క్లబ్, జగన్‌మోహన్ సోదాలు జరుగుతున్నాయి.

# ఏఐ ఫీచర్స్‌తో సామ్‌సంగ్ గెలాక్సీ ఎఫ్36

కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీ దిగ్గజం సామ్‌సంగ్ మరో కొత్త మొబైల్ ఫోన్‌ను భారత మార్కెట్లోకి తీసుకువస్తున్నది. ఎఫ్ సిరీస్‌లో అత్యాధునిక ఏఐ ఫీచర్లతో స్మార్ట్ ఫోన్‌ను శనివారం మధ్యాహ్నం 12 గంటలకు విడుదల చేయనుంది. 2023లో అందుబాటులోకి తీసు కొ చ్చిన గెలాక్సీ ఎఫ్34 5జీకి కొనసాగిం పుగా గెలాక్సీ ఎఫ్36 5జీ ఫోన్‌ను లాంచ్ చేస్తున్నది.గెలాక్సీ ఎఫ్34 మోడల్‌ను రూ.18, 999లకు విడుదల చేసిన నేపథ్యంలో ఈ సరికొత్త ఎఫ్36 కూడా రూ.20,000 లోపే ఉండనుంది. దీంతో ప్రీమియం డిజైన్‌తో వస్తున్న ఈ మోడల్ చౌకైన 5%+% ఫోన్‌లలో ఒకటిగా మారనుంది. ఈ ఫోన్ 4o128జీబీ, 6o128జీబీ స్టోరేజ్ ఆప్షన్‌లతో రెండు వేరియంట్లలో వస్తున్నది. ఎలక్ట్రిక్ బ్లాక్, మిస్టిక్ గ్రీన్, క్రిమ్సన్ రెడ్ అనే మూడు రంగుల్లో ఉండనుంది. శాంసంగ్ అధికారిక వెబ్‌సైట్, ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉండనుంది. లాంచ్ ఆఫర్లలో బ్యాంక్ డిస్కౌంట్లు, నో-కాస్ట్ ఈఎంఐ, ఎక్స్ఛేంజ్ బోనస్‌లు కూడా ఉన్నాయి.ఫీచర్స్..సామ్‌సంగ్ గెలాక్సీ ఎఫ్36 5లో 6.46 అంగుళాల డిస్‌ప్లే ఉంది. ఇందులో120 రిఫ్రెష్ రేట్ ఉండటంతో వినియోగదారులు మృదువైన స్క్రోలింగ్, గొప్ప




వీక్షణ అనుభవాన్ని పొందవచ్చు. ఈ ఫోన్‌లో సామ్‌సంగ్ ఇన్-హౌస్ ఎక్సినోస్ 1330 ప్రాసెసర్ ఉంది. ఇది శక్తివంతమైన పనితీరును అందిస్తుంది. అదేవిధంగా మల్టీ టాస్కింగ్‌ను సులభతరం చేస్తుంది.ఎల్ఈడీ ఫ్లాష్‌తో 50ఎంపీ ప్రైమరీ, 8ఎంపీ అల్ట్రా, 2ఎంపీ మాక్రో కెమెరాలతో ఇందులో ట్రిపుల్ రియర్ కెమెరా సెటప్ ఉంది. ముందు భాగంలో 13ఎంపీ కెమెరా ఇచ్చారు. 1280 సామ్‌సంగ్ గ్జినోస్ ప్రాసెసర్‌తో వస్తున్న ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 13 ఓఎస్ సపోర్ట్‌తో పనిచేస్తుంది. 6000 భారీ బ్యాటరీని కలిగి ఉంది.

# బంగారంపై లోన్ తీసుకోవాలనుకుంటున్నారా



మన దేశంలో బంగారు ఆభరణాల కు ఎంతో క్రేజ్ ఉంది. అందుకే ధర ఎక్కువైనా బంగారం కొనుగోళ్లు భారీగా సాగుతున్నాయి. అయితే బంగారం ఆభరణాలుగా మాత్రమే కాకుండా డబ్బు అత్యవసరమైనప్పుడు తాకట్టుకు కూడా ఉపయోగపడుతుంది. అయితే బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం తీసుకునేటప్పుడు కొన్ని విషయాలు తప్పక తెలుసుకోవాలని, లేదంటే నష్టపోవాల్సి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఆ విషయాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.బంగారంపై ఎంతవరకు రుణం పొందవచ్చు..బంగారం విలువ ఆధారంగా దానిపై రుణం ఇస్తారు. దాన్నే లోన్ టు వాల్యూ నిష్పత్తి అంటారు. అంటే బంగారం మొత్తం విలువలో ఎంత శాతం రుణంగా ఇస్తారో అదే లోన్ టూ వాల్యూ అన్నమాట. ఆర్బీఐ నిబంధనల ప్రకారం ఈ %ూ౨% నిష్పత్తి గరిష్ఠంగా 75 శాతం వరకు ఉండవచ్చు. అంటే మీ బంగారం విలువ రూ.లక్ష అయితే, మీరు గరిష్ఠంగా రూ.75 వేల వరకు రుణం పొందవచ్చు. బంగారం విలువను దాని స్వచ్ఛత, బరువు ఆధారంగా నిర్ణయిస్తారు. సాధారణంగా బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు గత 30 రోజుల్లో ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోసియేషన్ విడుదల చేసిన సగటు రేటు ఆధారంగా బంగారం ధరను నిర్ణయిస్తాయిరుణ చెల్లింపు నిబంధనలుబ ంగారంపై రుణం తీసుకునే ముందు, వడ్డీ రేటు, రుణ కాలపరిమితి, చెల్లింపు నిబంధన లు, ప్రాసెసింగ్ ఫీజులు తదితర వివరాలను పూర్తిగా అర్థం చేసుకోవడం ముఖ్యం. ఏదైనా ఆకర్షణీయమైన ఆఫర్‌కు ఆకర్షితులయ్యే ముందు, దానిలోని ప్రతి లైన్‌ను జాగ్రత్తగా చదవాలి. కొన్నిసార్లు కొన్ని పథకాలు చాలా ఆకర్షణీయంగా కనిపిస్తాయి, కానీ వాటికి హైడింగ్ చార్జెస్ ఉంటాయి. కొన్నిసార్లు వడ్డీ పెరుగుతుంది. ఒక రోజు ఆలస్యమైతే భారీ జరిమానాలు ఉంటాయి. కాబట్టి ఎప్పుడైనా విశ్వసనీయ రుణదాత నుంచి రుణం తీసుకోవాలి. తక్కువ వడ్డీ రేట్లకు ఆకర్షితులై మోసపోవద్దు. చౌకగా కనిపించేది ఎల్లప్పుడూ చౌకగా ఉండదు.రుణం తీసుకున్న తర్వాత ధర మారితే..బంగారం ధరలు నిత్యం హెచ్చుతగ్గులకు లోనవుతుంటాయి. ధరల్లో కొద్దిగా తేడా ఉంటే ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ ధరల్లో భారీగా మార్పు జరిగితే మాత్రం మీరు తీసుకున్న లోన్‌పై ప్రభావం పడుతుంది. బంగారం ధర అధికంగా పెరిగితే మీరు అదే బంగారంపై మరి కొంత అదనంగా రుణం తీసుకునే అవకాశం ఉంటుంది. ఒకవేళ బంగారం ధర అధికంగా తగ్గితే మీరు తీసుకున్న లోన్ మొత్తంలో అసలు కొంత చెల్లించాల్సి వస్తుంది.

# టీ20 రికార్డుల రారాజులు


ప్రస్తుత క్రికెట్ ప్రపంచంలో టీ20 క్రికెట్ అత్యంత ఉత్కంఠభరితమైన ఫార్మాట్‌గా గుర్తింపు పొందింది. ప్రతి బంతికి ఫోర్ లేదా సిక్స్ ఆశించే అభిమానులను ఈ ఫార్మాట్ అలరిస్తుంది. ఇలాంటి వేగవంతమైన ఫార్మాట్‌లో, పరిస్థితులకు తగ్గట్టుగా ఆడి నిలకడగా పరుగులు సాధించే బ్యాట్స్‌మెన్‌లు చాలా స్పెషల్. కాలక్రమేణా, చాలామంది గొప్ప ఆటగాళ్లు తమ విధ్వంసకర ప్రదర్శనలతో ముద్ర వేశారు. అయితే, టీ20 క్రికెట్‌లో భారీ పరుగులు సాధించగలిగిన వారు కొద్దిమందే ఉన్నారు. వారిలో ఒక టీమిండియా ప్లేయర్ టాప్ 5 ప్లేసులో ఉన్నాడు. ఆయనే మన విరాట్ కోహ్లీ.క్రిస్ గేల్ 14,562 రన్స్‌వెస్టిండీస్ విధ్వంసకర బ్యాట్స్‌మెన్ క్రిస్ గేల్‌ను టీ20 క్రికెట్‌కు తిరుగులేని రారాజు అని పిలవడంలో ఎలాంటి సందేహం లేదు. అతను 14,562 పరుగులతో ఈ ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా కొనసాగుతున్నాడు. తన పవర్‌ఫుల్ హిట్టింగ్‌తో అతను ఒక్కడే మ్యాచ్ గమనాన్ని మార్చేశాడు.కీరన్ పొలార్డ్ 13,854 రన్స్‌గేల్ తర్వాత ఈ ఎలైట్ జాబితాలో రెండవ స్థానంలో నిలిచిన మరో వెస్టిండీస్ దిగ్గజం కీరన్ పొలార్డ్. అతను 13,854 పరుగులు చేశాడు. టీ20 బ్యాటింగ్ అంటే కేవలం బలం మాత్రమే కాదు, నిలకడ కూడా అని పొలార్డ్ ఎన్నోసార్లు నిరూపించాడు. వెస్టిండీస్, వివిధ ఫ్రాంచైజీ జట్ల కోసం అతను ఎన్నో మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌లు ఆడి ప్రపంచవ్యాప్తంగా గౌరవం పొందాడు.అలెక్స్ హేల్స్ 13,814 రన్స్‌ఇంగ్లాండ్ ఆటగాడు అలెక్స్ హేల్స్ 13,814 పరుగులతో ఈ జాబితాలో మూడవ స్థానంలో ఉన్నాడు. అతను రిథమ్ అందుకుంటే, బౌలర్లకు అతన్ని అదుపు చేయడం కష్టం. అతని నిర్భయమైన ఆట తీరు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న లీగ్‌లలో ఆధిపత్యం చెలాయించే సామర్థ్యం అతన్ని ప్రత్యేకంగా నిలబెట్టాయి.షోయబ్ మాలిక్ 13,571 రన్స్పాకిస్థాన్ ఆటగాడు షోయబ్ మాలిక్ వయస్సు కేవలం ఒక సంఖ్య మాత్రమే అని




నిరూపించాడు. అతను 13,571 పరుగులతో ఈ ఫార్మాట్‌లో అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లలో ఒకడిగా కొనసాగుతున్నాడు. టీ20 బ్యాటింగ్ అంటే సీనియర్ ఆటగాడు అయినప్పటికీ, మాలిక్ ఇప్పటికీ వివిధ టీ20 లీగ్‌లలో చురుకుగా ఆడుతున్నాడు.విరాట్ కోహ్లీ 13,543 రన్స్టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచిన తర్వాత టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుండి ఇటీవల రిటైర్ బౌలర్లకు అతన్నిఅయిన భారత బ్యాటింగ్ దిగ్గజం విరాట్ కోహ్లీ, 13,543 పరుగులతో ఈ జాబితాలో ఐదవ స్థానంలో ఉన్నాడు. కోహ్లీ నిలకడ, పరిస్థితులకు తగ్గట్టుగా మారే కెపాసిటీ అతన్ని టీ20 బ్యాటింగ్‌కు ఒక మూల స్థంభంగా మార్చాయి. టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుండి తప్పుకున్నప్పటికీ అతని మొత్తం పరుగులు ఇప్పటికీ చాలా మంది యాక్టివ్ ఆటగాళ్ల కంటే ఎక్కువగా ఉన్నాయి.

# రిలయన్స్ రికార్డు లాభం

న్యూఢిల్లీ: ఆసియా కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) ఆర్థిక ఫలితాలు మార్కెట్ వర్గాల అంచనాలను మించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో ఆర్ఐఎల్ ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన 78.3 శాతం వృద్ధితో రూ.26,994 కోట్లకు (ఒక్కో షేరుకు రూ.19.95) పెరిగింది. కంపెనీ చరిత్రలో ఇదే అత్యధిక త్రైమాసిక లాభం. రిటైల్, జియో వ్యాపారాలు మెరుగైన పనితీరు కనబరచ డంతోపాటు ఏషియన్ పెయింట్స్‌లో వాటా విక్రయం ద్వారా సమకూరిన ఏకకాల ఆర్జన (వన్ టైమ్ గెయిన్) లాభాల్లో భారీ వృద్ధికి దోహదపడింది. వన్ టైమ్ గెయిన్స్‌ను మినహాయిస్తే, సంస్థ లాభం వార్షిక ప్రాతిపదికన 25 శాతం వృద్ధిని కనబరిచింది. కాగా, క్యూ1లో కంపెనీకి కార్యకలాపాల ద్వారా ఆదాయం వార్షిక ప్రాతిపదికన 5.3 శాతం పెరిగి రూ.2,48,660 కోట్లకు చేరుకుంది. స్థూల రాబడి 6 శాతం వృద్ధితో రూ.2,73,252 కోట్లుగా, ఎబిటా 35.7 శాతం వృద్ధితో రూ.58,024 కోట్లుగా నమోదైంది. వ్యాపార విభాగాల వారీగా పనితీరు. .ఓ2సీరిలయన్స్ కీలక వ్యాపార విభాగమైన ఆయిల్ టు కెమికల్స్ (ఓ2సీ) ఆదాయం ఈ క్యూ1లో 1.5 శాతం తగ్గి రూ.1,54,804 కోట్లకు పరిమితమైంది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు దిగిరావడంతో




పాటు ముందస్తు ప్రణాళిక ప్రకారంగా ప్లాంట్‌ను కొన్ని రోజులు మూసివేసిన కారణంగా రిఫైనింగ్ తగ్గడం ఇందుకు కారణమని కంపెనీ పేర్కొంది. అయితే, కంపెనీకి చెందిన జియో-బీపీ బంకులకు ఇంధన సరఫరా పెంచడం ఆదాయానికి మద్దతుగా నిలిచాయి. ఎబిటా మాత్రం 10.8 శాతం వృద్ధితో రూ.14,511 కోట్లుగా నమోదైంది.రిలయన్స్ రిటైల్ఆర్ఐఎల్ రిటైల్ అనుబంధ విభాగమైన రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ (ఆర్ఆర్‌వీఎల్) నికర లాభం జూన్ త్రైమాసికంలో 28.3 శాతం పెరిగి రూ.3,271 కోట్లకు చేరింది. స్థూల ఆదాయం 11.3 శాతం వృద్ధితో రూ.84,171 కోట్లకు పెరిగింది. గ్యాస్‌కంపెనీకి చెందిన ఆయిల్ అండ్ గ్యాస్ అన్వేషణ, ఉత్పత్తి వ్యాపార విభాగ ఆదాయం జూన్ త్రైమాసిక కాలంలో 1.2 శాతం తగ్గి రూ.6,103 కోట్లకు, ఎబిటా 4.1 శాతం తగ్గుదలతో రూ.4,996 కోట్లకు పరిమితమైంది. కేజీ బేసిన్‌లోని డీ6 బ్లాక్ నుంచి ఉత్పత్తితో పాటు విక్రయాలు తగ్గడం ఇందుకు కారణమైందని కంపెనీ తెలిపింది. సీబీఎం గ్యాస్ ధరతో పాటు ముడిచమురుపై మార్జిన్లు తగ్గడమూ ఆదాయంపై ప్రభావం చూపిందని సంస్థ పేర్కొంది.జియోస్టార్ ఈ జూన్ క్వార్టర్‌లో రిలయన్స్‌కు చెందిన జియో హాట్‌స్టార్ వ్యాపార విభాగ ఆదాయం రూ.11,222 కోట్ల కు పెరిగింది. లాభం రూ.581 కోట్లకు ఎగబాకింది. ఆండ్రాయిడ్ ఓఎస్‌పై జియోహాట్‌స్టార్ యాప్ డౌన్‌లోడ్లు 104 కోట్లకు చేరాయని కంపెనీ తెలిపింది.జియో ప్లాట్‌ఫామ్స్‌టెలికాం సంస్థ రిలయన్స్ జియోతో పాటు డిజిటల్ సేవలన్నింటినీ ఒకే గొడుగు కిందికి చేర్చి ఏర్పాటు చేసిన జియో ప్లాట్‌ఫామ్ నికర లాభం ఈ క్యూ1లో 25 శాతం పెరిగి రూ.7,110 కోట్లకు ఎగబాకింది. స్థూల ఆదాయం 19 శాతం వృద్ధితో రూ.41,054 కోట్లకు పెరిగింది. ఈ జూన్ చివరినాటికి రిలయన్స్ జియో మొత్తం వినియోగదారులు 49.81 కోట్లకు పెరిగారు. ఒక్కో వినియోగదారు నుంచి సగటు ఆదాయం (ఆర్పు) రూ.208.8కి చేరింది. కంపెనీ 5జీ కస్టమర్ల తొలిసారిగా 20 కోట్ల స్థాయికి చేరారని, హోమ్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లు 2 కోట్లు దాటినట్లు తెలిపింది. జియో ఎయిర్ ఫైబర్ 74 లక్షల మంది ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస (ఎఫడబ్ల్యూఏ) సర్వీసగా అవరించిందని కంపెనీ వెల్లడించింది.

# పంత్ ఆడకుంటేనే మంచిది: శాస్త్రి

ఓల్డ్‌ట్రాఫోర్డ్: లార్డ్స్ టెస్టులో గాయపడ్డ టీమ్ఇండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్.. మాంచెస్టర్ వేదికగా ఈనెల 23 నుంచి మొదలుకాబోయే టెస్టులో ఆడకపోవడమే ఉత్తమమని భారత జట్టు మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి అభిప్రాయపడ్డాడు. మూడో టెస్టు తొలిరోజు కీపింగ్ చేస్తుండగా పంత్ ఎడమచేతి చూపుడు వేలికి గాయమవడంతో జురెల్ వికెట్ల వెనుక విధులు నిర్వర్తించాడు. పంత్ కేవలం బ్యాటర్‌గానే బరిలోకి దిగాడు.ప్యూర్ బ్యాటర్‌గా కొనసాగుతాడని భారత అసిస్టెంట్ కోచ్ టెన్ డస్కటె రెండ్రోజుల క్రితం వ్యాఖ్యానించాడు




# బీసీసీఐకి కాసుల పంట ఏడాదికి రూ. 9471 కోట్లు




ముంబై: భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)కి కాసుల పంట పండు తున్నది. ప్రపంచంలోనే ధనిక బోర్డుగా వర్ధిల్లు తున్న బీసీసీఐ మరోమారు తన సత్తా ఏంటో చూపెట్టింది. 2023-24 వార్షిక సంవత్స రానికి గాను బీసీసీఐ ఏకంగా రూ. 9741.7 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇందులో ఐపీఎల్‌దే అగ్రభాగం కావడం విశేషం .బీసీసీఐకి ఆదాయ వనరులు చాలానే ఉన్నాయి. ఐపీఎల్, మహిళల ప్రీమియర్ లీగ్ ప్రసార హక్కులు, డిజిటల్ రైట్స్ రూపంలో భారీగా డబ్బులు సమకూరుతాయి. అత్యంత ప్రజాదరణ పొందిన ఐపీఎల్‌తో బోర్డుకు రికార్డు స్థాయిలో రూ. 5761 కోట్లు వచ్చాయి.బోర్డు మొత్తం ఆదాయంలో ఇది 59 శాతంగా నమోదు అయ్యిందని ప్రముఖ బ్రాండింగ్ సంస్థ రెడిఫ్యూజన్ తమ నివేదికలో పేర్కొంది. దీనికి తోడు ఐపీఎల్ కాకుండా మిగతా అంతర్జాతీయ మ్యాచ్‌లు, సిరీస్‌ల్లో మీడియా హక్కుల ద్వారా రూ. 361 కోట్ల ఆదాయం సమకూరింది. ఇదిలా ఉంటే ఐపీఎల్ ద్వారా కోట్లు కొల్లగొడుతున్న బీసీసీఐ ఆదాయ నిల్వలు రూ. 30వేల కోట్లకు చేరుకున్నాయి.

# నాన్‌స్టాప్‌గా పెరుగుతున్న బంగారం ధరలు



పసిడి ధరలు నాన్‌స్టాప్‌గా దూసుకెళ్తున్నాయి.. ఇటీవలి కాలంలో ఆల్‌టైమ్ గరిష్టానికి చేరిన బంగారం, వెండి ధరలు.. స్వల్పంగా తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. గత వారం లక్ష రూపాయలను దాటేసిన బంగారం ప్రస్తుతం 99 వేలకు దిగి వచ్చింది. ఈ క్రమంలోనే మళ్లీ బంగారం ధర పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. వాస్తవానికి బంగారానికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. అంతర్జాతీ యంగా నెలకొన్న పరిస్థితులతో బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతూ వస్తుంటాయి. .తాజాగా.. బంగారం ధర పెరగగా.. వెండి ధర స్వల్పంగా తగ్గింది. జులై 19 2025 శనివారం ఉదయం 6 గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.99,390 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.91,110 గా ఉంది. శుక్రవారం ఉదయంతో పోల్చుకుంటే.. పది గ్రాముల బంగారంపై రూ.50 మేర ధర పెరిగింది. వెండి ధర రూ.100 తగ్గి రూ.1,13,800 లుగా ఉంది. అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,390 ఉంటే.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.91,110 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,23,800 గా ఉంది.

# అన్న పాటకి తమ్ముడు ఎమోషనల్

## తమ చిన్ననాటి ఫొటోలతో వీడియో షేర్ చేసిన ఆనంద్ దేవరకొండ



టాలీవుడ్ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'కింగ్‌డమ్' ఈ నెల 31న గ్రాండ్‌గా విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల విడుదలైన 'అన్న అంటేనే..' పాట సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేసింది. ఈ పాట అన్నదమ్ముల అనుబంధాన్ని సెంటిమెంటల్ టచ్‌తో మిళితం చేస్తూ రూపొందించబడింది. పాట విడుదలైన వెంటనే అన్ని వర్గాల ప్రేక్షకుల నుండి విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా విజయ్ దేవరకొండ సోదరుడు ఆనంద్ దేవరకొండ ఈ పాటతో భావోద్వేగానికి లోనయ్యారు.తన సోషల్ మీడియా ద్వారా స్పందించిన ఆనంద్ దేవరకొండ, "నేను ఏదైనా సాధించగలను అని నా కన్నా ముందే నమ్మిన వ్యక్తి మా అన్నయ్య. ఈ పాట వినగానే నాకు గూస్‌బంప్స్ వచ్చాయి. చిన్నప్పటి జ్ఞాపకాలతో భావోద్వేగానికి లోనయ్యాను." అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ్ముడు-అన్నయ్య మధ్య బంధాన్ని చూపించే చిన్ననాటి ఫోటోలను కూడా ఆయన షేర్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఈ వీడియోకి నెటిజన్స్ కూడా క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఇక కింగ్‌డమ్ విషయానికి వస్తే.. ఈ సినిమాను గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్నారు. భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చున్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. విజయ్ దేవరకొండ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచే సినిమాగా ఈ చిత్రం మారుతుంది. 'అన్న అంటేనే..' పాటకు వచ్చిన స్పందన చూస్తుంటే, ఈ చిత్రానికి సంగీతం ప్రధాన హైలైట్‌గా నిలవనుందని అర్థమవుతోంది. స్నేహ బంధం, కుటుంబ భావోద్వేగాలు, యాక్షన్ , థ్రిల్ వంటి అంశాలతో 'కింగ్‌డమ్' సినిమా ప్రేక్షకులను ఆకట్టుకునేలా కనిపిస్తోంది. వరుస ఫ్లాపులతో ఇబ్బంది పడుతున్న విజయ్ దేవరకొండకి ఈ చిత్రం మంచి విజయం అందించాలని సినీ ప్రియులు కూడా కోరుకుంటున్నారు

# బాలీవుడ్ లో శ్రీలీల జోరు



పెళ్లి సందడి సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైన శ్రీలీల.. ధమాకాతో బ్లాక్ బస్టర్ హిట్టుకొట్టింది. ఈ సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలో ఈ ముద్దుగుమ్మ పేరు మారుమోగింది. దీంతో ఈ బ్యూటీకి వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ఒక్క ఏడాదిలోనే ఏకంగా అరడజనుకుపైగా సినిమాలతో ప్రేక్షకులను అలరించింది ఈ ముద్దుగుమ్మ. కానీ ఆ తర్వాత ఆమె నటించిన స్కంద, ఆదికేశ, ఎక్స్‌ట్రాఆర్డినరీ మ్యాన్, రాబిన్‌హుడ్ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ అయ్యాయి. దీంతో ఈ బ్యూటీకి అవకాశాలు తగ్గిపోయాయి. వరుసగా ప్లాపులతో సతమతమవుతున్న టైంలోనే పుష్ప 2 చిత్రంలో కిస్సిక్ అంటూ స్పెషల్ పాటతో ఆకట్టుకుంది. ప్రస్తుతం తెలుగులో రవితేజతో మాస్ జాతర, పవన్ కళ్యాణ్ జోడిగా ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాల్లో నటిస్తుంది. ఇటు తెలుగులో చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న ఈ అమ్మడు.. ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టింది. ప్రస్తుతం శ్రీలీల చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమె పర్సనల్ విషయాల గురించి నిత్యం ఏదోక రూమర్స్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి. బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్ తో శ్రీలీల ప్రేమలో ఉందనే టాక్ నడిచింది. తాజాగా ఈ రూమర్స్ పై క్లారిటీ ఇచ్చింది. షూటింగ్ సమయంలో అమ్మ ఎప్పుడూ తనతో ఉంటుందని.. ఇంకా ప్రేమలో పడే అవకాశం ఎక్కడుంటుందని చెప్పింది.ప్రస్తుతం హిందీలో కార్తిక్ ఆర్యన్ సరసన ఓ లవ్ స్టోరీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇదివరకే ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్స్, సాంగ్స్ రిలీజ్ అయ్యాయి. ఇక ఇప్పుడు బాలీవుడ్ లో మరో ఆఫర్ కొట్టేసినట్లుగా తెలుస్తోంది. అతడు మరెవరో కాదు.. రణవీర్ సింగ్. తాజాగా ఇదివరకే ఈవినిపిస్తున్న సమాచారం ప్రకారం.. రణవీర్ హీరోగా వస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటించనున్నట్లు టాక్. ఇప్పటికే ఆమెతో సంప్రదింపులు జరిపారని.. త్వరలోనే దీనిపై అఫిషియల్ అనౌన్స్మెంట్ రానుందని ప్రచారం జరుగుతుంది. ఈ చిత్రంలో బాబీ డియోల్ కీలకపాత్రలు నటిస్తున్నారు. రణవీర్ సినిమాతోపాటు శ్రీలీలకు హిందీలో మరిన్ని ఆఫర్స్ వస్తున్నట్లు సమాచారం.

# నెటిజన్ షాకింగ్ లవ్ ప్రపోజల్

## ఫన్నీ రిప్లై ఇచ్చిన పూనమ్ బజ్వా



తెలుగు చిత్రాల్లో ఎక్కువగా కనిపించకపోయినా తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి పూనమ్ బజ్వా. ఈ అమ్మడు సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంటోంది. సినిమాలకన్నా సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల్లోనే ఎక్కువగా కనిపించే ఈ బ్యూటీ తాజాగా ఓ ఆసక్తికర చిట్‌చాట్‌లో పాల్గొంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పూనమ్ తన అభిమానులతో అనే ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించింది. అందులో కొందరు ఫ్యాన్స్ ఆమె అందం, అభిరుచుల గురించి ప్రశ్నలు వేయగా, పూనమ్ వాటికి ఫన్నీగా, ఒపెన్‌గా సమాధానాలిచ్చింది. అయితే ఓ నెటిజన్ మాత్రం ఓ స్టెప్ ముందుకు వేశాడు.పూనమ్ బజ్వాకు "పూజా జీ ఐ లవ్ యూ" అంటూ ప్రపోజ్ చేశాడు. దాంతో పూనమ్ మొదట కొద్దిగా షాక్ అయినా, వెంటనే తనదైన స్టైల్లో ఫన్నీగా స్పందించింది."అది నువ్వు పూజాను అడగాలి.. నేనైతే లవ్ చేయను?" అని సమాధానమిచ్చింది. ఈ ఫన్నీ రిప్లైతో పూనమ్ తన హ్యూమర్ సెన్స్‌ని మళ్లీ ప్రూవ్ చేసింది. పూనమ్ ఇచ్చిన ఆ రిప్లై ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పూనమ్ బజ్వా ముంబయిలోని పంజాబీ ఫ్యామిలీకి చెందింది. 2005లో "మిస్ పూణె" కిరీటం గెలిచిన తర్వాత మోడలింగ్ ద్వారా గ్లామర్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. అదే ఏడాది ఆమె తెలుగు చిత్రంగా "మొదటి సినిమా" ద్వారా టాలీవుడ్‌కి పరిచయం అయ్యింది.తర్వాత బాస్, వేడుక, పరుగు, ఎన్టీఆర్ కథానాయకుడు వంటి సినిమాల్లో నటించింది. తెలుగు , తమిళ, మలయాళ, కన్నడ సినిమాల్లోనూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల సినిమాలకు కొంత గ్యాప్ ఇచ్చిన పూనమ్ ప్రస్తుతం కుటుంబంతోనే ఎక్కువ సమయం గడుపుతోంది. ఆమె ఇప్పటికీ పెళ్లి చేసుకోలేదు. పర్సనల్ లైఫ్‌ని ప్రైవేట్‌గా ఉంచుతూ, ఫ్యాన్స్‌తో సోషల్ మీడియా వేదికగా నేరుగా కనెక్ట్ అవుతూ ఉంటుంది. పూనమ్ బజ్వా ఇలా సోషల్ మీడియాలో చురుకుగా ఉండటం, ఫ్యాన్స్‌తో ఇలా ముచ్చటించడం చూసిన తర్వాత%రా% మళ్లీ వెండితెరపై ఈ అందాల నటి రీ ఎంట్రీ ఇస్తుందా అని అందరు చర్చించుకుంటున్నారు.

# హరిహర వీరమల్లు ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి

## మూడు రాష్ట్రాల మంత్రులతో పాటు




పవన్ కళ్యాణ్ సినిమా కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మూడేళ్ల నుండి పవన్ నటించిన సినిమాలు థియేటర్‌లో విడుదల కాకపోవడంతో ఫ్యాన్స్‌లో ఆయన సినిమాలపై చాలా ఆసక్తి నెలకొంది. జులై 24న పవన్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రం కథ మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగుతుంది. పవన్ ఇందులో ఓ రాబిన్ హుడ్ తరహా పాత్రలో, ప్రజల రక్షకుడిగా దర్శనమివ్వబోతున్నారు. భారీ సెట్స్, పవన్ స్టైల్ యాక్షన్, పీరియాడిక్ టచ్ అన్ని కూడా సినిమాపై భారీ అంచనాలు పెంచాయి.ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు అభిమానుల నుంచి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఇక చిత్ర ప్రమోషన్‌లో భాగంగా జూలై 21న హైదరాబాదులోని శిల్పకళావేదికలో గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించబోతున్నారు. ముందుగా ఈ వేడుకను వైజాగ్‌లో ప్లాన్ చేసినా, చివరికి హైదరాబాద్‌నే ఎంపిక చేశారు. ఈ ఈవెంట్‌ను మరింత ప్రత్యేకంగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు మేకర్స్. ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కర్ణాటక అటవీ'హరిహర వీరమల్లు' సినిమా విడుదల శాఖ మంత్రి ఈశ్వర ఖండ్రే లని ఏఎం రత్నం స్వయంగా ఆహ్వానించారు.ఇక పవన్ కళ్యాణ్‌కు అత్యంత సన్నిహితుడైన స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ కూడా ఈ వేడుకకు హాజరుకానున్నారు. వీరితో మరి కొంతమంది రాజకీయ ప్రముఖులు కూడా ఈ ఈవెంట్‌లో సందడి చేయనున్నట్టు తెలుస్తుంది.'హరిహర వీరమల్లు' సినిమా విడుదల కానుండడంతో మరోసారి పవన్ మేనియా బిగ్ స్క్రీన్ పై ప్రభంజనం సృష్టించబోతోంది. సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ ఫ్యాన్స్‌లో ఉత్సాహం పెరిగిపోతోంది. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఏఎం రత్నం సమర్పణలో రూపొందగా, దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కీరవాణి సంగీతం అందించారు.బాబీ డియోల్ విలన్ గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ కి ప్రేక్షకుల నుంచి సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది. ఇక ఈ సినిమా తర్వాత పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాలు కూడా విడుదల కానున్నాయి.


# హిందీలో 'సామ్రాజ్య' పేరుతో రాబోతున్న

## విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్'




స్టార్ కథానాయకుడు విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'కింగ్‌డమ్'. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జూలై 31న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమాను హిందీలో విడుదల చేయట్లేదని కొన్ని రోజులుగా రూమర్స్ వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ రూమర్స్‌కి చెక్ పెడుతూ హిందీలో విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమాను హిందీలో చిత్రయూనిట్ కొత్త పోస్టర్‌నుకూడా జూలై 31న విడుదల చేయబోతుండగా.. టైటిల్ మాత్రం ఛేంజ్ చేశారు. కింగ్‌డమ్‌కి బదులుగా ఈ చిత్రం సామ్రాజ్య పేరుతో హిందీలో విడుదల కాబోతుంది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రయూనిట్ కొత్త పోస్టర్‌ను పంచుకుంది.కింగ్‌డమ్ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నది. సత్యదేవ్ కీలకపాత్రలో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచంద్ర మ్యూజిక్ అందిస్తున్నారు.

# మెగా 157 లీక్స్ వార్నింగ్ ఇచ్చిన నిర్మాణ సంస్థ



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు చిరంజీవి కొత్త సినిమాను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు. మెగా 157 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ కేరళలో జరుగుతుండగా.. కొందరు వ్యక్తులు షూటింగ్ వీడియోను రికార్డు చేసి సోషల్ మీడియాలో వదిలారు. అయితే ఈ విషయంపై నిర్మాణ సంస్థ సీరియస్ అయ్యింది. అనధికారికంగా షూటింగ్ రికార్డు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ సందర్భంగా ఒక ప్రెస్ నోట్ విడుదల చేసింది.మెగా 157 సినిమా సెట్స్ నుండి కొన్ని అనధికార వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయని మా దృష్టికి వచ్చింది. మా అనుమతి లేకుండా సెట్స్ నుండి కంటెంట్‌ను రికార్డు చేయవద్దని మేము కోరుతున్నాము. అలా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాము. ఇలాంటి చర్యల వల్ల మా షూటింగ్‌కి ఇబ్బంది కలిగించడమే కాకుండా, ఈ సినిమా కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్న చిత్రబృందం మొత్తాన్ని బాధపెట్టినట్లే అవుతుంది. దయచేసి దీనికి సంబంధించిన ఫోటోలను ఎవరూ షేర్ చేయవద్దని మేము విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సినిమాను మేము ఎంతో ప్రేమతో రూపొందిస్తున్నాము. అభిమానులు కేవలం అధికారిక సమాచారాన్ని మాత్రమే షేర్ చేయాలని మేము కోరుతున్నాము. అంటూ చిత్రయూనిట్ రాసుకొచ్చింది.షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. చిరంజీవి ఈ చిత్రం లో తన నిజమైన పేరు శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలో కథానాయికగా తమిళ లేడి సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటించబోతుంది.

# హరి హర వీరమల్లు' టికెట్ ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' సినిమా టికెట్ ధరల పెంపునకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.ఈ చిత్రం జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుండగా.. సినిమా విడుదలైన రోజు నుంచి 10 రోజుల వరకు రేట్లు పెంచడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది. మొదట రెండు వారాలు రేట్లు పెంచేందుకు అనుమతి ఇవ్వాలని చిత్ర నిర్మాతలు ప్రభుత్వాన్ని కోరగా.. ప్రభుత్వం తిరస్కరిస్తూ.. 10 రోజుల వరకే అవకాశం ఇచ్చింది. ఇక పెంచిన రేట్లను బట్టి చూసుకుంటే.. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒక్కో టికెట్‌పై లోయర్ క్లాస్‌కి రూ.100 అప్పర్ క్లాస్‌కి రూ.150 పెంచుకునే అవకాశం కల్పించారు. మల్టీప్లెక్స్‌లలో అయితే రూ.200 వరకు పెంచుకోవడానికి అనుమతి లభించింది. మరోవైపు టికెట్ ధరలను పెంచాలంటూ చిత్రబృందం తెలంగాణ ప్రభుత్వాన్ని కూడా కోరినట్లు తెలుస్తుంది. ఈ సినిమాకు క్రిష్, జ్యోతికృష్ణ సంయుక్తంగా దర్శకత్వం వహించగా.. నిధి అగర్వాల్ కథానాయికగా నటించింది. ఏఎం రత్నం నిర్మించారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com